29-04Pg1exHMNWJQEBPRCKLT.qxdo/p:29-04Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:32 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

29-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 87 పేజీలు: 16 వెల: 6.50






సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా పద్మ పురస్కారం అందుకుంటున్న నటుడు అజిత్, డా దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి

# 'పద్మా' పురస్కారాలు

>> మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నేడు దాదాపు సగం మందికి పురస్కారాలను ప్రదానం చేశారు. మిగతా వారికి త్వరలో ప్రదానం చేసే అవకాశం ఉంది.

**బాలకృష్ణను అభినందించిన, సినీ,రాజకీయ ప్రముఖులు**

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బాలయ్య పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. పద్మ అవార్డుల ప్రదానోత్సవానికి బాలకృష్ణ తెలుగుదనం ఉట్టి పడేలా పంచె కట్టుతో హాజరయ్యారు. మరోవైపు నటుడిగా సినీ రంగానికి బాలకృష్ణ సేవలను గుర్తించి కేంద్రం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది.ఈ సందర్భంగా పలువురు రాజకీయ,సినిమా ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎం.ఎల్.ఏ నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ పురస్కారాన్ని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందుకున్న సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్ తమ శుభాకాంక్షలను తెలియజేసారు.సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలలో తన నటనతో అన్నీ తరాల ప్రేక్షకులను మెప్పించి, తనకు తానే సాటి అని నిరూపించు కొంటూ ముందుకు సాగుతున్న నట సింహం నందమూరి బాలకృష్ణ అని అన్నారు.

# వచ్చే మార్చి నాటికి పూర్తి

>> కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని స్పష్టం చేశారు. ఆ క్రమంలోనే పోర్టులో, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై తాము ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మంత్రి వివరించారు. ఒక సీ మౌత్ సమస్యను టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం...అది మరో 45 రోజుల్లో వస్తోందన్నారు. అది వచ్చిన తర్వాత సీ మౌత్‌ను సైతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నంలోని జిల్లా కలెక్టరేట్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,బిసి జనార్థనరెడ్డి,వాసంశెట్టి సుభాష్‌తో పాటు జిల్లాలకు చెందిన ఎంఎల్‌ఎల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర,వాసంశెట్టి సుభాష్,బిసి జనార్థనరెడ్డిలు మాట్లాడుతూ మే 2వ తేదీన జరిగే అమరావతి పున:ప్రారంభ పనులకు ప్రధాని నరేంద్రమోడీ శంఖుస్థాపన చేయనున్నారన్నారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిపై కుట్రలు చేశారని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనుల్ని వేగవంతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున ప్రధాని కార్యక్రమానికి తరలి రానున్నారన్నారు.

కృష్ణాజిల్లా నుండి లక్ష మంది జనం వస్తారని అంచనావేస్తున్నామన్నారు. సభకు విచ్చేసిన ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా అధికారుల్ని సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. గతంలో విశాఖ కేంద్రంగా ప్రధాని లక్ష కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రులు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజా రాజధాని మన రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నారని చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. మహిళలు ముందుకు వచ్చి రాజధాని కోసం పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. గత సిఎం వైఎస్ జగన్...వారిపై పోలీసులతో దారుణంగా దాడులు చేయించారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రావడం శుభపరిణామమని చెప్పారు. రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని తెలిపారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి పనర్నిర్మాణం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి అనిత పిలుపునిచ్చారు.

# శ్రీవారి సేవకుల్లో వినూత్న మార్పులు

>> టిటిడి తీసుకువచ్చింది. ఈ మార్పులు ఈనెల 30న కొత్తగా రూపొందించిన అప్లికేషన్ ద్వారా అమలులోకి రానుంది.

**రేపు జూన్‌నెల కోటా విడుదల:**

శ్రీవారిసేవ స్వచ్ఛందసేవ జూన్‌నెలకు సంబంధించి ఆన్‌లైన్ కోటాను టిటిడి రేపు విడుదల చేస్తోంది. తిరుమల, తిరుపతిలో జనరల్ శ్రీవారిసేవ చేయడానికి ఉదయం 11గంటలకు ,నవనీతసేవ మహిళలకు మాత్రమే మధ్యాహ్నం 12గంటలకు, పరకామణిసేవ పురుషులకు మాత్రమే మధ్యాహ్నం 1గంటకు, గ్రూప్‌లీడర్ సేవ కొత్తగా ప్రవేశపెడుతున్నారు-రేపు మధ్యాహ్నం 2గంటలకు విడుదల చేస్తున్నారు.

**గ్రూప్ లీడర్లుగా సీనియర్ సేవకులు:**

టిటిడిలో కొత్తగా ప్రవేశపెడుతున్న ఈ సేవలో గత రెండుసంవత్సరాలుగా పదవీవిరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు సేవలో పాల్గొంటున్నారు. 45సంవత్సరాల నుండి70సంవత్సరాల వరకు వున్న వాళ్లు నమోదు చేసుకోవచ్చు. వీరిని 'గ్రూప్‌లీడర్లు'గా పిలుస్తారు. వీరు 15రోజులు, ఒకనెల,లేదా మూడునెలలు వ్యవధిలో సేవ చేయడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఎంపికచేసుకోవచ్చు. గ్రూప్‌లీడర్లుగా నమోదు చేసుకున్న వాళ్లు శ్రీవారి సేవకుల సేవలను పర్యవేక్షించడం, సేవకు వారి హాజరు తీసుకోవడం, ప్రతి ఒక్క సేవకునికి/సేవకురాలి పనితీరును మూల్యాంకనం చేయడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా పరకామణిసేవలో ఇదివరకు కంటే ఇప్పుడు పదవతరగతి చదివిన పురుషులకు అవకాశం కల్పించారు. ఈ సేవలో పాల్గోనేందుకు ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తుచేసుకుని అప్లికేషన్ నమోదు చేయాలి. వారివారి పేర్లు బుక్‌చేసుకోవాలి.

## సిఐడి అధికారులు

>> సోమ,మంగళ వారాల్లో ఆయన్ను సిఐడి కస్టడీకి అనుమతిస్తూ ఇటీవల విజయవాడ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వానీ,ఆమె కుటుంబ సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పిఎస్‌ఆర్ ఆంజనేయులు అరెస్ట్‌య్యారు. ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైల్లో రిమాండు ఖైదీగా ఉన్నారు.

## 3 రోజులువర్షాలు

>> లతో కూడిన వర్షాలు పడొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ పేర్కొన్నారు. రేపుఅనగా మంగళవారం రోజు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఇక,ఎల్లుండి కూడ పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది పేర్కొన్నారు. మరో వైపు నిన్న అనకాపల్లి జిల్లా రావికమతం, వైఎస్సార్ కడపజిల్లా వేంపల్లిలో 41.4, విజయనగరం జిల్లా గుర్లలో 41.2,తూర్పు గోదావరి జిల్లా మురమండ,నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండ తీవ్రత, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు.

## పీలా శ్రీనివాసరావు

>> అధికారి మాట్లాడుతూ జివిఎంసి మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నిక య్యారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జివిఎంసి మేయర్ ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బిఫారమ్ టికెట్ 96 వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ సమర్పించారని, పీలా శ్రీనివాస రావును మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం దక్షి ణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీ షియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 73 మంది హాజరు కాగా మేయర్ ఎన్నికకు సరిపో యిన కోరం ఉన్నందున మరోఅభ్యర్థి పోటీలో లేనందున మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం మేయరుగా పీలా శ్రీనివాసరావుచే ఎన్నికల ప్రెసైడింగ్‌అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీక్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ శాశనసభ్యులు మరియు జివిఎంసి ప్రత్యేకఆహ్వానితులు పీలా గోవింద సత్యనారాయణ, వి.ఎమ్.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్, సిబ్బంది నూతన మేయర్‌కు పుష్ప గుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

## మాజీమంత్రి రఘురామ్‌కు ఎన్‌టిఆర్ జిల్లా బ్యాంక్ అధ్యక్ష పదవి

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** "ఆయన అడగడు.. ఈయన ఇవ్వడు" ఇది సీనియర్ నేత నెట్టెం రఘురామ్, సిఎం చంద్రబాబు నాయుడుల మధ్యగల విచిత్ర వైఖరి. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు జీవించి ఉండగా క్లిష్టపరిస్థితుల్లో కృష్ణాజిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని ఏకీకృతంచేసి, నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వ్యవహారంలో రఘురామ్ పాత్ర, చేసిన పరిశ్రమ సామాన్యమైనది కాదు.

ఆ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎకై ్సజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి, అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయ పరంపర కొనసాగించినసీనియర్ నేత, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌కు సిఎం చంద్రబాబు నాయుడు కెడిసిసి చైర్మన్ పదవిని కల్పించటంపట్ల రాజకీయ విశ్లేషకులు విస్మయం వ్యక్తంచేస్తు న్నారు. ఎక్కడైనా సీనియార్టీ ఆరోహణగా ఉండాలి.. ఇక్కడ చమత్కారంగా అవరోహణగా పరిణమిస్తోంది.



సోమవారం జమ్మూ కాశ్మీర్ బారాముల్లా జిల్లా గుల్మార్గ్‌లో గండోలా కేబుల్ కార్ స్టేషన్ వద్ద బారులు తీరిన పర్యాటకులు

# అభివృద్ధిలో ముందడుగు రాజధాని నిర్మాణం

## అమరావతి రైతులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పనుల పున:ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపుకాబోతుందని...రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలక అడుగు అవుతుందని సిఎం అన్నారు. రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామన్నారు.ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వామ్యం కావాలని రాజధాని గ్రామాల రైతులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ ప్రధాని చేతుల మీదుగా క్యాపిటల్ పనుల రీ స్టార్ట్ కార్యక్రమం, రైతుల సాధకబాధకాలపై వారితో చర్చించారు. రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఉండవల్లిలోనివాసంలో ముఖ్యమంత్రి ఆహ్వానంతో సిఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులతో సిఎం చంద్రబాబు చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అమరావతి దేవతల రాజధాని 2014లో రాజధాని ప్రకటన తర్వాత రైతులు భూములివ్వకుండా ఉండేందుకు వైఎస్సార్సీ నేతలు అపోహలు సృష్టించి రెచ్చగొట్టారు. అయినా మాపై నమ్మకంతో రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు ఇచ్చారు. రాష్ట్రం కోసం, మీ జీవితాలు బాగుపడతాయన్న ఉద్దేశంతో కొత్త నగర నిర్మాణానికి భూములు ఇచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బంది పడ్డారు. వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే రాజధానిని కొనసాగిస్తామని చెప్పి తర్వాత మూడు రాజధానులు, స్మశానం, ఎడారి అని మాట్లాడారు. ఐదేళ్ల మీ పోరాటం, స్థలబలం కారణంగానే అమరావతిని ఏమీ చేయలేకపోయారు. దేవుతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2న రాజధాని నిర్మాణ పనులు పున:ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. ప్రతిగ్రామం, ప్రతి ఇంటి నుంచి ఈ సభకు ప్రజలు తరలిరావాలి. మే 2 తరువాత రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు కూడా అభివృద్ధి చేస్తాం" అని సీఎం చంద్రబాబు కోరారు. ఎయిర్ పోర్టు, స్టేడియం నిర్మాణంతో పెరగనున్న భూముల విలువ రైతులతో సమావేశంలో రాజధాని అవసరాలకు అదనంగా భూసేకరణ అంశంపైనా చర్చ జరిగింది. ఈ విషయంలో రైతుల అపోహలను సిఎం నివృత్తి చేశారు."గతంలో హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూ సేకరణ జరిగినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకుని కొందరు ప్రశ్నించారు. కానీ ముందు చూపుతో సేకరించబట్టే ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి ఎకనమిక్ యాక్టివిటీ పెరిగింది. దీంతో అక్కడి చుట్టుపక్కల భూములకు విలువ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం అవుతుంది. వీటి అవసరాలకు అనుగుణంగా భూమిని తీసుకోవాల్సి ఉంటుంది. రాజధాని కోసం స్వచ్ఛంధంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని సిఎం అన్నారు.

కృష్ణానదిపై మరో మూడునాలుగు వారధిలు కూడా వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయి. ఇతర ప్రాంతాలకు కనెక్టవిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించి పెద్దఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసేకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాయనే అపోహాలకు గురికావద్దు. నాకు, రైతులకు మధ్య దూరం ఉండదు. మీ ప్రయోజనాలకు విరుద్దంగా ఏమీ జరగదు"అని సీఎం అన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా...శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు.అమరావతి దేవతల రాజధాని.ఆ దిశలో నిర్మాణాలు ఉంటాయి. అంతేకాకుండా రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలేని వారికి పట్టాలివ్వాలని వారు కోరగా...ఈ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే చేపడతామని సిఎం హామీ ఇచ్చారు.

**వారం - వర్జ్యం**

తేది : 29-04-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
శు.విదియ సా.5.35
కృత్తిక సా.6.50
వర్జ్యం ఉ.9.12-10.38
దు.ఉ.8.16-9.07, 2) రా.11.31-12.22
శుభసమయం : ఉ.7.10-7.40
రాహుకాలం - మ.3.00-4.30

**వార్తాఫలం**

**మేషం :** ఉద్యోగాలలో చిక్కులు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కర్కాటకం:**ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఋణబాధలు తప్పవు. వాహనయోగం.

**సింహం:** భూవివాదాలు కొంత వరకు తీరుతాయి. ఉద్యోగాలలో అనుకోని మార్పులు వుంటాయి.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలుస్తారు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తి కరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.స్థిరాస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**మకరం:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా "సాగుతాయి. వస్తులాభం.

**కుంభం:** ఉద్యోగాలలో అనుకూల వాతావరణం. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ప్రయాణాలు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. బంధువుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## సస్పెన్షన్ 4 నెలలు పొడిగింపు

>> ర్భాల్లో అనుమతి పొందినా, ఆ దేశాలకు కాకుండా వేరే దేశాలకు వెళ్లారు. ఆయన తరచుగా దుబాయికి రాకపోకలు సాగించారు. ఇవన్నీ అనుమతి లేని పర్యటనలే.జార్జియా వెళ్లేందుకు అనుమతి తీసుకొని....నేరుగా యూఎఇలో వాలిపోయారు. అమెరికా వెళ్లేందుకు అనుమతి పొంది యూకేలో పర్యటించారు. 2019 డిసెంబరు నుండి 2024 మార్చి మధ్య మొత్తం ఆరుసార్లు పివి సునీల్‌కుమార్ ఇలా విదేశాల్లో పర్యటించినట్లు కూటమి ప్రభుత్వ విచారణలో తేలింది. దీంతో ఆయన్ను సస్పెండ్ చేస్తూ సిఎస్ కె.విజయానంద్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా సోమవారం సస్పెన్షన్‌ను పొడిగించారు.

## కుప్పం మున్సిపాలిటీ టిడిపి కైవసం

>> మొదలయ్యాయి. గతేడాది తొలుత ఐదుమంది మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ వ్యూహంతో సిఎం చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. వారిలో ఓ కౌన్సిలర్ మరలా వైఎస్సార్సీ గూటికి చేరి తాజాగా మళ్లీ టిడిపికి మద్దతు పలికాడు. కాగా మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న డా॥ సుధీర్ గతేడాది తన ఛైర్మన్ పదవికి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి సిఎం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన విషయం విదితమే. దీంతో ఒక్క వార్డు ఖాళీ కాగా వైఎస్సార్సీకి 14, టిడిపికి 10మంది కౌన్సిలర్లు ఉండేవారు. తాజాగా సోమవారం జరిగిన ఛైర్మన్ ఎన్నికలో మరోమారు వైఎస్సార్సీ కౌన్సిలర్లు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఈ ఎన్నికల్లో ఛైర్మన్ గిరి కైవశం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. నలుగురు మంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు టిడిపి ఛైర్మన్ అభ్యర్థికి మద్దతు పలకడంతో పాటు ఇద్దరు కౌన్సిలర్లు ఎన్నికకు గైర్హాజరు అయ్యారు. దీంతో కుప్పం మున్సిపాలిటీ తెదేపా కైవశం కావడంతో పాటు సభ్యుల బలం 14కు చేరింది.

**సిఎం చంద్రబాబుకు గిఫ్ట్ :**

కుప్పం మున్సిపాలిటీని సిఎం చంద్రబాబునాయుడుకు కానుకగా ఇస్తున్నట్లు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం కుప్పంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. పట్టణంలో పసుపు జెండాలతో భారీ రా ్యలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, బాబు, నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీతో రక్షణ మంత్రి భేటీ

>> శిక్ష తప్పదని ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. బాధితులకు తప్పక న్యాయం జరుగుతుందని, ఉగ్రదాడి ఘటనతో దేశ ప్రజల రక్తం మరుగుతోందన్నారు. ప్రధాని మోడీ వ్యాఖ్యల నేపథ్యంలో జరుగుతున్న ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్ర దాడి తర్వాత సమస్యాత్మక ప్రాంతాలతో పాటు సరిహద్దు వెంట తీసుకుంటున్న చర్యలను వివరించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ముఖ్యంగా ఆ సమావేశంలో సైన్యం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలపైనా చర్చించినట్లు సమాచారం. ఇంకా బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌధరీ నార్త్ బ్లాక్‌కు రావటం ప్రాధాన్యం సంతరించుకుంది.మరోవైపు పహల్గాం ఉగ్ర దాడితో సరిహద్దుల్లో గందరగోళ వాతావరణం నెలకొంది. భారత్ వైపు నుంచి దాడి ఉండొచ్చన్న అంచనాలతో పాక్ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇప్పటికే సరిహద్దుల్లో అదనపు బలగాలను మోహరించినట్లు వార్తలు రాగా, తాజాగా తుర్కియేకు చెందిన పలు సీ130 హెర్క్యులస్ విమానాలు పాక్‌లో ల్యాండ్ అయినట్లు తెలుస్తోంది. ఈ విమానాల్లో సైన్యానికి అవసరమైన కార్గోను తీసుకొచ్చినట్లు సమాచారం అందుతోంది.

**రూ.64వేల కోట్ల రఫేల్ యుద్ధవిమానాల కొనుగోళ్లు**

భారత్‌ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కోసం రూ. 64 వేల కోట్ల విలువ చేసే ఒప్పందం జరిగింది. ఈ మేరకు ఇరు దేశాల అధికారుల మధ్య సంతకాలు జరిగాయి. భారత ప్రతినిధిగా రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. దీనికి ఇరుదేశాల రక్షణమంత్రులు వర్చువల్‌గా హాజరైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రక్షణ మంత్రిత్వశాఖ అధికారులు, ఫ్రాన్స్ రాయబారి హాజరైనట్లు పేర్కొన్నాయి. ఇది పూర్తిగా భారత్‌ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందమని వివరించాయి. భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారం బలోపేతమే లక్ష్యంగా ఇరుదేశాల ప్రభుత్వాల మధ్య, ఇంకా ప్రభుత్వం, వ్యాపారాల మధ్య అనేక అనుబంధ ఒప్పందాలు జరిగినట్లు తెలుస్తోంది. 26 రఫేల్ మెరైన్ జెట్లను విమాన వాహకనౌకలపై వెంటనే మోహరించాల్సిన అవసరం ఉంది. వీటిల్లో 22 సింగిల్ సీటర్ జెట్లు కాగా మరో నాలుగు ట్విన్ సీటర్ ట్రైనర్లు ఉన్నాయని, వీటి డెలివరీలు 2031 నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ విమానాలను ఐఎన్‌ఎస్ విక్రాంత్, ఐఎన్‌ఎస్ విక్రమాదిత్యపై మోహరించనుంది భారత్. ప్రస్తుతం వాడుతున్న మిగ్ 29ల స్థానంలో వీటిని భర్తీ చేయనునుంది. అంతకుముందు ఐఎన్‌ఎస్ విక్రాంత్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కోసం యుద్ధ విమానాల కోసం ఫ్రెంచ్ డిఫెన్స్ సంస్థ దస్సాల్ట్ ఏవియేషన్ నుంచి భారత్ కొనుగోలు చేసింది. రెండు వారాల క్రితం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో వీటిని కొనుగోలుకు ఆమోద ముద్ర పడింది. కాగా, ప్రస్తుతం భారత వాయుసేన మొత్తం 36 రఫేల్ యుద్ధ విమానాలను వినియోగిస్తోంది. తాజాగా నేవీ కూడా వీటిని కొనుగోలు చేయనుండటం వల్ల రెండు దళాల మధ్య సమన్వయం పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. బడ్డీబడ్డీ రీఫ్యూయలింగ్‌కు అవకాశం ఉంటుందని అంటున్నారు. ఓ ఫైటర్ జెట్ రీఫ్యూయలింగ్ పాడ్ సాయంతో మరో ఫైటర్ జెట్‌లో ఇంధనం నింపడాన్ని బడ్డీబడ్డీ రీఫ్యూయలింగ్ అంటారు. అప్పుడు భారీ ఫ్యూయల్ ట్యాంకర్ విమానాల అవసరం ఉండదు.

# 'రెవెన్యూ' అవినీతి గుట్టురట్టు

>>లోని పలు కార్యాలయాల్లో అవినీతి తారాస్థాయికి చేరినట్లు ఇటీవల సాక్షాత్తు శాసనసభ్యుడే అధికారిని నిలదీయటం గమనించదగ్గ విషయం

**లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు: విమల కుమారి**

శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న సర్వేయర్ పురుషోత్తం ఓ ప్రైవేటు ఐఐటి ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి దగ్గర పాతిక వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు ఎసిబి ఎయస్‌పి విమలకుమారి మీడియాకు వివరించారు.ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి తనకున్న 0.75 సెంట్ల వ్యవసాయభూమిని కన్వర్ట్ చేసుకోవటానికి దరఖాస్తు చేసుకోగా రెండు సార్లు తిరస్కరించబడ్డాయని వివరించారు. ఈ సమస్యకు సంబంధించి డిటిని కలిస్తే ఆయన సర్వేయర్‌ను కలవండని చెప్పినట్లు తమకుఫిర్యాదు చేసారని తెలిపారు.సర్వేయర్ వద్దకువెళ్లగా ఆయన మొదట రూ.30వేలు ఖర్చు అవుతుందని తెలిపి చివరకు రూ.25వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారని ఈ మేరకు చంద్రశేఖర్‌రెడ్డి తమకు ఫిర్యాదు చేసారని ఆయన సర్వేయర్‌కు రూ.25వేలు ఇస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. గతంలో తాము చిత్తూరుజిల్లాలోని సదుంలో కూడా ఇలాగే ఆకస్మికదాడి జరిపి పట్టుకున్నట్లు విమలకుమారి వివరించారు.

**ఫిర్యాదు అందితే దాడులు జరుపుతాము:**

తమపరిధిలో ఎక్కడ అవినీతి ఆరోపణలు తమ దృష్టికి వచ్చినా తాము స్పందిస్తామని విమల కుమారి వివరించారు.ప్రజలు బాధితులు చైతన్యవంతులై తమ దృష్టికి తెస్తే తప్పక దాడులు జరిపి బాధితులకు న్యాయం చేస్తామని వివరించారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి తహాశీల్దార్ కార్యాలయంలో విచారణ కొనసాగుతుందని అధికారి వివరించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 87 పేజీలు: 16 వెల: 6.50


ఏముఖం పెట్టుకుని రాష్ట్ర హోదా అడగాలి?: కాశ్మీర్ సిఎం 5లో

తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం, 5గురు దుర్మరణం 4లో

# ఆత్మగౌరవానికి ప్రతీక 'అమరావతి'

## 42 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు

### ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేద్దాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోడీ పర్యటనపై ఎన్డీఏ నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు.

అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణకు హైదరాబద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోంది. మనకుకూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అమరావతిని నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిదన్నారు.

రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. వారు ఇచ్చిన భూముల్లోనే రాజధాని నిర్మించడంతో పాటు తిరిగి వారికి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నాం. రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. రోడ్ల నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం పెరగడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. కానీ కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రతో ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తాయి. అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంటాయి. మనం ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు చేస్తున్న మంచి పనులను గురించికూడా వివరించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు తెలియజేయాలి. ఇబ్బందులను అధిగమిస్తూనే సంక్షేమం, అభివృద్ధి బాటను వీడటం లేదు.

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మెందుకెళ్తున్నాం. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కేంద్రం కేటాయించింది. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్నక్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. వచ్చేనెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తాం. >>2



# ప్రధాని మోడీతో రక్షణ మంత్రి భేటీ

## పాక్‌కు తుర్కియే యుద్ధవిమానాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత దిల్లీలో జరుగుతున్న వరుస భేటీలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఉదయం 11గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమావేశమయ్యారు. ప్రస్తుతం జమ్ము కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులపై మోడీకి రాజ్‌నాథ్ వివరించారు. ఈ క్రమంలోనే భద్రతా పరిస్థితులతో పాటు సైన్యం తీసుకున్న నిర్ణయాలను మోడీకి వివరించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ నివాసంలో దాదాపు 40 నిమిషాలపాటు ఈ సమావేశం జరిగింది. కాగా, ఈ భేటీలో ఆయనతో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడి బాధ్యులకు కఠిన >>2

## పిఎస్ఆర్‌ను కస్టడీలోకి తీసుకున్న సిఐడి అధికారులు



**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఇంటిలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులును సిఐడి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఆదివారం ఆయనకు బిపిలో హెచ్చుతగ్గులు రావడంలో విచారణ జరగలేదు. ఈ క్రమంలో సోమవారం ఆయన్ను అధికారులు విజయవాడ జిల్లా జైలు నుండి కస్టడీలోకి తీసుకున్నారు. ఇక ఈ రోజు ఆయనను తిరిగి విచారణకు సిఐడి నిర్ణయం తీసుకుంది.దాంతో ఆయనను సిఐడి తిరిగి కస్టడీలోకి తీసుకుంది.అంతకుముందు ఆయనను నగరంలోని జిజిహెచ్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం తాడిగడప సిఐడి కార్యాలయంలో విచారిస్తున్నారు. ఆది, >>2



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న బాలకృష్ణ

# రాష్ట్రపతి చేతులమీదుగా 'పద్మా' పురస్కారాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులకు భారత గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డె సెలబ్రేషన్స్) వేళ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల (పద్మా అవార్డులు (2025) ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం సాయంత్రం. ఈ అవార్డులను అందజేసి గ్రహీతలను గౌరవించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వైద్య విభాగంలో పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి, కళా రంగంలో పద్మ భూషణుకు ఎంపికైన సినీ నటుడు బాలకృష్ణ, పద్మశ్రీకి ఎంపికైన మాడుగుల నాగఫణిశర్మ రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ విశిష్ఠ పౌర పురస్కారాలను అందుకున్నారు.

అలాగే, సినీ నటుడు అజిత్, క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తదితరులు నేడు పద్మ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, శివరాజ్సింగ్ చౌహాన్, జితేంద్రసింగ్‌తో పాటు ఎపి మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 >>2



సోమవారం బందరు హార్బర్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రులు జనార్దనరెడ్డి, కొల్లురవీంద్ర తదితరులు

# బందరు ఫిషింగ్ హార్బర్ వచ్చే మార్చి నాటికి పూర్తి

## మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** మార్చి నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మంత్రి బిసి జనార్ధనరెడ్డి స్పష్టం చేశారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాలపరిమితిని వరుసగా రెండోసారి పొడిగించామని ఆయన తెలిపారు. సోమవారం మచిలీపట్నంలోని ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బిసి జనార్ధనరెడ్డి, వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,వాసంశెట్టి సుభాష్‌లు పరిశీలించారు. అనంతరం మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఈ హార్బర్ పనులను త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.442 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ హార్బర్ పనులు దాదాపు 57 శాతం పూర్తయ్యాయని వివరించారు. కాని కొన్ని కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందని చెప్పారు. దాదాపు రూ.3500 కోట్లతో ఈ తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ హార్బర్ పూర్తయిన అనంతరం ఈప్రాంతాన్ని ట్యూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలనిమంత్రి కొల్లు రవీంద్ర >>2

# రాజ్యసభకు బిజెపి అభ్యర్ధి సత్యనారాయణ

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థి ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది.ఈ స్థానానికి బిజెపి అభ్యర్థిని నిలపాలని టిడిపి,జెఎస్పీ,బిజెపి కూటమి ఇప్పటికే నిర్ణయించింది.ఈ క్రమంలో ఎపి నుంచి రాజ్యసభ స్థానానికి అభ్యర్థి ఎవరో బిజెపి ఖరారు చేసింది. ఎపి నుంచి రాజ్యసభ స్థానానికి అభ్యర్థిగా బిజెపి నేత పాక వెంకటసత్యనారాయణను ఎంపిక చేసినట్లు ఆపార్టీ అధిష్టానం ప్రకటన చేసింది.దీనిపై బిజెపి అధిష్టానం అధికారికంగా కీలక సమాచార పత్రాన్ని విడుదల చేసింది. కూటమి అభ్యర్థిగా పాక వెంకటసత్యనారాయణ రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. సత్యనారాయణ పేరుని ఖరారు చేస్తూ బిజెపి ఏపీ కోర్ గ్రూప్ సమావేశంలో నిర్ణయంతీసుకున్నారు. భీమవరానికి చెందిన సత్యనారాయణ బిసి(గౌడ) సామాజికవర్గానికి చెందిన నాయకుడు. ప్రస్తుతం ఎపి బిజెపి ఎలక్షన్ ఇంచార్జ్‌గా ఆయన ఉన్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగియనుంది. విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. బిజెపి అభ్యర్థి ఎవ్వరన్నఅంశంపై పలుఉహాగానాలు వెలువడ్డాయి, తొలుత పాక వెంకటసత్య నారాయణ విస్తృతంగా ప్రచారంలోకి వచ్చినా తరువాత మందా కృష్ణ మాదిగ, తమిళనాడుకుచెందిన అన్నమలై,ఏపీకి చెందిన విష్ణు వర్ధన్‌రెడ్డిపేర్లు విన్పించాయి.చివరికి సత్యనారాయణనే అభ్యర్థిగా బిజెపి ఖరారు చేసింది.



## విశాఖ మేయరుగా పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, ఏప్రిల్ 28:** మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక సోమవారం ఉదయం 11 గంటలకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మేయర్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ >>2

# శ్రీవారి సేవకుల్లో వినూత్న మార్పులు



## ఇకపై 'గ్రూప్' లీడర్లుగా సీనియర్ సేవకులు

## పరకామణిలో 'పది'చదివిన వారికే అవకాశం

## రేపు శ్రీవారిసేవ జూన్ కోటా విడుదల

**తిరుమల,ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవిదేశాలనుండి తిరుమలకు ప్రతిరోజూవస్తున్న లక్షలాది మంది భక్తులకు ఇతోధిక సేవలందిస్తూ, వారిలో భగవంతుడ్ని చూస్తున్న శ్రీవారిసేవకుల్లో సీనియర్ సేవకులను 'గ్రూప్' లీడర్లుగా పరిగణించేలా టిటిడి నిర్ణయించింది. కొత్తగా ఈ గ్రూప్‌లీడర్ సేవను టిటిడి ప్రవేశపెడుతోంది. తిరుమలలో శ్రీవారి సేవకుల సేవలను అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టిటిడికి పలు సూచనలు చేసిన విషయంవిదితమే. ఇప్పటికే శ్రీవారిసేవకుల సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీవారి సేవను మరింతగా ఉపయోగించుకుని భక్తులకు మెరుగైన నాణ్యమైన సేవలందించాలని సూచించడంతో మరిన్ని సేవలు అందించే లక్ష్యంతో వారికి శిక్షణనిస్తున్నారు. సత్యసాయి సేవా సంస్థ పుట్టపర్తి, ఇషా ఫౌండేషన్ కోయంబత్తూర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ బెంగుళూరు ప్రఖ్యాత సంస్థను సందర్శించి అధ్యయనం చేశారు. శ్రీవారిసేవకుల సేవల నాణ్యతను మెరుగుపరిచి భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ అధ్యయనం ఆధారంగా శ్రీవారి సేవలో కొన్ని ముఖ్యమైన మార్పులను >>2

# 'రెవెన్యూ' అవినీతి గుట్టురట్టు

## డిటి పరారీ, పట్టుబడిన సర్వేయర్



పట్టుబడ్డ సర్వేయర్ పురుషోత్తం

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ఎంతో కాలంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అవినీతి వ్యాపారం సోమవారం ఎసిబి అధికారులు రట్టుచేసారు.ఎసిబి అడిషనల్ డిఎస్పి విమలకుమారి సారధ్యంలో వారి బృందం ఆకస్మిక దాడి జరిపి రూ.25వేలు లంచం తీసుకుంటున్న సర్వేయర్ పురుషోత్తంను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పరిస్థితి గమనించిన డిటి పలాయనం చిత్తగించగా తహశీల్దార్‌ను అధికారులు రప్పించారు. రికార్డులు ఇవ్వలేదని ఓ దశలో కోపగించుకున్నారు. సోమ వారం ఉదయం నుంచి కార్యాలయంలో తిష్టవేసి తనిఖీలు చేసారు.ఇక్కడ వివిధ సమస్యలతో సతమతమౌతున్న బాధితులు, రెవెన్యూ శాఖ అధి కారుల వేధింపులు తిప్పుకోవటానికి సంబంధించి గోడు విన్నవించుకున్నారు.

**రేట్లు ఖరారు చేసి వసూళ్లు:**

శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో గత కొంత కాలంగా అధికారులు ఒక్కొక్క సర్టిఫికేట్‌కు ఒక్కొక్క రేటు ఖరారు చేసి వసూలుచేసుకుంటున్నట్లు తీవ్ర ఆరోపణలున్నాయి. ముఖ్యంగా రెవెన్యూశాఖకు 'రాజీవ్‌నగర్' ఓ కల్పతరువుగామారింది. ఇక ఈ కార్యాలయంలో ఇష్టారాజ్యంగా కంప్యూటర్‌లో నమోదులు సాగుతున్నాయి. టెన్‌వన్‌లో ఒక పేరు ఎంజాయ్‌మెంట్‌లో మరో పేరు నమోదు చేసి అధికారులు ఇష్టారాజ్యంగా దండుకుంటున్నట్లు తీవ్ర విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇటీవల సాక్షాత్తు శాసనసభ్యుడే శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో అవినీతిపై శివమెత్తారు. ఈ నేపథ్యంలో కొంత కాలం అధికారి సెలవులపై వెళ్లారు. రాజీవ్‌నగర్‌లో 'రీ సర్వే బూచి' చూపుతూ విచ్చల విడి వ్యాపారానికి తెర తీసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సర్వే జరిపి అనర్హులను గుర్తించిన తరువాత కూడా చర్యలు తీసుకోకుండా తహశీల్దార్ మళ్లీ సర్వే అంటూ నిర్ణయం తీసుకోవటంలో కాలయాపన చేయటం ఈ ముసుగులో తమ వ్యాపారం సాగించినట్లు గుప్పుమంది.రాజీవ్‌నగర్‌లో అక్రమాలంటూ కైలాసగిరి,టైలర్స్ కాలనీల్లో కూడా సర్టిఫికేట్లు, విద్యుత్ కనెక్షన్ కోసం వెళితే సర్వే సాకు చూపి జనాల్ని ఇబ్బంది పెడుతూవచ్చారు. ముఖ్యంగా టెన్‌వన్‌అడంగల్స్‌లో 'రెవెన్యూ మాయాజాలంతో కనకవర్షం కురిపించుకున్నారు.' ఇలా శ్రీకాళహస్తి >>2

# రాష్ట్రంలో 3 రోజులు వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఓ వైపు ఎండలు దంచి కొడుతున్నాయి. మరోవైపు వర్షాలు కూడ కురుస్తున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ వస్తున్నాయి. ఇదే సమయంలో భారీ వర్షాలు కొన్ని చోట్ల పిడుగుల వర్షం కురుస్తోంది. అయితే రాబోయే 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తోంది వాతావరణ శాఖ రానున్న మూడు రోజుల్లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఇక, ఈరోజు పిడుగు >>2

# పివి సునీల్‌కుమార్ సస్పెన్షన్ మరో 4 నెలలు పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** సిఐడి మాజీ ఛీఫ్ పివి సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను మరో 4 నెలల పాటు పొడిగించారు. 2025 ఆగస్టు 28 వరకు సస్పెన్షన్‌ను పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రివ్యూ కమిటీ సిఫార్సుల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. అఖిల భారత సర్వీసు నిబంధనల ఉల్లంఘన అభియోగంపై సునీల్‌కుమార్‌పై వేటు పడింది. అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లినట్లు ఆయనపై ఆరోపణలున్నాయి. వైఎస్సార్సీ హయాంలో సిఐడి విభాగాధిపతిగా పనిచేసి వివాదాస్పదుడిగా ముద్రపడ్డ సునీల్ కుమార్ జగన్ జామానాలో ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోకుండా తరచూ విదేశాల్లో పర్యటించారు. ఒకటి, రెండు సంద >>2

# కుప్పం మున్సిపాలిటీ టిడిపి కైవసం




కుప్పం మున్సిపల్ ఛైర్మన్‌గా డిక్లరేషన్ అందుకుంటున్న సెల్వరాజ్

**కుప్పం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో కుప్పం మున్సిపాలిటీ గడ్డపై అధికార తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరింది. 14మంది కౌన్సిలర్ల మద్దతుతో ఛైర్మన్ పీఠాన్ని కైవశం చేసుకుంది. కుప్పం మున్సిపల్ ఛైర్మన్‌గా సిఎం చంద్రబాబునాయుడు సూచించిన ఐదో వార్డు టిడిపి కౌన్సిలర్ సెల్వరాజ్ ఎన్నికయ్యారు. దీంతో కుప్పంలో వైఎస్సార్సీకి గట్టి షాక్ తగిలింది. 2021 నవంబర్‌లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్సార్సీ 25 వార్డులకు గాను 19 వార్డులు గెలుచుకుంది. టిడిపి తరఫున 6మంది కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. అప్పట్లో ఎన్నికల సందర్భంగా దేశం శ్రేణుల్ని వైఎస్సార్సీ శ్రేణులు భయభ్రాంతులకు గురిచేయడం, కేసులు బనాయించడం వంటి చర్యలకు దిగాయి. భారీగా నగదు పంపిణీ చేయడంతో వైఎస్సార్సీ విజయం సాధించింది. తదనంతరం 2024లో సిఎం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక కుప్పంలో వైఎస్సార్సీ నుంచి చేరికలు >>2

29-4Pg6exHMNWJQE.qxd:29-4Pg6exHMNWJQE.qxd 1/1/02 7:14 AM Page 1



# తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం

## -11ఏళ్ల బాలుడితో సహా ఐదుగురు కర్ణాటక భక్తులు దుర్మరణం - మరో ఇద్దరు క్షతగాత్రులు - పాకాల తోటపల్లివద్ద కంటైనర్‌ను ఢీ కొన్న కారు

**పాకాల(తిరుపతిజిల్లా),ఏప్రిల్ 28ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల తోటపల్లివద్ద సోమవారం మధ్యాహ్నం ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. నాయుడుపేట-పూతలపట్టు జాతీయరహదారిపై ముందువెళుతున్న భారీ కంటైనర్‌ను వెనుకనుండి కారు ఢీ కొని లోపలకు ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యాత్రికుల్లో ఐదుగురు సంఘటనాస్థలిలోనే ప్రాణాలు కోల్పోయారు. కారు కంటైనర్‌లోపల ఇరుక్కుపోవడంతో అందులో ఉన్న వారి శరీరాలు నుజ్జునుజ్జయ్యాయి. దాదాపు అర్ధగంటకుపైగా మృతదేహాలను బయటకు తీయడానికి సహాయకులు శ్రమించారు. మృతుల్లో బెంగుళూరు సౌత్ సుబ్రమణ్యపురాకు చెందిన విజయలక్ష్మి(50), బిఎస్ సహానా(34), ఎస్ఆర్ రజినీ(27), ఆర్.లేఖన్‌గౌడ్(11), క్రిస్విన్(15) ఉన్నారు. కారులో ఉన్న మరో ఇద్దరు కర్నాటక హాసన్ సబ్బన్నహళ్లికి చెందిన గీతమ్మ(51), తమిళనాడు క్రిష్ణగిరికి చెందిన ఎంఎస్ త్యాగరాజన్ క్షతగాత్రులయ్యారు. ఘోరరోడ్డుప్రమాదం జరగడంతో స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనాస్థలిలో క్షతగాత్రులను తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పాకాల పోలీసులు హుటాహుటిన సంఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాలను కారులోంచి బయటకు తీసి తిరుపతి ఎస్వీవైద్యకళాశాలకు తరలించారు. సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజులు ప్రమాదస్థలికి చేరుకుని కారాణాలను ఆరా తీశారు.

**-దేవుని దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణంలో:**

కర్నాటక సబ్బనహళ్ళి బెంగుళూరుసౌత్‌కు చెందిన ఒకే కుటుంబంలో ఆరుగురు ఆదివారం సెలవు కావవడంతో తిరుమలకు వచ్చారు. సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం కారులో తిరుగుప్రయాణమయ్యారు. కారు అతివేగంగా నడవడంతో పాకాల తోటపల్లి జాతీయరహదారిపై మృత్యురూపంలో కంటైనర్‌ను ఢీ కొనడంతో ఒకే కటుంబంలో ఐదుగురు మృత్యువాతపడ్డారు. ఎక్కడో బెంగుళూరులో నివాసముంటున్న వీరంతా దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో పాకాల వద్ద ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబం బంధువులు, స్నేహితులు రోధిస్తున్నారు. మృతుల బ్యాగ్‌లు, వస్తువులు అన్నీ చెల్లాచెదురై ఎగిరిపడ్డాయి.

**-ముఖ్యమంత్రి,మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి:**

తిరుపతి జిల్లా పాకాల వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో కర్నాటక వాసులు ఐదుగురు మృతి చెందిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారులోని



క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. గాయపడిన వారికి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా సాయం అందించాలని సిఎం అధికారులను ఆదేశించారు. కాగా రాష్ట్రరవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ప్రయాణీకులు, యాత్రికులు జాతీయరహదారులపై వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ,అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## రాష్ట్రంలో 10 జిల్లాల డిసిసిబిలకు నామినేటెడ్ విధానంలో భర్తీ

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సహకార పలు నామినేటెడ్ పోస్టులు సీఎం చంద్రబాబు భర్తీ చేసారు.మొత్తం 10 జిల్లాల డీసీసీబీలకు నామినేటెడ్ విధానంలో భర్తీ చేసిన సీఎం చంద్రబాబు చేసారు.వీటిలో భాగంగానే జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలకు నామినేటెడ్ విధానంలో చైర్మన్లు నియమించారు.శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్ గా శివ్వల సూర్యనారాయణ(టీడీపీ) విశాఖ డీసీసీబీ ఛైర్మన్ గా కోన తాతారావు(జనసేన) విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ గా కిమిడి నాగార్జున(టీడీపీ) గుంటూరు డీసీసీబీ ఛైర్మన్ గా మాకినేని మల్లికార్జునరావు(టీడీపీ) కృష్ణా డీసీసీబీ ఛైర్మన్ గా నెట్టెం రఘురామ్(టీడీపీ) నెల్లూరు డీసీసీబీ ఛైర్మన్ గా ధనుంజయరెడ్డి(టీడీపీ) చిత్తూరు డీసీసీబీ ఛైర్మన్ గా అమాస రాజశేఖర్ రెడ్డి(టీడీపీ) అనంతపురం డీసీసీబీ ఛైర్మన్ గా కేశవరెడ్డి(టీడీపీ) కర్నూలు డీసీసీబీ ఛైర్మన్ గా డి.విష్ణువర్ధన్ రెడ్డి(టీడీపీ) కడప డీసీసీబీ ఛైర్మన్ గా బి.సూర్యనారాయణరెడ్డి(టీడీపీ) శ్రీకాకుళం డీసీఎంఎస్ ఛైర్మన్ గా అవినాష్ చౌదరి(టీడీపీ) విశాఖ డీసీఎంఎస్ ఛైర్మన్ గా కొట్ని బాలాజీ(టీడీపీ) విజయనగరం డీసీఎంఎస్ ఛైర్మన్ గా గొంప కృష్ణ(టీడీపీ) గుంటూరు డీసీఎంఎస్ ఛైర్మన్ గా వడ్రాణం హరిబాబు(టీడీపీ) కృష్ణా డీసీఎంఎస్ ఛైర్మన్ గా బండి రామకృష్ణ(జనసేన) నెల్లూరు డీసీఎంఎస్ ఛైర్మన్ గా గొనుగోడు నాగేశ్వరరావు(టీడీపీ) చిత్తూరు డీసీఎంఎస్ ఛైర్మన్ గా సుబ్రమణ్యంనాయుడు(టీడీపీ) అనంతపురం డీసీఎంఎస్ ఛైర్మన్ గా నెట్టెం వెంకటేశ్వర్లు(టీడీపీ) కర్నూలు డీసీఎంఎస్ ఛైర్మన్ గా జి.నాగేశ్వరయాదవ్(టీడీపీ) కడప డీసీఎంఎస్ ఛైర్మన్ గా యర్రగుండ్ల జయప్రకాశ్(టీడీపీ)లను చంద్రబాబు నియమించారు.ఈ పది నామినేటెడ్ పోస్టుల్లో రెండు జనసేనకు కేటాయించారు.

## మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణ

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి :**:వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్థు బెయిలు పిటీషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. సుప్రీం కోర్టు తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డి మిథున్‌రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది. కాగా,ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఎంపీ మిథున్‌రెడ్డి...మరో వైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సిఐడీ...దీంతో,సిఐడీ దాఖలు చేసిన కౌంటర్‌ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్‌రెడ్డి తరపు న్యాయవాది...ఇక లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డి సిఐడి ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ....మిథున్‌రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక్ సంఘ్వీ...అయితే ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీం కోర్టు.కాగా ఎపి లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే ఎంపి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే. మద్యం స్కాం కేసులో మిథున్‌రెడ్డిని 8 గంటల పాటు విచారించారు సిట్ అధికారులు...మిథున్‌రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన,ఈ వ్యవహారంలో మిథున్‌రెడ్డి పాత్ర,అదాన్ డిస్టలరీ నుండి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్ళపై మిథున్‌రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే,ఇదంతా ఓ కట్టుకథ.గతంలో కూడ అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్‌రెడ్డి.గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు. ఏ ఒక్క ఆరోపణ కూడ ఇప్పటి వరకు ప్రూఫ్ కాలేదన్నారు తమ సొంత భూమిని అటవీ భూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే. మద్యం కేసు కూడ రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక బెయిలు పిటీషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేమీ మాట్లాడలేదని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

## విట్ కాలేజ్ లో మహాత్మగాంధీ బ్లాక్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### - సిలికాన్ వ్యాలీలో కంపెనీల సిఇఒలంతా తెలుగు వాళ్లు భారతీయులే

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీని పూర్తి చేసినట్లు సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు.స్టార్టప్ కంపెనీ కోసం వి-లాంచ్ పాండ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. సోమవారం విట్ కాలేజ్ లో వి.లాంచ్ ప్యాడ్‌లో2025 స్టార్ట్ అప్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశానని, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారు.మే 2న ప్రధానమంత్రి మోడీ అమరావతికి వస్తున్నారు.



ప్రధాని చేతుల మీదుగా అమరావతి ప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా. ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు అటెండర్ ఉద్యోగానికి కూడ డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్ట్ కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్‌లు వస్తున్నాయి.

## యానిమేషన్ స్కాం కేసులో కదులుతున్న డొంక?

### ప్రైవేటు బ్యాంకు నుండి ఎక్కువ లావాదేవీలు ఏజెంట్ల పేరుతో తెరిచిన ఖాతాలు

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** విజయవాడ, సత్యన్నారాయణపురంలో సినీ యానిమేషన్ పేరుతో జరిగిన భారీ స్కాంలో తీగ లాగే కొద్దీ డొంక కదులుతోంది. ఈ కేసులో స్కాంకు పాల్పడిన నిడుమోలు కిరణ్ యూపిక్స్ పేరుతో సత్యన్నారాయణపురంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని జనాలను ఆకర్షించి ప్రజల నుండి కోట్లలో డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. దాంతో ఇతని బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారించిన పోలీసులు ఒక్కసారిగా హతాశయులయ్యారు. ఓషెన్‌బ్లూ,టెకీసాఫ్ట్ సొల్యూషన్స్ పేరుతో తన దగ్గర పనిచేసే ఏజెంట్ల పేరుతో సత్యన్నారాయణపురం లోని ఒక ప్రైవేటు బ్యాంకులో ఖాతాలు తెరచి, దాదాపు 10 కోట్ల వరకు డబ్బులు సదరు ఖాథాలలో డిపాజిట్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. నగరంలోనే కాకుండా రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన ఆస్థుల వివరాలు పోలీసులకు దర్యాప్తులో లభించాయి. వాటిని జప్తు చేసేందుకు గాను పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. కిరణ్ భార్యది స్వంత ఊరు హైదరాబాద్ కావడంలో కిరణ్ అక్కడే తలదాచుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

### - ఆరు కేజీల గంజాయి స్వాధీనం



**గూడూరు, ఏఫ్రిల్ 28, ప్రభాతవార్త** అక్రమంగా గంజాయి విక్రయించేందుకు తరలిస్తున్న వ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు గుర్తించి అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఎస్ కే కరీమా బేగం తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్లు తనిఖీ చేస్తుండగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుడి గుడి వద్ద అనుమానంగా సంచరిస్తున్న మోహన్ కుమార్ సెల్వం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద ఆరు కేజీలు గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకోవడమైనది. అతను నర్సీపట్నంలో కొనుగోలు చేసి తమిళనాడు రాష్ట్రంలో సేలం జిల్లా చెట్టిపట్టు గ్రామంలో విక్రయించేందుకు తరలించాడు.

## అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమనే ధీమా మనిషి ఎదుగుదలకు కీలకం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్ రచించిన రాజకీయ, సామాజిక రచనల సంకలనం సత్యకాలమ్2 పుస్తకావిష్కరణలో వక్తలు

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆత్మవిశ్వాసం,గుండె నిబ్బరత మనిషి , అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమనే ధీమా మనిషి ఎదుగుదలకు కీలకమని పలువురు వక్తలు అన్నారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ రచించిన రాజకీయ, సామాజిక రచనల సంకలనం సత్యకాలమ్2 పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఈ విషయాన్ని ఉద్ఘాటించారు.గత రాత్రి విజయవాడలోని ఓ సమావేశ ప్రాంగణంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది.కేంద్ర మంత్రి జి,కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌లు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ తొలి కాపీని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు అందించారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ సభ రెండు నిమిషాలు మోనం పాటించింది. అనంతరం సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదుల దాడికి దీటైన జవాబివ్వాలని ప్రజల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని, తప్పనిసరిగా పాకిస్తాన్ ఊహించని విధంగా సమాధానం చెప్తామన్నారు. సైనికుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. పర్యాటకుల మృతికి కారణమైన పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. దేశాన్ని ఎంతో దార్శనికతతో నిబద్ధతో ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోడీపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఆరేళ్లపాటు సమకాలీన పరిస్థితులపై వ్యాసాలు రాసిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఆయన అభినందించారు. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సమర్ధవంతమైన పాలనకు ప్రధాని మోడీ ప్రతీక అని అన్నారు. ఎన్నిసమస్యలొచ్చినా ఎదుర్కొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. 201924 మధ్య కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అంధకారంలోకి నెట్టివేయబడిందన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సమర్ధ నాయకత్వం ప్రజారంజక పాలనను అందిస్తోందని, గత ప్రభుత్వం మద్యం అక్రమాలకు పాల్పడిందన్నారు. రాష్ట్ర వికాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని పల్లా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పత్రికల్లోని ఎడిటోరియల్ వ్యాసాలను చదవాలని, యువ రాజకీయ నేతలు, యువ రచయితలకు ఎడిటోరియల్స్ ఎంతో ఉపయోగపడతా యన్నారు. కాశ్మీర్‌లో ఉగ్ర దాడి, ప్రస్తుత పరిస్థితిపై గజల్ శ్రీనివాస్ ఆలపించారు. సత్యకాలమ్2 రచయిత.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెకు,ఏప్రిల్28,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాస్ సతిసమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్ధం శ్రీశైలంకు చేరుకున్నారు.ముందుగా వారు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోవడంతో వారికి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్ధప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి,లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.

## మత్స్యకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నాం - డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్



**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** చేపల వేట నిషేధ సమయంలో మత్స కారులకు చెల్లించే భృతిని రెట్టింపు చేస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తెలిపారు. ఎన్నికల హామీ కార్యరూపం దాల్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారని, ఆయనకు ధన్యవాదాలని పేర్కొన్నారు.జీవనభృతి ఇచ్చి ఆదుకోవడమే కాకుండా వలసలు వెళ్తున్న మస్స కారులకు స్థానికంగానే తగిన ఉపాధి చూపించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని పవన్‌కళ్యాణ్ వివరించారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ఆయన ఓ ప్రకటన విడుదలచ చేశారు. రెండు నెలల పాటు వేట నిషేధ సమయంలో మత్స కారుల జీవనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏం చేయాలనే దానిపై ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన దశలోనే చర్చించాం.దాని అమల్లో భాగంగా వారికి చెల్లించే భృతిని రూ.10 వేల నుండి 20 వేలకు పెంచాం. మత్స కారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మత్స కార కుటుంబాలకు రూ.259 కోట్ల మేర లబ్ధి చేకూరుతుంది అని పవన్‌కళ్యాణ్‌వెల్లడించారు.

## రాజధాని వెలుగుబాటలు పడుతోంది:నారా లోకేష్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం సమృద్ధి ప్రాజెక్ట్ అయిన ప్రజా రాజధాని అమరావతి ఐదేళ్ళ గ్రహణం నుండి బయటపడి మళ్ళీ వెటుబాట పట్టిందని ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గ్రహణం ఎంతో కాలం ఉండదన్నారు. పునర్నిర్మాణానికి సిద్ధం అవుతున్న అమరావతి అంటూ ఎక్స్ లో అరనిమిషం నిడివిగల ఓ వీడియోను పోస్ట్ చేశారు. 2014-19 మధ్య రాజధానిలో పూర్తయిన హైకోర్టు,అసెంబ్లీ,సచివాలయ భవనాలు,ఉండవల్లి గుహలు,వెంకటపాలెంలో తితిడి సహకారంతో నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం,విట్, ఎస్ఆర్ఎం, అమృత లాంటి విద్యాసంస్థలు,సీడ్‌యాక్సిస్ రోడ్డు,రాజధాని మీదుగా వెళ్ళే విజయవాడ పశ్చిమ బైపాస్,కృష్ణానది మీద కట్టిన వంతెన, అసంపూర్తిగా మిగిలిన నిర్మాణాలు తదితరాల్ని వీడియోలో చూపించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చేపట్టిన జంగిల్ క్లియరెన్స్‌నూ ప్రస్తావించారు.

## తిరుపతి రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్‌ను కారు ఢీ కొన్న ఘటనలో కారులోని వారు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ఐదుగురు చనిపోగా మరికొందరు గాయపడ్డారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా అధికారులను సిఎం ఆదేశించారు. క్షతగాత్రులకు రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## 'నెయ్యి' సరఫరా టెండర్లు ఎప్పుడు పిలిచారు?

### -ఎంతమంది కాంట్రాక్టర్లు అర్హులు

### - ఎక్కడో బోలేబాబా డెయిరీకి ఎలా ఓకే చేశారు!



**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల దేవుని లడ్డూల తయారీలో వినియోగించే నెయ్యిసరఫరాకు ఎక్కడో ఉత్తరాఖండ్‌లో ఉన్న బోలేబాబాడైరీ తమిళనాడులోని ఏఆర్ డైరీలు టెండర్లలో ఎలా పాల్గొన్నారు?అసలు నెయ్యిసరఫరా చేయాలని మీకు సూచించిన పెద్దలు ఎవరు అనే కోణంలో సిబిఐ సిట్ అధికారులు కీలక ప్రశ్నలు సంధించారు. ఇంకా ఈ టెండర్లు దక్కించుకోవడంలో టిటిడిలో సహకరించిన పెద్దలు ఎవరనే ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈ ప్రశ్నలకు సిట్ కస్టడీలో ఉన్న ఇద్దరు ఫుడ్ జిఎం హరిద్వార్,హరిమోహన్‌లు గుర్తులేదని, యాజమాన్యంచెప్పినట్లు నెయ్యిని సరఫరా చేశామని వెల్లడించినట్లు సమాచారం. సిట్ అధికారులు కల్తీనెయ్యి కేసులో మూడవ విడత విచారణ మరింత లోతుగా దర్యాప్తు చేస్తూ సోమవారం టిటిడి మార్కెటింగ్ విబాగంలో ఇద్దరినీ విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరూ కూడా టిటిడి ట్రస్ట్‌బోర్డు కమిటీ సభ్యులు సూచనల మేరకు తాము వ్యవహరించామనే విషయం వెల్లడించడం విశేషం. గత ఏడాది జూన్‌లో కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూడటం,తిరుమలలో లడ్డూల తయారీకి రోజుకు 15వేల కిలోల ఆవునెయ్యి వినియోగిస్తారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులను ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాను సిట్ అధికారులు పలు దఫాలుగా కస్టడీకి తీసుకుని విచారణ చేసి ఆధారాలు రాబట్టారు. మళ్ళీ తాజాగా తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్ లో ఉన్న సిట్ కార్యాలయంలో ఇద్దరినీ అనేక ప్రశ్నలు సంధించి కల్తీ నెయ్యి సరఫరాపై వివరాలు రాబట్టారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు ప్రశ్నలు సిద్ధం చేసుకుని టిటిడి అధికారులతో కలిపి వారి ముందే కొంత సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. పవిత్రమైన లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేయాలని ఎవరు చెప్పారు?ఇందుకు ఎవరి ప్రమేయం ఉంది.అసలు ఎందుకు ఇలా కల్తీ నెయ్యిసరఫరా చేయాల్సి వచ్చిందని నిందితులను సిట్ అధికారులు ప్రశ్నించారు.రాజకీయనాయకులుగానీ, టిటిడి పాలకమండలిగానీ, అధికారులు గానీ ఎవరున్నారని ఆరా తీశారు. డైరీల నుండి నెయ్యిని నింపిన ట్యాంకర్లను సీల్ వేసిన తరువాత మార్గమధ్యలో ఏయే ప్రాంతాల్లో నెయ్యిని కల్తీ చేశారని కూడా ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లు తెలుస్తోంది. నెయ్యిట్యాంకర్లు ఎప్పుడు నుండి సరఫరాచేశారు, అందులో కల్తీ ఎలా జరిగిందనేది వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇంకా ఒకరిద్దరు టిటిడి అధికారుల పేర్లు వెల్లడించినట్లు సమాచారం. మళ్ళీ ఇప్పుడు గత టిటిడి పెద్దలకు, అధికారులకు కల్తీపై నోటీసులు ఇచ్చే అవకాశం ఉందనేది బలంగా వినిపిస్తోంది. కల్తీలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు.

## దుర్గమ్మవారి సేవలో ఏపిస్పేస్ టెక్నాలజీ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** దుర్గమ్మ దర్శనానికి సోమవారం ఏపి స్పేస్ టెక్నాలజి సలహాదారుడుగా నియమితులైన ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఇస్రో మాజీ చైర్మన్ డా ఎస్‌పి సోమనాథ్ ఆలయానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామగతం పలికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు.

అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో, వేదాశీర్వచనాలు అందించారు.

29-4Pg5exHMNWJQETPK.qxd:29-4Pg5exHMNWJQETPK.qxd 1/1/02 7:28 AM Page 1



# అఖిలపక్ష భేటీకి మోడీ గైర్హాజర్..

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఫైర్



**జైపూర్, ఏప్రిల్ 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడిపై చర్చిం చేందుకు ఏప్రిల్ 23న ఢిల్లీలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి మోదీ గైర్హాజరు కావడాన్ని ఆయన తప్పుపట్టారు. అన్ని పార్టీల ముఖ్య నేతలు ఆ సమావేశానికి వచ్చారు. కానీ ప్రధాని మోదీ రాకపోవడం బాధా కరం. బిహార్‌లో రాజకీయ ప్రసంగం ఇవ్వడానికి మాత్రం ఏప్రిల్ 24న మోదీజీ వెళ్లారు. అఖిలపక్ష సమా వేశానికి హాజరై ప్రభుత్వం వద్దనున్న ప్రణాళికను ప్రధాని వివ రించి ఉండాల్సింది. మా నుంచి ఎలాంటి సహకారం కావాలో అడిగి ఉండాల్సిందని ఖర్గే వ్యాఖ్యా నించారు. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సంవిధాన్ బచావో' ర్యాలీలో పాల్గొని పార్టీ చీఫ్ ప్రసం గించారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతీ నేతకు భారతదేశమే ముఖ్యం. అదే పరమావధి. దేశం తర్వాతే పార్టీలు, మతా లు. దేశం కోసం మనమంతా ఏకమై నిలవాలి. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అందరూ సమ ర్థించాలి. కాంగ్రెస్ పార్టీ ఐకమ త్యం గురించి చెబుతుంటే బీజేపీ విభజన వాదంతో ముందుకుపోతోంది. భారత దేశం లో రాజ్యాంగమే అత్యున్న తమైంది. దాని ప్రకారమే దేశం లోని ప్రజాస్వామిక వ్యవస్థలు నడుస్తాయి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ శక్తి వల్లే టీ అమ్ముకునే వ్యక్తి కూడా ప్రధానమంత్రి కాగలిగారు. పహల్గాం ఉగ్రదాడితో మన దేశం ప్రతిష్ఠకు భంగం కలిగింది. అటువంటి కష్టకా లంలో ప్రధాని మోదీ బిహార్‌లో ఎన్నికల ప్రచారం చేయడం దారుణం. మోదీ సర్కారు వల్ల మన దేశానికి ద్రవ్యోల్బణం, నిరుద్యోగమే మిగిలాయి. అలాంటి పాలకులు దేశాన్ని బలహీనపరు స్తారు. మోదీజీ 56 ఇంచుల ఛాతీ చిన్నదై పోయిందని ఖర్గే వ్యాఖ్యానిం చారు. కేంద్ర సర్కారు దర్యాప్తు సంస్థలను దుర్విని యోగం చేస్తోంది. వాటిని వాడుకొని కాంగ్రెస్ నేతలను వేధిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎదగడాన్ని బీజేపీ లాంటి పార్టీలు ఓర్వలేవు. మేం అణచివేతకు కునారిల్లిపోయే రకం కాదు. కాంగ్రెస్ కాస్త బలంగా కనిపించగానే బీజేపీ వాళ్లు కలవరపడతారు. మా పార్టీ నేతలను బలహీనపర్చేందుకు కుట్రలు పన్నుతారు. కొందరు నేతలపై కేసులు పెట్టినంత మాత్రాన యావత్ ప్రజాస్వామిక వ్యవస్థ బలహీన పడదు. బీజేపీ వాళ్లు దేవుడి పేరు స్మరిస్తారో లేదో తెలియదు కానీ, మా నేతల పేర్లయితే నిత్యం స్మరిస్తారు. మా స్థాయిలో భారత దేశానికి ఏ పార్టీ కూడా సేవలు చేయలేదు. ఎరువుల భద్రత, ఉపాధి హామీ పథకం, విద్యా వసతులను మేమే దేశ ప్రజలకు ఇచ్చాం. తప్పకుండా మేం కేంద్రం లో అధికా రంలోకి వస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# పాక్‌కు మద్దతుపలికిన చైనా

## వక్రబుద్ధిని మరోసారి బైటపెట్టుకున్న డ్రాగన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** చైనా మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శిం చింది. ఓ వైపు ప్రపంచ దేశాలు బాధిత దేశమైన భారత్‌కు మద్దతుగా నిలుస్తుంటే, చైనా మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. కుట్రదారు పాకిస్థాన్‌కు వత్తాసు పలుకు తోంది. తమ మిత్రరాజ్యమైన పాకిస్థాన్ సార్వభౌమాధి కారం, భద్రతా ప్రయోజనాలను కాపాడేందుకు తాము అండగా ఉంటామని ప్రకటించి తన వక్రబుద్ధిని మరోసారి బహిరంగపర్చుకుంది. అలాగే పహల్గాం ఉగ్రదాడిపై త్వరగా, న్యాయమైన దర్యాప్తు చేయాలని చైనా వ్యాఖ్యానించింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యి పాకిస్థాన్ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి అయిన ఇషాక్ దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాక్‌ల మధ్య పెరిగిన ఉద్రిక్తతల గురించి వాంగ్ యికు ఇషాక్ దార్ వివరించినట్లు చైనా అధికారిక వార్తా సంస్థ జిన్హువా వెల్లడించింది. చైనాభారత్, పాక్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను, జరుగుతున్న పరిణామాలను చైనా నిశితంగా గమనిస్తోందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ప్రపంచ దేశాల ఉమ్మడి బాధ్యత అని వాంగ్ పేర్కొన్నారు. కానీ వెంటనే చైనా వక్రబుద్ధిని స్పష్టంగా బయటపెట్టారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని నిరోధిం చడానికి చేస్తున్న ప్రయత్నాలకు సంపూర్ణంగా చైనా మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు. పహల్గాం దాడినిమేము తీవ్రంగా ఖండిస్తున్నాం. చైనా అన్ని రకాల ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రాణాలు కోల్పోయిన వారికి మేము సంతాపం తెలియజేస్తున్నాం. మృతుల కుటుంబాలకు, గాయ పడిన వారికి హృదయపూర్వక సానుభూతిని తెలియ జేస్తున్నాం అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గువో జియాకున్‌అన్నారు. భారతదేశంలోని చైనా రాయబారి ఫీహాంగ్ కూడా ఈ ఉగ్రదాడిని ఖండించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. దాడిని మేము ఖండిస్తున్నాం. బాధితులకు ప్రగాఢ సంతాపం తెలియ జేస్తున్నాం. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నాం అని జుఫీహాంగ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. కానీ ఇప్పుడు చైనా విదేశాంగ మంత్రి పాక్‌కు మద్దతుగా మాట్లాడడం చూస్తే చైనా వక్రబుద్ధి బయటపడుతోంది.

## అయోధ్యరామాలయానికి హనుమాన్‌గఢీ ప్రధాన పూజారి

**అయోధ్య, ఏప్రిల్ 28:** అయోధ్యలో మరో అరుదైన ఘట్టం ఆవిష్కృతం కానుంది. అయోధ్యలో ప్రసిద్ధి గాంచిన హనుమాన్ గఢీ మందిరం ప్రధాన అర్చకుడు తొలిసారి ఆలయ ప్రాంగణాన్ని వీడిచి రామాలయానికి వెళ్లను న్నారు. అక్షయ తృతీయ సందర్భంగా ఈనెల 30న ఆయన రామ్ లల్లాను దర్శించుకోనున్నారు. గతేడాది జనవరి 22న అయోధ్య బాల రాముడి విగ్రహం ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత ఆయన ఆలయాన్ని దర్శించడం ఇదే తొలిసారి. అయోధ్యలో ఉన్న హనుమాన్‌గఢీ ఆలయం దాదాపు 32 ఎకరాల్లో విస్తరించి ఉంది. శతాబ్దాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ అధిపతి (గద్దీ నషీన్) జీవితాంతం మందిర ప్రాంగణం నుంచి బయటకు వెళ్లకూడదు. 18వ శతాబ్దంలో ఆలయ స్థాపనతో మొదలైన ఈ సంప్రదాయం చాలా కఠినమైనదని, కోర్టుల ముందు కూడా హాజరయ్యే వీల్లేదని స్థానికులు తెలిపారు. 70 ఏళ్ల మహంత్ ప్రేమ్ దాస్ ప్రస్తుతం ఈ ఆలయ ప్రధాన పూజారిగా ఉన్నారు. ఇన్నేళ్లలో ఆయన ఎన్నడూ గుడి ప్రాంగణాన్ని వీడలేదు. ఇటీవల ఆయన రామాలయాన్ని దర్శించాలనే కోరికను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిర్వాణి అఖాడా దృష్టికి తీసుకెళ్లగా అక్కడి సభ్యులు దీనికి ఏకగ్రీ వంగా ఆమోదం తెలిపారు.

## భోజ్‌పురి గాయని నేహాసింగ్ రాథోడ్ దేశద్రోహి



**పాట్నా, ఏప్రిల్ 28:** ప్రపంచ నేతలు, ప్రపంచ పౌరులు పహల్గాం దాడిని నిర్ద్వంద్వంగా ఖండిస్తుంటే తన ఇష్టానికి మాట్లాడింది. భద్రతా దళాలు లేక పోతే, అమాయకపు మనుషుల్ని మతాన్ని అడిగి మరీ చంపేస్తారా అనే కనీస ఆలోచన లేకుండా కారుకూతలు కూసింది. ఈ దేశోద్ధారకురాలు ఎవరో కాదు భోజ్‌పురి గాయని నేహాసింగ్ రాథోడ్. 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఇటీవలి పహల్గామ్ ఉగ్రదాడి, ప్రభుత్వం, నిఘా, భద్రతా వైఫల్యం అని పేర్కొంటూ పోస్టులు పెట్టింది నేహాసింగ్ రాథోడ్. సందట్లో సడేమియాలా దాడి చేస్తూ సోషల్ మీడియాలో 'అభ్యంతరకరమైన' పోస్టు చేసింది. పర్యవసానంగా ఈ భోజ్‌పురి గాయని నేహాసింగ్ రాథోడ్‌పై దేశద్రోహం అభియోగాలు నమోదయ్యాయి. మొత్తంగా ఆమె చేసిన తప్పుడు చేష్టలకు పది కేసులు ఆమెపై నమోదు చేశారు. పహల్గాం దాడి పేరుతో ప్రధాని మోడీ ఇప్పుడు బీహార్‌లో ఓట్లు అడుగుతారని ఆమె చేసిన విడియోను పాకిస్థాన్ జర్నలిస్టుల బృందం నిర్వహిస్తున్న ఎక్స్ హ్యాండిల్ తిరిగి పోస్టు చేయడం (షేర్)తో లక్నోలోని హజ్రత్‌గంజ్‌లో నేహాపై కేసు నమోదైంది. ఈ గాయని గతంలో కూడా ఇలాంటి సోషల్ మీడియా తప్పుడు మాటలు, తప్పుడు పోస్టులు చేసి వివాదాల్లో చిక్కుకుంది. అయినా ఈమెకు తెలిసిరాక, మళ్లీ దేశం మీద తెగబడింది. దేశస్తులందరిదీ ఒక దారైతే, నా దారి వేరేదంటూ మళ్లీ మొదటికొచ్చి నడి రోడ్డులో నిల్చుంది.

## దౌత్య పరిష్కారం వెతకండి.. పాక్ పిఎంకు నవాజ్ సూచన



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 28:** పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ పరిస్థితులను దౌత్య మార్గం ద్వారా పరిష్కరించు కోవాలని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. 'రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు అందుబాటు లో ఉన్న అన్ని దౌత్య మార్గాలను వినియో గించుకోవాలి' అని తన సోదరుడు, ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌కు సూచించి నట్లు వార్తలు వచ్చాయి. నవాజ్ నివాసంలో వీరి మధ్య సమావేశం జరిగింది. పహల్గాంలో ఈ నెల 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే.

## దాయాది గుండెల్లో గుబులు.. ఉగ్రవాదులను తరలిస్తున్న పాక్ ఆర్మీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పిఒకెలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్ లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ, షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పిఒకెలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈలాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి.

# ఏముఖం పెట్టుకుని రాష్ట్రహోదా అడగాలి?

## అసెంబ్లీలో సిఎం ఓమర్ అబ్దుల్లా భావోద్వేగం



**శ్రీనగర్, ఏప్రిల్ 28:** పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన 26 మంది ప్రజల పేరిట జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను డిమాండ్ చేయబోనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారం అన్నారు. ఈ విషయాన్ని భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో లేవనెత్తుతాం తప్ప, ఈ సమయంలో కాదని చెప్పారు. అంతేకాకుండా తన అతిథులను కాపాడుకోలేకపోయానని భావోద్వానికి గురయ్యారు. ఈ మేరకు జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఎమోషనల్ అయ్యారు. గతంలో ఇలాంటి చాలా దాడులు మనం చూశాం. బైసరన్‌లో 21ఏళ్లుగా ఇంత స్థాయిలో జరగడం ఇదే తొలిసారి. మృతుల కుటుంబాలకు ఎలా క్షమాపణలు చెప్పాలో తెలియడం లేదు. ఆతిథ్యం ఇచ్చే వ్యక్తిగా, పర్యాటకులను సురక్షితంగా వెనక్కి పంపడం నా కర్తవ్యం. నేను అది చేయలేకపోయాను. క్షమాపణ అడగడానికి నా దగ్గర మాటలు రావడం లేదు. తండ్రిని కోల్పోయిన పిల్లలకు, కొన్ని రోజుల క్రితం పెళ్లి చేసుకున్న భర్తను కోల్పోయిన భార్యకు, నేను ఏం సమాధానం చెప్పాలి. వారు మా తప్పు ఏమిటని అడిగారు. మేము సెలవుల కోసం వచ్చాం అన్నారు. అయితే దీన్ని చేసిన వారు మన కోసమే చేశారని అం టున్నారు. కానీ నేను అడగాలనుకుంటున్నాను, మనం దీన్ని ఆమోదించామా. మేము దీన్ని చేయమని చెప్పామా. మేము ఈ దాడికి మద్దతు ఇవ్వడం లేదు అని ఒమర్ అబ్దుల్లా భావోద్వేగానికి గురయ్యారు. ఏ ముఖంతో రాష్ట్ర హోదా అడగాలి పహల్గామ్ తర్వాత, నేను ఏ ముఖంతో జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా అడ గాలి. నా రాజకీయాలు అంత చౌకగా ఉన్నాయా. మేము గతంలో రాష్ట్ర హోదా గురించి మాట్లాడాము, భవిష్యత్తులో కూడా అలాగే చేస్తాము. కానీ 26 మంది మరణించారని, ఇప్పుడు నాకు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి అడిగితే అది నాకు సిగ్గుచేటు అని ఆయన అన్నారు.

# చార్‌థామ్ యాత్రకు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు



**డెహ్రాడూన్, ఏప్రిల్ 28:** ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర ఈనెల 30న ప్రారంభం కానుంది. ఈ యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను చేస్తోంది. ఇప్పటికే చార్ ధామ్ యాత్ర ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, తాజాగా ఆఫ్‌లైన్‌లో కూడా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉత్తరఖండ్‌లోని హరిద్వార్ ప్రారంభించినట్లు పర్యటక అధికారి శుశీల్ నౌటియాల్ తెలిపారు. చార్‌ధామ్ యాత్రం కోసం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు సోమవారమే ప్రారంభమైంది. పర్యటకుల కోసం అదనంగా 20 కౌంటర్లు ఏర్పాటు చేశాం. దివ్యాంగులు, వృద్ధులు, విదేశీ పౌరుల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఉన్నాయి. ప్రస్తుతానికి 1,000 మందికి మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. పై అధికారుల సూచనల మేరకు ఈ పరిమితిలో మార్పులు ఉండొచ్చని శుశీల్ నౌటియాల్ తెలిపారు. చార్ ధామ్ యాత్రకు భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రతి సంవత్సరం భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా ఏర్పాట్లను మెరుగుపరిచే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. భక్తుల యాత్ర సజావుగా జరిగేందుకు యుద్ధ ప్రతిపాదికన సన్నాహాలు జరుగుతున్నట్లు హరిద్వార్ ఎస్పీ ప్రమోద్ దబాల్ తెలిపారు. వివిధ ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను అమర్చినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్‌ను నిర్మూలించేందుకు డ్రోన్లు కూడా ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని జోన్లు, సెక్టార్లుగా విభజించి భారీగా పోలీసు బలగాలను మోహరించనున్నారని తెలిపారు. భక్తులకు సాయం చేసేందుకు అదనంగా ఐదు పర్యటక పోలీసు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఈనెల30న గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడం వల్ల చార్ ధామ్ యాత్ర ప్రారంభమవుతుంది. కేదార్‌నాథ్ తలుపులు మే 2న, బద్రీనాథ్ ఆలయ తలుపులు మే 4న తెరుస్తారు. హరిద్వార్, రిషికేశ్‌లో గంగా హారతి జరుగుతుంది. అయితే విదేశీ భక్తులను రిషికేశ్‌లో గంగా హారతిలో పాల్గొనడానికి ఈసారి అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. మార్చి 20వ తేదీనుంచే చార్‌ధామ్ యాత్ర 2025 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది.

## అశ్లీలకంటెంట్ నిరోధంపై నోటీసులు జారీచేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న అశ్లీల కంటెంట్‌ను కట్టడి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం సహా పలు ఓటీటీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఈ నోటీసులు జారీ చేసింది. ఓటీటీ, సామాజిక మాధ్యమాల్లో లైంగిక అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించేందుకు నేషనల్ కంటెంట్ కంట్రోల్ అథారిటీని ఏర్పాటు చేసి మార్గదర్శకాలు జారీ చేయాలని ఐదుగురు పిటిషనర్లు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే దీనిపై సరైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించి కొన్ని నిబంధనలు ఇప్పటికే ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్నింటిని అమలు చేస్తామని కేంద్రం తరఫు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిచ్చారు. మరోవైపు ఈ పిటిషన్‌పై విచారణ సమయంలో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి లైంగిక అసభ్యకరమైన కంటెంట్ కారణంగా పిల్లలు, యువతతో పాటు పెద్దల ఆలోచనలు కూడా కలుషితం అవుతాయని అభిప్రాయపడింది. ఇది వికృతమైన, అసహజమైన లైంగిక ధోరణులకు దారితీస్తుందని సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో నేరాల రేటు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అంతేకాకుండా విచారణ సమయంలో పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల పరిధిలోని ఒక ముఖ్యమైన సమస్యను పిటిషనర్ లేవనెత్తారు. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ ఇప్పటికే పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నామని తమపై ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు సోమవారం నిరాకరించింది. ఇప్పటికే ఈ అంశంపై వందలాది పిటిషన్లు ఉన్నాయంటూ తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కే కుమార్‌తోకూడిన డిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

దాఖలైన పిటిషన్లలో ఐదింటిని మాత్రమే విచారిస్తామని చెప్పిన న్యాయస్థానం, దీనిని వెనక్కి తీసుకోవాలని పిటిషనర్‌కు సూచించింది. కాగా, ఇప్పటివరకు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దాదాపు 72 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్‌ఓవైసీతో పాటు పలువురు ముస్లిం సంఘాల నేతలు, పలు పార్టీల ఎంపీలు పిటిషన్లు దాఖలు చేశారు.

# ఓడరేవు ప్రమాదంలో 40కి పెరిగిన మృతులు



**టెహ్రాన్, ఏప్రిల్ 28:** దక్షిణ ఇరాన్‌లోని షాహీద్ రజాయే ఓడరేవులో సంభవించిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 40కి చేరింది. 1000మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో 197మంది ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. దాదాపు వెయ్యి మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ పరామర్శించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆ దేశ అంతర్గత వ్యవహారాలశాఖ మంత్రి తెలిపారు. అణ్వాయుధాలపై ఇరాన్, అమెరికాలు ఒమన్‌లో మూడో విడత చర్చలు జరుపుతున్న సమయంలో బందర్ అబ్బాస్ నగరంలోని షాహీద్ రజాయే ఓడరేవులో ఈనెల 26న భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటన తీవ్రత భయానకంగా ఉంది. పేలుడు సంభవించిన వెంటనే మంటలు ఎగిసి పడ్డాయి. అగ్నికీలలు కంటైనర్‌యార్డ్ మొత్తం వ్యాపించాయి. రజాయే పేలుడు ఘటన వెనుక విద్రోహ చర్యఉందా అని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పష్టం చేశారు. బాలిస్టిక్ క్షిపణుల్లో ఘనరూప ఇంధనంగా వాడే అమ్మోనియం పెర్‌క్లోరేట్ రాకెట్ ఫ్యూయల్ గత నెలలో షాహీద్ రజాయే ఓడరేవులో దిగుమతి అయిందని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇది చైనా నుంచి రెండు నౌకల్లో వచ్చిందని పేర్కొంది. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని అమ్మోనియం పెర్‌క్లోరేట్ కంటైనర్లు పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

# మా సైనికులను పంపించాం

## అధికారికంగా ప్రకటించిన ఉత్తరకొరియా



**ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 28:** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరఫున ఉత్తర కొరియా సైనికులు పాల్గొంటున్నారంటూ గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పటివరకు దీనిపై ఇటూ రష్యా, అటూ ఉత్తరకొరియా రెండు దేశాలు స్పం దించలేదు. అయితే, దీనిపై తొలి సారిగా నార్త్ కొరియా స్పందిస్తూ, రష్యాకు తమ సైనికులను పంపించినట్లు అంగీరించింది. ఈ విష యాన్ని ఉత్తర కొరియా అధికారిక మీడియా సంస్థకు సోమవారం అందించిన ఒక ప్రకటనలో పేర్కొంది. పరస్పర రక్షణ ఒప్పందం కింద యుద్ధసైనికులను రష్యాకు పంపించాలని ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్ ఉన్ నిర్ణయించినట్లు ప్రకటనలో ఉంది. ఉక్రెయిన్ నయానాజీ ఆక్రమణదారుల విధానాలను అమలు చేస్తూ ఆక్రమించిన కుర్స్క్ ప్రాంతాన్ని విముక్తి చేయడానికి రష్యన్ సాయుధ దళాలకు సహకరిస్తూ సైన్యాన్ని మోహరించామని తెలిపింది. న్యాయం కోసం పోరాడిన వారందరూ మాతృభూమి గౌరవానికి ప్రతినిధులు, వీరులని కిమ్ పేర్కొన్నట్లు ప్రకటనలో ఉంది. యుద్ధంలో పాల్గొనేందుకు దాదాపు పదిపన్నెండువేల మంది సైనికులను రష్యాకుపంపినట్లు అమెరికా, దక్షిణకొరియా, ఉక్రెయిన్ నిఘా అధికారులు తెలిపారు. కాగా, దక్షిణకొరియా జాతీయ ఇంటెలిజెన్స్ సర్వీస్‌ప్రకారం జనవరిలో సుమారు 300 ఉత్తర కొరియా సైనికులు మరణించగా, మరో 2,700మంది గాయపడ్డారని తెలిపింది. అయితే మృతులు, గాయపడిన వారి సంఖ్యదాదాపు 4,000వరకు ఉంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ అన్నారు. అయితే అమెరికా అంచనాల ప్రకారం ఆసంఖ్య సుమారు 1,200కిపైగానే ఉంది.

## హౌతీ స్థావరాలపై అమెరికా దాడులు 30 మంది మృతి



**సనా, ఏప్రిల్ 28:** యెమెన్‌లోని హూతీ ఉగ్రవాదులపై అమెరికా సైనిక బలగాలు చేసిన క్షిపణి దాడిలో సుమారు 30 మంది మరణించారు. హూతీల ఏరివేత లక్ష్యంగా మార్చి 15 నుంచి అమెరికా వారిపై యుద్ధం ప్రకటించింది. ఈ క్రమంలో నెలన్నరలో ఇప్పటివరకు హూతీలపై సుమారు 800 క్షిపణులతో దాడులు చేసినట్లు అమెరికా వెల్లడించింది. ఈ మేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. తమ దూకుడు వల్ల అంతర్జాతీయ నౌకలపై హూతీల దాడులు తగ్గినట్లు తెలిపింది. ఇందులో బాలిస్టిక్ క్షిపణులు 69శాతం, డ్రోన్ దాడులు 55శాతం తగ్గినట్లు వివరించింది. హూతీలపై దాడుల తీవ్రతను మరింత పెంచుతాం. వారు నౌకలపై దాడులను నిలిపివేసి ప్రశాంత వాతవారణం వచ్చేవరకు దాడులు చేస్తాం. ఆపరేషన్ రఫ్‌రైడర్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 800 క్షిపణి దాడులు చేశాం. దీంతో వందలాది హూతీ ఉగ్రవాదులతో పాటు నేతలు, అధికారులు మరణించారు. ఇంకా అనేక కార్యాలయాలతో పాటు గగనతల రక్షణ వ్యవస్థ, అత్యాధునిక ఆయుధాల ఉత్పత్తి, భద్రత వ్యవస్థలను ధ్వంసం చేశాం. హూతీల ఉగ్రవాద కార్యకలపాలకు ఆదాయం అందించే రాస్ ఇసా చమురు పోర్ట్ పైన దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ వైమానిక దాడుల్లో 74 మంది మృతి చెందగా, మరో 171మందికి గాయాలయ్యాయి. హూతీలకు ఇంధనాన్ని అందించే స్థావరాన్ని ధ్వంసం చేయాలనే ఉద్దేశంతోనే దాడులు చేపట్టామని తెలిపింది. దీని ఆధారంగానే హూతీలు మిలియన్ డాలర్ల ఆదాయం ఆర్జిస్తున్నట్లు వివరించింది. ఇప్పటికీ హూతీలకు ఇరాన్ సాయం చేస్తూనే ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ మద్దతు వల్లే తమ దళాలతో హూతీలు పోరాడగలుతున్నారని అభిప్రాయపడింది. తమ లక్ష్యమైన స్వేచ్ఛాయుత నౌకాయానం జరిగేవరకు దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. అటు హూతీలకు మద్దతు ఇవ్వొద్దని ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం హెచ్చరికలు జారీ చేశారు. హూతీల చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని వివరించారు. కాగా, ఎర్ర సముద్రంలో వాణిజ్య, యుద్ధ నౌకలపై దాడులు ఆపాలనే లక్ష్యంతో యెమెన్‌లోని హౌతీలపై మార్చి 15న అమెరికా సైనిక చర్యను ప్రారంభించిన సంగతి తెలిసిందే.

# భారత్‌కు పాక్‌నుంచి కొత్తరూపంలో ఉగ్రవాదం!

## బిజెపి ఎంపి నిషికాంత్ దూబే సంచలన వ్యాఖ్యలు

**రాంచి, ఏప్రిల్ 28:** పాకిస్థాన్ ఉగ్రవాదం కొత్త రూపాన్ని సంతరించుకుందని భారతీయ జనతా పార్టీ ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. పాకిస్థాన్ అమ్మాయిలు పెళ్లి చేసుకుని భారత్‌లోకి ప్రవేశించారని, కానీ ఇప్పటి వరకూ వారికి పౌరసత్వం లేదని తెలిపారు. ఎక్స్ వేదికగా దూబే ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 5లక్షల మంది పాకిస్థాన్ అమ్మాయిలు భారతీయలను పెళ్లి చేసుకున్నారని, వారంతా ఇక్కడే నివసిస్తున్నారని తెలిపారు. కానీ వారికి ఇప్పటి వరకూ ఎలాంటి భారత పౌరసత్వం లేదని చెప్పారు. ఇలా దేశంలోకి ప్రవేశించిన శత్రువులను ఎలా ఎదుర్కోవాలని ప్రశ్నించారు. పాకిస్థాన్ అమ్మాయిలు వివాహం చేసుకుని ఇక్కడే ఉన్నారు. వారంతా అనేక ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్నా భారత పౌరులు కారు. ఇంకా పాకిస్థానీ యువకులు సైతం పెళ్లి చేసుకుని ఇక్కడే ఉంటున్నారు. ఈ పెళ్లిళ్ల వెనుక ఉద్దేశం ఏంటో విచారణ జరపాలి. వారి దేశాల్లో పెళ్లి సంబంధాలు లేవా? 1947 దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌కు వలస వెళ్లిన వారి ఆస్తులను ప్రభుత్వం శత్రువు ఆస్తిగా ప్రకటించి స్వాధీనం చేసుకుంది. దీనర్థం పాకిస్థాన్, భారత్‌దేశాల వారు పరస్పరం పెళ్లి చేసుకోవడం వల్ల శత్రువులు కాదా అని నిషికాంత్ దూబే ప్రశ్నించారు. అంతకుముందు ఆదివారం ఝార్ఖండ్‌లోని ఓ కార్యక్రమంలో మాట్లాడిన దూబే, ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2025 చివరి వరకు పాకిస్థాన్ ఉనికిలో లేకుండా పోతుందన్నారు. పాకిస్థాన్ నాలుగు ముక్కలుగా విడిపోతుందని జోస్యం చెప్పారు. పాకిస్థాన్ ఆక్రమించిన కశ్మీర్‌ను తిరిగి పొందుతామని, మిగిలినది బలూచిస్థాన్, పంక్తూనిస్థాన్, పంజాబ్‌గా విడిపోతాయని తెలిపారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్యారంటీ అని పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పిలిచే పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగి ఉగ్రదాడి నేపథ్యంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు.

# ప్రజల మంచికోసం ఎంతదూరమైనా వెళతా..

## టివికె అధ్యక్షుడు విజయ్



**కోయంబత్తూరు, ఏప్రిల్ 28:** తమది రాజకీయ లబ్ధి కోసం ప్రారంభించిన పార్టీ కాదని తమిళగ వెట్రీ కజగం (టివికె) అధ్యక్షుడు, ప్రముఖ తమిళ హీరో విజయ్ తెలిపారు. ప్రజలకు మంచి జరుగుతుందంటే ఎంత వరకైనా వెళ్లడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. తమిళనాడులో టీవీకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి ఉండదని తెలిపారు. కోయంబత్తూర్‌లో జరిగిన టీవీకే బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో విజయ్ మాట్లాడారు. నా హృదయంలో ఉండే కోయంబత్తూర్ వాసులకు నా శుభాకాంక్షలు. నేను ఇటీవల మాట్లాడినప్పుడు ఈ సమావేశం ఓట్ల కోసం కాదని చెప్పాను. పోలింగ్ ఏజెంట్లు నేరుగా ప్రజల్ని కలవండి. వారితో మమేకం అవ్వండి. ప్రజలతో కలిసి జీవించండి. ప్రజలతో ఉండి వారికి సేవ చేయమని అన్నాదురై నినాదం ఇచ్చారు. మీరు దీన్ని అర్థం చేసుకుని తదనుగుణంగా నడుచుకోండి. టీవీకే విజయం సాధించడానికి మీ కృషి చాలా ముఖ్యం. పోలింగ్ బూత్ ఏజెంట్లే పార్టీకి వెన్నెముక. దాన్ని మనసులో ఉంచుకుని తదనుగుణంగా వ్యవహరించండి. పార్టీని బలపరచండి. తమ పార్టీ ఎవరితోనూ రాజీపడబోదని విజయ్ స్పష్టం చేశారు. టీవీకే బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. రెండో రోజున కోయంబత్తూరు లోని కురుంబపాళయం ప్రాంతం లోని ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన మీటింగ్‌కు టీవీకే అధ్యక్షుడు విజయ్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అధవ్ అర్జున తదితరులు హాజరయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ విభాగం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.01/23% ZP Grant/EEPIUVSP/2025-26, తేది: 23.04.2025
విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం వద్ద అతిథి గృహానికి అంచనా విలువ రూ.8.00 లక్షలు మరమ్మతుల నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డౌన్‌లోడ్ 01.05.2025 నుండి. తదుపరి వివరాలకు http://www.apeprocurement.gov.in వీక్షించండి. ఫోన్: 9490543902.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PIU డివిజన్, విశాఖపట్నం.
DIPR.NO. 16230/CL/ADVT/1/1/2022-23 తేది: 28.04.2025

## పీలా శ్రీనివాస రావు అనే నేను...

(మొదటి పేజీ నుంచి)

కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక సోమవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మేయర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని ప్రకటించారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జీవీఎంసీ మేయర్ ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బి-ఫారమ్ టికెట్ 96 వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాస్ సమర్పించారని, ఆయన ను మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 73 మంది హాజరు కాగా మేయర్ ఎన్నికకు సరిపోయిన కోరం ఉన్నందున మరో అభ్యర్థి పోటీలో లేనందున మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం మేయరుగా పీలా శ్రీనివాసరావు చే ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. సందర్భంగా కూటమి శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ శాశనసభ్యులు జివిఎంసి ప్రత్యేక ఆహ్వానితులు పీలా గోవింద సత్యనారాయణ, వి.ఎమ్.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్, కార్పొరేటర్లు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, అధికారులు, సిబ్బంది నూతన మేయర్ కు పుష్ప గుచ్చాలు అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

(మొదటి పేజీ నుంచి)

అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో పి జి ఆర్ ఎస్ నిర్వహణపై సమీక్ష సమావేశం**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ పిజిఆర్ఎస్ నిర్వహణ మరియు చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ శాఖ మరియు జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు. ఎన్రోల్మెంట్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ హౌస్ హోల్డ్ సర్వే పెండింగ్ వివరాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

**చందనోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష.......**

ఈనెల 30వ తేదీన నిర్వహించబోయే శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి చందనోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ భక్తుల దర్శనాలకు తొలి ప్రాధాన్యతనిస్తామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా చందనోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. చందనోత్సవం రోజు తెల్లవారు ఝాము 3.00 గంటలకు ఆలయ వ్యవస్థాప ధర్మకర్త తొలి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. 3.30 నుంచి 4.00 గంటల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అనంతరం తితిదే వారు పట్టువస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎక్కడికక్కడ తాగునీరు, మజ్జిగ, బిస్కెట్లు ఏర్పాట్లు చేయాలని, చిన్న పిల్లలకు పాలు సమకూర్చాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సింహాచలం కొండపైన, కొండ దిగువ శానిటేషన్ మరియు మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది నియమించడంతోపాటు వారందరికీ విధులు నిర్వహించేందుకు వీలుగా డ్యూటీ పాసులు పంపిణీ చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి కొండపైన ఎనిమిది, కొండ దిగిన ఏడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, 29 మరియు 30 తేదీలలో నాలుగు షిఫ్టులలో మొత్తం 513 మందిని చందనోత్సవ విధులకు వినియోగించడం జరుగుతుందని, 32 అంబులెన్సును అందుబాటులో ఉంచుతున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించేందుకు 10 స్ట్రెక్చర్ లను సమకూర్చడం జరిగిందని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ మందులను, స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచినట్లుగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు చందనోత్సవానికి సంబంధించి కొండపైన, దిగువన విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా, విద్యుత్ లోడ్ ఎక్కువైతే ట్రిప్ కాకుండా అన్ని సబ్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, పార్కింగ్ ఏరియాలలో లైటింగ్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దర్శనానికి వెళ్లే భక్తులకు సంబంధించి క్యూలైన్ల ఏర్పాటు, లడ్డు ప్రసాదము మరియు అన్న ప్రసాదం వెళ్లే భక్తులకు క్యూ లైన్ లకు సంబంధించిన బారికేడ్ల నిర్మాణం, దర్శన అనంతరం భక్తుల బయటకు వచ్చే మార్గం లో బారికేడ్ల నిర్మాణం పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులకు సంబంధించి పూర్తి ఫిట్నెస్ ను నిర్ధారించిన బస్సులను మాత్రమే కొండ దిగువు నుంచి కొండపైకి, అదేవిధంగా కొండపై నుంచి కొండ దిగివకి భక్తులను చేరవేసేందుకు వినియోగించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఏదైనా వాహనం బ్రేక్ డౌన్ అయినట్లయితే వెంటనే రిపేరు చేసేందుకు మెకానిక్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. దర్శన టిక్కెట్లకు సంబంధించి ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ ద్వారా టికెట్లు అమ్మకాలు, టికెట్లపై సీరియల్ నెంబర్, స్కానింగ్, క్యూలైన్లు తెలిపే బోర్డులు తదితర ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ప్రైవేట్ వాహనాలకు సంబంధించి పూర్తి ఫిట్నెస్ తో పాటు డ్రైవర్లను కూడా షిఫ్ట్ ల వారీగా ఉండే విధంగా చూడాలని జిల్లా రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 252 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 122 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 11, జీవీఎంసీ సంబంధించి 57 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 62 వినతులు వచ్చాయి.వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

## నూతన భవనాలకు శంఖుస్థాపన చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



(మొదటి పేజీ నుంచి)

బాధ్యతను తీసుకుంటానని అన్నారు. నర్సీపట్నంలో డిగ్రీ కాలేజ్ మొదలుకొని ఇంజనీరింగ్ కాలేజ్ వరకు అన్ని తెలుగుదేశం పార్టీ హయాంలోనే వచ్చాయని అన్నారు. విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పీకర్ అయ్యన్న అన్నారు. ఇదే కళాశాలలో చదువుకున్న ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరంలో మంచి మార్కులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థినిలను అభినందించారు. 10 నెలల కాలంలో మాకవరపాలెం మండలానికి రూ.10 కోట్ల 70లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులు 30పంచాయతీ లో చేపట్టినట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక స్మశాన వాటిక నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. భీమ బోయిన పాలెం పంచాయతీలో సీసీ రోడ్లు మరియు అభివృద్ధి పనులకు కోటి 5 లక్షల రూపాయలతో పూర్తి చేసినట్లు తెలిపారు. మాకవరపాలెం మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ ద్వారా 113 వర్కులకు గాను సుమారు 10 కోట్ల 70లక్షల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కస్తూరిబా పాఠశాల వద్ద నుండి విశాఖపట్నం ప్రధాన రహదారి వరకు వీధిలైట్లు ఏర్పాటుకు తోడ్పడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ బస్ స్టాప్, సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు, జనసేన కన్వీనర్, వెలమ కోఆపరేటివ్ డైరెక్టర్ సూర్యచంద్ర, గ్రామ సర్పంచ్ రుత్తల నందకిషోర్, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, అధికారులు, కేజీబీవీ ఉపాధ్యాయులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అర్జీలను పరిష్కరించాలి



(మొదటి పేజీ నుంచి)

పంపించకూడదని ఆదేశించారు. డివిజన్ /మండల స్థాయిలో చిన్న చిన్న సమస్యలకు అక్కడే పరిష్కారం చూపిస్తే అర్జీదారులు అనకాపల్లి కలెక్టర్ కార్యాలయనికి వచ్చే అవకాశం ఉండదని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు అందజేసిన అర్జీల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారి అర్జీల స్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్.ఎన్.మూర్తి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వీర జ్యోతి, ఎంపీడీఓ ఉషశ్రీ, తహసీల్దార్ రామారావు, మునిసిపల్ కమిషనర్ సురేంద్ర, అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి,డిప్యూటీ స్పీకర్ సతీమణి రమాదేవి

(మొదటి పేజీ నుంచి)

స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సతీమణి రమాదేవీలను గర్భగుడిలోకి తీసుకు వెళ్లి వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ప్రధాన అర్చకులు అందజేశారు.వీరిద్దరూ అమ్మవారికి మ్రొక్కులు తీర్చుకున్నారు.అనంతరం స్పీకర్,డిప్యూటీ స్పీకర్లు సతీమణులకు ఆలయ కమిటీ తరుపున అమ్మవారికి అలంకరించిన పట్టు చీరలకు ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు.అలాగే అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన స్పీకర్,డిప్యూటీ స్పీకర్ సతీమణులకు మాజీ మంత్రి మణి కుమారి,మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి,బొర్రా నాగరాజు,మాజీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ,బుజ్జి,ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ సభ్యులు టిడిపి శ్రేణులు వారికి అమ్మవారి చిత్రం పటాన్ని అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం స్పీకర్ అయ్యన్న పాత్రుడు సతీమణి పద్మావతి మాట్లాడుతూ పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారు అంటే ఎంతో భక్తి,నమ్మకంతో ప్రతీ ఏడాది అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తుంటామని ఇందులో భాగంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు.అమ్మవారిని గడిచిన ఐదేళ్ల పాలనలో మళ్ళీ రాకూడదని అమ్మవారిని కోరానని ఈ సందర్భంగా అమ్మవారికి మ్రొక్కులను తీర్చుకున్నట్టు స్పీకర్ సతీమణి పద్మావతి పేర్కొన్నారు.

## త్వరలో విశాఖకు 'గూగుల్'

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాత వార్త :**

త్వరలో గూగుల్ విశాఖ లో తన సంస్థను ఏర్పాటు చేయనుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతి లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూగుల్ విశాఖ లో ఏర్పడితే ప్రపంచ డాటా అంతా అనలిటిక్స్ గా తయారు చేసి ప్రపంచానికి అందచేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే నాలెడ్జ్ అకానమీకి ఆంధ్రప్రదేశ్ చిరునామా గా మారుతోందని అన్నారు. ప్రపంచ కార్పొరేట్ దిగ్గజాల చూపు ఇపుడు మన రాష్ట్రం వైపు ఉండడం గర్వకారణమని అన్నారు.

## జీవీఎంసీ 60వ వార్డులో చలివేంద్రం ప్రారంభం



**గాజువాక,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :**

గాజువాకపశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60వ వార్డులో జ్ఞానేశ్వర్ ట్యుటోరియల్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పేద మహిళలకు వృద్ధులకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ కార్పొరేటర్ కలిదిండి బద్రీనాథ్ ఎక్స్ కార్పొరేటర్ గజపతి రావు,బిజెపి గాజువాక కన్వీనర్ నర్సింగ్ రావు,జ్ఞానేశ్వర్ రావు సంతోష్, సోమధుల సురేష్, శ్రీనివాస్,బిజెపి మండల అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎ పి పి ఎస్ ఎ రాష్ట్ర సమన్వయ కర్తగా తోనంగి వెంకటరమణి

**గాజువాక,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సమన్వయ కర్త గా తోనంగి రమణి నియమితుల య్యారు. సోమవారం విజయవాడలో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎ పి పి ఎస్ ఎ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్తగా ఎన్నికైనట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర అప్సా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు విశాఖ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ గిప్స అధ్యక్షులు విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి భీమిరెడ్డి శ్రీనివాస రావు, ఎ పి పి ఎస్ ఎ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ చేతులు మీదుగా నియామక పత్రం అందజేశారు. గాజువాక ఆర్టిసి డిపో వద్ద గల ప్రతిభ స్కూల్ ప్రిన్సిపల్ గా తోనంగి వెంకటరమణి జీవీఎంసీ 58వ వార్డ్ ఎదురువాని పాలెం లో నివాసం ఉంటున్నారు. కొన్నేళ్లుగా ములగాడ హౌసింగ్ కాలనీ వద్ద నున్న ప్రతిభ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తు జిల్లాలో పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారు. ఆమె వైకాపాలో మహిళ విభాగంలో పలు పదవులను చేపట్టి మంచి గుర్తింపు పొందారు. ఆమె నియామకం పట్ల తోటి సిబ్బంది, బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేసారు. తనకు ఈ పదవి రావడం పట్ల ఆనందంగా ఉందని పదవికి తగ్గట్టు కృషి చేస్తానని అన్నారు. తనకు అభినందనలు తెలిపిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములని ముఖ్యంగా తనకు ఈ నియామకానికి కృషి చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలి



**గాజువాక,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :**

గ్రంథాలయాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ములగాడ మండల విద్యాధికారి డి.వి. త్రినాధరావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభిస్తూ - వేసవి సెలవుల్లో విద్యార్థులు అనేక నైపుణ్యాలను అలవర్చుకోవడం పైన, పుస్తకాలను చదవడం పైన దృష్టి పెట్టాలని, అందుకుగాను వేసవి శిక్షణ శిబిరాలకు హాజరుకావాలని అన్నారు. శిబిరంలో ప్రముఖులు చెప్పే విషయాలను అర్థం చేసుకుని, వ్యక్తిత్వ వికాసానికి కృషి చేయాలని అన్నారు. ఈ శిబిరం 40 రోజులపాటు కొనసాగనున్నది తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి,గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ ఉపాధ్యాయులు పి. ఈశ్వరరావు, స్థానిక పాఠకులు సన్యాసిరావు, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంరక్షణ ధ్యేయంగా వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి

### మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా కుట్టు మిషన్ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాత వార్త :**



మహిళ సంరక్షణ ధ్యేయంగా వారికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అనేక సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్దపీట వేస్తుందని దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈరోజు దక్షిణ నియోజవర్గం లో పలు ప్రాంతాల్లో కుట్టు మిషన్ (టైలరింగ్) కేంద్రాలను ఎమ్మెల్యే వంశీ ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలందరికీ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి, వారి ఉపాధి మెరుగుపరచడంలో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. నియోజకవర్గం లో ఏర్పాటు చేసిన కుట్టుమీష కేంద్రాలలో 90 రోజులపాటు శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కుట్టు మిషన్ కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. ఒకప్పుడు మహిళ డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి వారికి స్వయం ఉపాధి కల్పించాలి అని లక్ష్యంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని, ఆ తరువాత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ డ్వాక్రా గ్రూపులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించి మహిళలు స్వయం ఉపాధితో జీవించే విధంగా ఎన్నో కార్యచరణలు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా మహిళ సంఘాల వారికి ఎంతో చేయూతనిస్తుందని, 10 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందించి వారి అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని, మహిళలు సొంతంగా ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఈ కేంద్రం నందు ట్రైనింగ్ తీసుకుంటున్న వారం దరూ వృత్తి నైపుణ్యాన్ని బాగా పెంపొందించుకోవాలని, సొంతంగా ఉపాధి పొందే విధంగా శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, బీసీ సంక్షేమ అధికారులు, ఏపీడీ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు...

## పేదవారికి అందుబాటులో ఉంటూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతే ధ్యేయం

### -నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



**విశాఖపట్నం ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి అభ్యర్థిగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు మేయరుగా ఎంపిక చేసి తనకు కీలక బాధ్యతలను అప్పచెప్పారని నగర మేయర్ గా ఎన్నికైన పీలా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం నగర మేయరుగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశం మందిరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మా తండ్రిగారైన పీల మహాలక్ష్మి నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు పనిచేసేవారని ఆయన ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించిన మేయర్ బాధ్యతలను చిత్త శుద్ధితో నెరవేరుస్తానని, ముఖ్యంగా పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజారోగ్యానికి ప్రాధాన్యతను ఇస్తానని, తక్కువ కాలంలో వచ్చిన ఈ పదవిని దాని విలువలను మరింత పెంచుతానని, ప్రతి ఇంటికి తాగునీరు సకాలం లో అందించేందుకు కృషి చేస్తానన్నారు. నగర అభివృద్ధి విషయం లో ఒక ప్రణాళిక ప్రకారం వెళ్తూ ప్రజల ఇబ్బందులను తెలుసుకుని వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని, పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ విషయం లో అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మహా విశాఖపట్నం నగర పాలక సంస్థకు మేయర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు మరియు విశాఖపట్నం లోక్ సభ సభ్యులు, విశాఖ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కూటమి కార్పొరేటర్లకు కృతజ్ఞతలను తెలియజేశారు. తదుపరి పాత్రకేయుల సమావేశం అనంతరం నగర మేయరు పీలా శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకరు రఘురామ క్రిష్ణం రాజు, మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యనారాయణ ను ప్రభుత్వ అతిధి గృహం లో మర్యాద పూర్వకం గా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు.

## నారీశక్తి పురస్కారం అందుకున్న కూచిపూడి నృత్యకారిణి అపర్ణ

**విశాఖపట్నం - ఏప్రిల్ 28. ప్రభాతవార్త :**



విశాఖపట్నం, జీవీఎంసీ,7వ వార్డు పిలకవానిపాలెంకు చెందిన నాగోతి నర్సింగరావు మనవరాలు,కూచిపూడి నృత్యకారిణి ఎస్.ఎస్.వి' అపర్ణ న్యూఢిల్లీలో ఆదివారం నారీశక్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ మేరకు ఆమె దూస్రా దశక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి మయూరి సుధాచంద్రన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అపర్ణ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 500కు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి, పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. ఇటీవల బెంగుళూరులో సౌత్ ఇండియా ఉమెన్ ఎచీవర్ అవార్డు పొందారు. ఈ సందర్భంగా విశాఖ నగరంలోని 104 ఏరియాలో ఆమె చదివే నేవీ స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు నృత్యకారిణి అపర్ణను అభినందించారు.. ఇదిలా ఉండగా కూచిపూడి నృత్యకారిణి ఎస్ఎస్.వి' అపర్ణ గతంలో అనేక అవార్డులను సొంతం చేసుకున్నారు..లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డు, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సౌత్ ఇండియా ఆర్ట్ అండ్ కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో సైతం తన పేరు నమోదు చేసుకుంది. అలాగే నాట్య కుసుమల ప్రతిభా పురస్కారం, స్వామి వివేకానంద కళా పురస్కా రం, గరుడ కీర్తి పురస్కారం, నృత్య ప్రతిభా పురస్కారం, ఉగాది నృత్య ప్రభా పురస్కారం వంటి అనేక అవార్డులు అందుకుంది. వీటితో పాటు శివనంది, నాట్య కిన్నెర, నాట్య సాదక్, కీర్తి కిరణం, నాట్య కౌముది, భారత కళా తిలక్, నాట్య త్రిపుర, ఇందిరా ప్రియదర్శిని, నాట్య మయూరి, నాట్య కళా మయూ రి, టాలెంట్ ఐకాన్, నాట్య శిరోమణి, శ్రీనాదంగి, నృత్య విపంచి అవార్డులు అందుకుంది. రామ్ చరణ్ ట్రోఫీ, స్పెషల్ జ్యూరీ అవార్డు, మిలాన్-2023, ౦౦2024లలో ప్రతిభ చాటుకుంది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శత జయింతి ఉత్సవాలలో పద్మశ్రీ చిరంజీవి చేతులు మీదుగా ప్రత్యేక సత్కారం అందుకుంది.

## జీవీఎంసీ ఉన్నతాధికారులతో నూతన మేయర్ సమీక్ష.



**విశాఖపట్నం ఏప్రిల్ 28:**

నగర ప్రజలకు కల్పించవలసిన మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మేయర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో జీవీఎంసీ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందించే మౌలిక వసతులపై , నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించవలసిన ప్రజారోగ్యం, వీధిలైట్లు, తాగునీరు మొదలైన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ ప్రజారోగ్యం దిశగా నిత్యం అధికారులు వార్డులలో పర్యటించి పారిశుధ్య మెరుగుకు కృషిచేసి విశాఖ మరింత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ తాగునీటి విభాగపు అధికారులను ఆదేశించారు. జీవీఎంసీలో అనవసరపు అదనపు ఖర్చులను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంచి పాలన ప్రజలకు అందించేందుకు సూచనలు, సలహాలు అందించి సహకరించాలన్నారు. అధికారులు గీతలు, హద్దులు దాటి విధులు నిర్వహించరాదని సూచించారు. జీవీఎంసీ డాష్ బోర్డు, సిటీ ఆపరేషన్స్ సెంటర్ సమాచారం నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు వార్డులలో పర్యటిస్తానని మేయర్ తెలిపారు. ఇంతవరకు టెండర్లు తీసుకొని పనులు చేపట్టలేని వారిపై దృష్టి సారించి పనులు సకాలంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా తాగునీటి విభాగానికి 8 కోట్లు మంజూరు అయ్యాయని వాటితో నీటి ట్యాంకులు, పైపులైన్ల మరమ్మత్తులు, కొత్త బోర్లు ఏర్పాటు, పాత బోర్ల మరమ్మత్తులు చేపడతామని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు కె.శివప్రసాదరాజు మేయర్ కు వివరించారు. వీధిలైట్లు నిర్వహణ లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. జీవీఎంసీ నిధులు వినియోగంలో ప్రత్యేక శ్రద్ధ చేపట్టాలన్నారు. ఇకపై నిత్యం వార్డుల్లో పర్యటిస్తానని మేయర్ అధికారులకు తెలిపారు. చలివేంద్రాలు పటిష్టంగా ,పరిశుభ్రతతో నిర్వహించాలని ప్రధాన ఇంజనీర్ కు మేయరు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, పిడి-యు.సి.డి పి.ఎమ్.సత్యవేణి, డిడిహెచ్ ఎమ్.దామోదరరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఫైనాన్సు అడ్వైజర్ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు, సిటీ ప్లానర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయక వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం 29 ఏప్రిల్ 2025




# త్వరలో విశాఖకు 'గూగుల్'

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

వివరాలు 6లో..



## మేయర్ పీలా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రణవ్‌గోపాల్



**విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

విశాఖ నగర పాలక సంస్థ మేయర్‌గా పదవి బాధ్యతలను చేపట్టిన పీలా శ్రీనివాసరావు ని విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్‌గోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. అనంతరం విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ విఎంఆర్‌డిఏ సహకారం , సమన్వయంతో విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపిస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.

# పీలా శ్రీనివాస రావు.. అనే నేను..





- విశాఖ నగర మేయరుగా పీలా శ్రీనివాసరావు
- బీసీ జనరల్ కోటాలో మేయర్ ఎన్నిక
- కోరం సరిపోవడంతో మేయర్ అభ్యర్థిగా పీలా శ్రీనివాస్ ను ప్రకటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ
- బీజేపీ నుంచి ఎన్ డిఏ అభ్యర్థి గా బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బలపరిచారు.
- మేయర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్
- విశాఖ 7వ మేయర్‌గా, మూడవ జీవీఎంసీ మేయర్ గా..పీలా
- విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్



**విశాఖపట్నం ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల

6లో

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- అర్జీలు పునరావృతం అయితే అధికారులే పూర్తి బాధ్యత వహించాలి.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 252 విజ్ఞప్తులు
- చందనోత్సవంలో సాధారణ భక్తులకు దర్శనాలలో ఎటువంటి ఇబ్బందులు రాకూడదు.
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఏప్రిల్ 28 : ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కారానికి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మహాదూర్, జి వి ఎమ్ సి సిటీ ప్లానింగ్ అధికారి ధనుంజయ రెడ్డి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీదారుని దరఖాస్తు ముగింపు చేసే ముందు జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని,

తరువాయి 6లో..



## నూతన భవనాలకు శంఖుస్థాపన చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**10 నెలల కాలంలో మాకవరపాలెం మండలానికి రూ.10 కోట్ల 70లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులు**



**మాకవరపాలెం, ఏప్రిల్ 28, ప్రభాత వార్త :**

మాకవరపాలెం మండలం భీమ బోయిన పాలెం రూ.168.02 లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతుల భవనాలకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు భీమ బోయిన పాలెం కేజీవీబీ కళాశాల లో సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఏడాది కాలంలో నియోజకవర్గంలో రూ. 97 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాదికి రూ.100 కోట్ల చొప్పున నిధులు లభిస్తే, నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనుమతులు లేకుండానే మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారని, అయితే ఆ కాలేజీని అలా వదిలిపెట్టకుండా కార్పొరేట్ సంస్థలతో చర్చించి పూర్తి చేసే

తరువాయి 6లో..

## సకాలంలో అర్జీలను పరిష్కరించాలి

**పి.జి.ఆర్.ఎస్ కు డివిజన్/ మండల స్థాయి అధికారులు తప్పక హాజరవ్వాలి**

**జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



**నర్సీపట్నం, ఏప్రిల్ 28, ప్రభాత వార్త**

నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించె ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు హాజరుకావాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ వి.వి. రమణ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం డివిజన్ / మండల స్థాయి అధికారులతో పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమానికి డివిజన్ / మండల స్థాయి అధికారులు మాత్రమే హాజరుకావాలని, దిగువస్థాయి సిబ్బందిని

తరువాయి 6లో..

## మేయర్ శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మీ ప్రియాంక



**విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

విశాఖ మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పీలా శ్రీనివాసరావు 6వ వార్డు కార్పరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి లక్ష్మీప్రియాంక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె పీలా శ్రీనివాసరావుకి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పీలా శ్రీనివాసరావు తనకు మద్దతు తెలిపినందుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి,డిప్యూటీ స్పీకర్ సతీమణి రమాదేవి

**ఘనస్వాగతం పలికిన ఆలయ కమిటీ,టిడిపి శ్రేణులు**

**ఘన సత్కారం: మళ్ళీ అలాంటి పాలన రాకూడదు: పద్మావతి**



**పాడేరు,ఏప్రిల్28, ప్రభాతవార్త:**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సి హెచ్ అయ్యన్న పాత్రుడు సతీమణి పద్మావతి,డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు సతీమణి రమాదేవి సోమవారం దర్శించుకున్నారు.వీరికి ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ కమిటీ సభ్యులు,తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు.ఆలయ మర్యాదలతో స్పీకర్ అయ్యన్న పాత్రుడు సతీమణి పద్మావతిని,డిప్యూటీ

తరువాయి 6లో..

# నర్సీపట్నం విద్యాభివృద్ధిలో ముందు ఉంచాలన్నదే ధ్యేయం: స్పీకర్ అయ్యన్న





**మాకవరపాలెం ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

నర్సీపట్నం నియోజకవర్గం విద్యాభివృద్ధిలో ఆదర్శంగా ముందంజలో ఉండాలన్నదే తన ధ్యేయమని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈ మేరకు సోమవారం మాకవరపాలెం మండలం బీమబోయినపాలెం పరిధిలోని కేజీబివి జూనియర్ కళాశాల అదనపు గదుల నూతన భవనాల నిర్మాణానికి స్పీకర్ అయ్యన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ తాను రాజకీయ జీవితం ప్రారంభించిన అప్పటినుంచి నర్సీపట్నం నియోజక వర్గంలో విద్యాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. నర్సీపట్నం నియోజవర్గంలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన అన్ని కళాశాలలో నిర్మాణం చేపట్టడంలో తన పూర్తి స్థాయిలో కృషి చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలల కాలంలో మాకవరపాలెం మండలానికి రూ, 10 కోట్ల 70 లక్షల రూపాయలు అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దీంతో ఇప్పటికే సిసి రోడ్లు, డ్రైనేజీలు దాదాపు పూర్తయినట్లు స్పీకర్ తెలియజేశారు. కస్తూరిబా బాలిక గాంధీ జూనియర్ కళాశాలకు అదనపు గదులు నిర్మాణానికి 1కోటి 68 లక్షల వ్యయంతో శంకుస్థాపన చేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమము ఎంత ముఖ్యమో విద్యార్థులకు అవసరమైన విద్య అందుబాటులో తీసుకురావడం అంతే అవసరం అన్నది తన భావన అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి కాకముందే నర్సీపట్నం నియోజకవర్గం వివిధ అభివృద్ధి పనుల కోసం ఇంతవరకు రూ, 97కోట్ల రూపాయలు మంజూరుచేయడం జరిగింది అన్నారు. నర్సీపట్నం నియోజక వర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు గాను వచ్చే నాలుగేళ్లలో రూ, సంవత్సరానికి 100 కోట్ల చొప్పున నిధులు తీసుకొచ్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. మాకవరపాలెం మండలానికి వివిధ అభివృద్ధి పనుల కొరకు మంజూరు చేసిన రూ,10 కోట్ల 70 లక్షలు రూపాయలతో 31 పంచాయితీల్లో పనులు చేపట్టినట్లు తెలిపారు. అది కాకుండా ప్రతి గ్రామానికి స్మశాన వాటిక అభివృద్ధికి పది లక్షల రూపాయల చొప్పున మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భీమ బోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ పంచాయతీ పరిధిలో అయ్యన్నపాత్రు సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని, మరింత అభివృద్ధికి అయ్యన్నపాత్రుడు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన అయ్యన్నపాత్రుడు భీమ బోయినపాలెం గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ ఏర్పాటుకు రూ,1కోటి 5లక్షలు నిధులతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. మాకవరపాలెం తాళ్లపాలెం ప్రధాన రహదారి నుండి కస్తూరిబా బాలిక పాఠశాల వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో పాటు మెయిన్ రోడ్ లో బస్ స్టాప్ నిర్మించే విధంగా చర్యలు చేపడతామన్నారు. అనకాపల్లి నుంచి వచ్చిపోయే బస్సులు బస్సు సెంటర్ వద్ద ఆగే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అదనప భవనాలు నిర్మాణం విషయంలో ఇంజనీరింగ్ అధికారులు నాణ్యత పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని అయ్యన్న ఆదేశించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు బీబీపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ కేజీబీవీ పాఠశాల చైర్మన్ కేతిరెడ్డి సరోజినీ పాఠశాల ప్రత్యేక అధికారి త్రివేణి, మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీష నర్సీపట్నం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాజన్న సూర్యచంద్ర, మండల టిడిపి నాయకులు వబ్బాలరెడ్డి గోవింద మాకవరపాలెం మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయిలకు పదేళ్ళ కఠిన కారాగార శిక్ష

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



గంజాయి కేసులో ముద్దాయిలకు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా చోడవరం న్యాయ స్థానం విధించినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. 2015 డిసెంబర్ 28న జి.కొత్తపల్లి ఔట్ స్కర్ట్స్, చీడికాడ పోలీస్ స్టేషన్ పరిధి పోలీసు సిబ్బంది, ఎస్సై ఎ.కోటేశ్వరరావు నేతృత్వంలో, గంజాయి అక్రమ రవాణా పాల్పడుతున్న నిందితులను తనిఖీ చేసి వారి వద్ద 100 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వెంటనే కేసు నమోదు చేసి, సక్రమ దర్యాప్తు చేపట్టి అభియోగపత్రం న్యాయస్థానంలో దాఖలు చేశారని తెలిపారు. చోడవరం 9వ అదనపు సెషన్స్ జడ్జి కె.రత్నా కుమార్ ముద్దాయిలకు ప్రతి ఒక్కరికి 10 సంవత్సరాల కఠిన కారాగార శి క్షరూ.1,00,000/ జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారని, జరిమానా చెల్లించని పక్షంలో 6 నెలల సాధారణ జైలు శిక్ష కూడా విధించారని తెలిపారు.

## రాంకో సిమెంట్ కంపెనీ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**కసింకోట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



మండలంలోని తాళ్లపాలెంలో గల రాంకో సిమెంట్ కంపెనీ ఆక్రమణలపై గొబ్బూరు కు చెందిన బుద్ధ వెంకటరమణ అనే వ్యక్తి సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సిమెంట్ కంపెనీ వారు కంపెనీకి ఆనుకొని ఉన్న కిత్తయ్య చెరువు, గౌరమ్మ చెరువు, మామిడి వాక గడ్డ కాలువలను ఆక్రమించుకొని, వంతెనలు, సర్వీస్ రోడ్లు నిర్మించుకొని రాంకో సిమెంట్ కంపెనీ వారు అనుభవిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై కసంకోట రెవెన్యూ అధికారులు వారికి పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన రెవెన్యూ వారు పట్టించుకోలేదని ఆరోపించారు. ఫిర్యాదు చేయగా చేయగా ప్రియమైన అధికారులు ఒకసారి సర్వే చేశారని కానీ సర్వే రిపోర్టు మాత్రం రెవెన్యూ అధికారులు ఇప్పటికీ ఇవ్వలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాంకో సిమెంట్ వారు ఆక్రమించుకున్న చెరువుల ద్వారా ఆయకట్ట భూములకు నీరు వెళ్లలేదని, దీని ద్వారా రైతులకు నష్టం కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. పైగా రాంకో సిమెంట్ ద్వారా కాలుష్యం వచ్చి పంటలపై ప్రభావం చూపుతుందని, పంటలు పంటలను లేదని ఫిర్యాదుదారుడు బుద్ధ వెంకటరమణ ఆరోపించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని రాంకో సిమెంట్ వారు ఆక్రమించిన వాటిని తిరిగి ప్రభుత్వంకు అప్పగించాలని జిల్లా కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## అర్జీలను త్వరితగతిన పరిష్కరించి సంతృప్త శాతం పెరిగేందుకు కృషిచేయాలి

### - జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణరావు

**అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) లో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణరావు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బులక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఏపీఐఐసీ మనోరమ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన వినతులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ఎడల దరఖాస్తుదారునికి అందుకుగల కారణాలను వివరించాలని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల అర్జీలను ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.ఆర్.ఆర్.సి. ఎస్.వి.ఎస్.సుబ్బులక్ష్మి నేరుగా వారి వద్దకు వెళ్లి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదికకు 30 ఫిర్యాదులు

**అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 30 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ వివాదాలు తదితర అంశాలు ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ఈ వేదికలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా హాజరై, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాలని సూచించారు. "ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఎస్.బి ఇన్స్పెక్టర్ టి.లక్ష్మీ, ఎస్సై డి.వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## సకాలంలో ఆర్జీలను పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

**నర్సీపట్నం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త**



నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాపిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. సోమవారం నర్సీపట్నం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు. విజయకృష్ణన్, జాయింట్ కలెక్టరు ఎం. జాహ్నవి. నర్సీపట్నం ఆర్డీవో వివి.రమణ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 257 అర్జీలు వచ్చాయి. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం డివిజన్, మండల స్థాయి అధికారులతో పెండింగు ఆర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. వచ్చిన ప్రతి కార్డ్‌ని సంబంధిత శాఖ అధికారి అర్జీల స్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఎస్ఎన్. మూర్తి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వీరజ్యోతి, ఎంపీడీఓ ఉషశ్రీ తహసీల్దార్ రామారావు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## ప్రజలు నవ్వుతున్నారు.. ఇప్పటికైనా భ్రమలు వీడండి : "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలతో చేస్తున్న కార్యకర్తలను చూసి ప్రజలు నవ్వుతున్నారని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నక్కపల్లి మండలం లో వైకాపా నాయకులు ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలతో చేస్తున్న హడావిడి హాస్యాస్పదంగా ఉందన్నారు. మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రైతుల కష్టాలను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టి కి తీసుకెళ్లి సరైన సమయంలో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, పొలాల్లోకి వెళ్లాలంటే విషసర్పాలు బారిన పడుతున్నామని, తక్షణమే ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరిన మేరకు దాన్ని దృష్టిలో పెట్టుకుని హోం మంత్రి అనిత ఆదేశాలతో 5 మెగా వాట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేస్తే తామే ఆ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించామని చెప్పుకొని దానికి శంకుస్థాపన చేశామని, వైసీపీ నాయకులు ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నాయకులు చేసిన పాలనకు ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా జ్ఞానోదయం కలగలేదని ఎద్దేవా చేశారు. నక్కపల్లి మండలంలో ఏ అభివృద్ధి జరిగినా హోం మంత్రి వంగలపూడి అనిత హయాంలోనే జరిగిందన్న సంగతి ప్రజలకు తెలుసుఅన్నారు . అధికారంలోకి వచ్చి 9 నెలలు కావస్తున్న ఇప్పుడు ట్రాన్స్ఫార్మర్ మేం తెచ్చామని చెప్పి పాలాభిషేకాలు చేయడం ప్రజలు నవ్వుతున్నారని అన్నారు. ఒకవేళ వైకాపా నాయకులు తెచ్చినట్లయితే ఈ తొమ్మిది నెలల పాటు ఆ ట్రాన్స్ఫార్మర్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. రాష్ట్ర హోం మంత్రి ఆదేశాల మేరకు తెచ్చిన ట్రాన్స్ఫార్మర్ పనిచేస్తుందా లేదా అనేది విద్యుత్ అధికారులు ట్రైలే సరే తప్ప ప్రారంభించలేదని, ఇది తెలుసుకోవాలని వెంకటేష్ అన్నారు. మా మంత్రి రైతుల కోసం చేసిన ఈ గొప్ప కార్యక్రమాన్ని కూటమి నాయకులుగా ప్రారంభించామని చెప్పారు. అభివృద్ధి విషయంలో సలహాలు ఇవ్వండి తప్ప కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం మంచి పద్ధతి కాదని అన్నారు. 30 పడుకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసింది, తాసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించింది అప్పటి ఎమ్మెల్యేగా ఉన్న వంగలపూడి అనిత వల్లనే సాధ్యమైందని వెంకటేష్ అన్నారు. ఐదేళ్ల కాలంలో పాయకరావుపేట నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేశారో.. కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో ఎటువంటి అభివృద్ధి చేస్తుందో.. ప్రజలందరూ గమనిస్తున్నారని ,ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేకపోయారని వెంకటేష్ అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం లో అభివృద్ధి అంటే అనితమ్మ అనే మార్కు తీసుకురావడానికి పనిచేస్తున్నామని వెంకటేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, మండల పార్టీ నాయకులు వెలగ శ్రీనివారావు,గోసల చిన తాతారావు, కొరిమి సూర్యనారాయణ,రమణబాబు, చిరంజీవి,తాతబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.



## వరి పంటలను పరిశీలించిన ఢిల్లీ బృందం

**కసింకోట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

మండలంలోని జోగారావుపేట గ్రామంలో సోమవారం వరి పంటలపై పరిశోధన చేయడానికి సస్టైనబుల్ అండ్ ఎఫార్డ్బిల్ వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర సింగ్ మరియు టీం సభ్యులు వరి, ఇతర పంటలను పరిశీలించారు. వరి పంట నుండి వచ్చిన వ్యర్థాలతో అందరం తయారు చేయవచ్చని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం. స్వప్న పాల్గొన్నారు

## రిపోర్టర్లు మని వ్యక్తిని బెదిరించిన కేసులో నలుగురిని అదుపులోకి: సీఐ ధనుంజయ రావు

**ఎలమంచిలి ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సోమవారం సిఐ ధనుంజయరావు పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ ధనుంజయరావు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం లైన్ కొత్తూరు సమీపంలో ప్రెస్ రిపోర్టర్ల మని బెదిరించి వ్యక్తి నుంచి సెల్ఫోన్ పట్టుకుపోయిన నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం మల్లవరం గ్రామానికి చెందిన కొలపర్తి అప్పలనాయుడు వాహనంపై కోలు వ్యర్థాలను తీసుకెళుతున్నారు. ఈ వాహనం లైన్ కొత్తూరు వద్ద కారులో వచ్చి నలుగురు వ్యక్తులు అడ్డగించారు. తాము ప్రెస్ రిపోర్టర్లు మని బెదిరించి 15వేల రూపాయలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోవడంతో అతని సెల్ ఫోన్ తీసుకుని వెళ్ళిపోయినట్లు బాధితులు అప్పలనాయుడు ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించగా విశాఖపట్నం చెందిన నలుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకొని సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని విచారించగా మీరు ట్రూత్ న్యూస్ ఎలక్ట్రానిక్ మీడియా విశాఖప ట్నం నుంచి చెందిన రిపోర్టర్లు మని తెలిపారని వీరికి సంబంధించిన యాజమాన్యంతో పూర్తి విషయాలు తెలుసుకుంటామని తెలిపారు. మీరు ప్రయాణిస్తున్న వాహనానికి ప్రెస్ సంబంధించిన స్టిక్కర్లను అంటించుకుని , నలుగురు రిపోర్టర్లు ప్రయాణిస్తున్న వాహనానికి పోలీస్ సైరన్ కూడా ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు. వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని కూడా అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. ఏదైనా అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం ఉన్నచో సదురు ప్రభుత్వ అధికారులకు విషయం తెలపాలని అంతేగాని ఇలా వ్యవహరించడం చట్టరీత్య నేరమని అన్నారు. తదుపరి కేసు విచారణ పూర్తి చేసిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## ఉగ్రదాడిపై కొవ్వొత్తులతో పాత్రికేయులు నిరసన..

**ఎలమంచిలి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**




జమ్మూకాశ్మీర్ లోని ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారిని పొట్టను పెట్టుకున్న ఉగ్రవాదులను భారత్ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాత్రి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా యూనియన్ పిలుపుమేరకు ఎలమంచిలి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలుగులో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, ఎంపీపీ బోదుపు గోవింద్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు పోలిశెట్టి శ్రీమాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, గుప్త, ఎర్రయ్య దొర, తెలుగుదేశం నాయకులు కరణం రవికుమార్, ఆడారి రమణబాబు, ఆడారి ఆదిమూర్తి,ఎలమంచిలి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆడారి గంగాధర్, సీనియర్ పాత్రికేయులు సుబ్బరాజు, సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు, దుబాసి రమణ, ఆర్ టీవీ సంతోష్, నాయుడు నాని తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంప్.

**రోలుగుంట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**




అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలో తేదీ 28/4/2025 న రోలుగుంట శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ కార్యక్రమం( సమ్మర్ క్యాంప్) ప్రారంభించబడింది .ఈ కార్యక్రమం 28/4/2025 నుంచి 6/6/2025 వరకు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతుంది . ఆసక్తికర విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చు. ఈరోజు అనగా 28/4/2025 న 8 మంది విద్యార్థులు నీతి కథలు చదవటం అయినది . ఈ కార్యక్రమం చివరి రోజున (6/6/2025) వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వబడునని గ్రంథాలయ శాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు.

## ముగిసిన ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులు

**అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**



స్థానిక రాజీవ్ గాంధీ ఆర్.ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో గత నెలరోజులుగా జరుగుతున్న ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతులు ఈరోజుతో ముగిశాయి అని ప్రిన్సిపల్ డాక్టర్. బి.ఉమా శంకర్ తెలిపారు. 206 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారికి ఉచిత శిక్షణతో పాటు, స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా పంపిణీ చేశామని తెలియచేసారు. పాలిసెట్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయుటలో భాగంగా మాక్ టెస్ట్ నిర్వహించి అందులో అత్యధిక మార్కులు సాధించి మొదటి మూడు ర్యాంకులలో నిలిచిన పి. గౌతం, ఒమ్మి కవిత ఎం. భవానీ శంకర్లకు బహుమతులను జనరల్ సెక్షన్ విభాగాధిపతి ఎస్. గణేష్, ఫిజిక్స్ సీనియర్ లెక్చరర్ వీరేంద్ర, కెమిస్ట్రీ లెక్చరర్ మదీనా, మ్యాథ్స్ లెక్చరర్ సురేష్ చేతుల మీదుగా అందించామని తెలియచేసారు. విద్యార్థులకి పాలిసెట్ పరీక్ష కొరకు విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ విభాగాధిపతి రమణ కుమార్, ఇంగ్లీష్ సీనియర్ లెక్చరర్ జగన్మోహిని మరియు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఆ కుటుంబ సభ్యులకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని దేవవరం గ్రామంలో ఎలమంచిలి అప్పలరాజు అనే వ్యక్తి వెన్ను నొప్పి ఆపరేషన్ చేసుకోవడంతో అందుకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సహకారం అందించడంతో 60 వేల రూపాయలు మంజూరు అయింది. అంజూరైన ఈ చెక్కును కుటుంబ సభ్యులకి అందజేశారు. ఆయనతోపాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, టిడిపి నాయకులు కొరిమి సూర్య గణేష్ లు ఉన్నారు.

## ఉగ్రవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి.!

### - రమణయ్యపేటలో ఉపాధి కూలీలు నిరసన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉగ్రవాదం నశించాలి ప్రపంచశాంతి వర్ధిల్లాలంటూ మండలం లోని రమణయ్య పేట గ్రామంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో తిరుపతిరాజు చెరువు వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంఘీభావం తెలిపారు. సంఘ నాయకులు సకల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతీయ పర్యాటకులపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,అందుకు తీవ్ర పరిణామాలు కూడా ఉగ్రవాదులు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి ఉగ్రవాదం నశించాలి అనే నినాదాలు చేస్తూ ధాడుల్ని ఖండిస్తూ పాక్ పై చర్య తీసుకునే ఏ నిర్ణయానికైనా మా మద్దతు ఒక సగటు భారతీయులుగా, మానవతావాదిగా ఉంటుందని తెలుపుతూ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్పీ కాపారపు దుర్గారావు,చిన్ని సన్యాసిరావు, బాలం బాబులు, కర్రి లోవరాజు, కర్రి లచ్చారావు, ఉపాధి హామీ పథకం మహిళా కూలీలు పాల్గొన్నారు.

## వైకాపానేత లోడగల చంద్రరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే "కంబాల"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావును మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు సోమవారం పరామర్శించారు. కొద్దిరోజుల క్రితం చంద్రరావు గుండెకి సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు సీనియర్ పార్టీ నాయకులు, పాయకరావుపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, ఎంపీటీసీ దేవుళ్ళు కురందాసు, నానాజీ పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఇళ్లల్లోకి వచ్చిన మురుగునీరు.. కన్నీరు పెట్టిన కాలనీవాసులు.!

నక్కపల్లి, ప్రభాతవార్త





మండలంలోని డొంకాడ గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఒక్కసారిగా మురుగు కాలువలు పొంగి నివాసం ఉంటున్న ఇళ్లల్లోకి ఆ మురుగునీరు రావడంతో ఎస్సీ కాలనీవాసులు ఆందోళన గురయ్యారు. డ్రైనేజీలు సక్రమంగా లేకపోవడం వలన ఈ పరిస్థితి మాకు వచ్చిందంటూ కాలనీవాసులు కన్నీరు పెట్టారు. అధికారులు స్పందించి తక్షణమే స్పందించి కాలువలను శుభ్రం చేయాలని మరో సారి ఇటువంటి పరిస్థితి రాకుండా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు కోరారు.

## అపస్మార స్థితిలో ఉపాధి కూలీ మృతి

మాకవరపాలెం ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ ఉప్పాక మరిడియ్య (32) మృతి చెందినట్లు ఏపీవో దాడి కాశి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులకు అందించిన సమాచారం మేరకు ఈనెల 26వ తేదీ శనివారం స్థానిక బాకిడి చెరువులో ఉపాధి పనుల నిమిత్తం మరిడియ్య పనులు చేస్తుండగా అపస్మారస్థితికిలో పడిపోయినట్లు తెలిపారు. సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏపీవో తెలిపారు. సంఘటనస్థలా బూరుగుపాలెం స్థానిక నాయకులు కేతిరెడ్డి చిరంజీవి వివరాలు తెలియజేస్తూ ఏప్రిల్26 శనివారం తోటి ఉపాధి కూలీలతో కలిసి పనులు చేస్తున్న సమయంలో ఉప్పాక మరిడియ్య ఒక్కసారిగా కుప్పకూలి అపస్మారస్థితికి చేరుకున్నట్లు తెలిపారు. వెంటనే స్థానిక పీహెచ్సీ లో చూపించి వారి సలహా మేరకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. ఇప్పటికే పరిస్థితి విషమంగా ఉండడంతో ఏరియా ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు విశాఖ కేజీహెచ్ కు తరలించి నట్టు చిరంజీవి తెలిపారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు ఉప్పాక మరిడియ్య బూరుగుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్నట్లు చిరంజీవి తెలిపారు. ఆకస్మిక మృతితో బూరుగుపాలెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అప్పటివరకు తోటి కూలీలతో హుషారుగా పనిచేస్తూ ఒక్కసారిగా కుప్పకూలడమే కాకుండా, మృత్యువాత పడడం పట్ల తోటి కూలీలు జీర్ణించుకోలేకపోతున్నారు.

# క్వారీ, క్రషర్ యూనిట్లను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ

అనకాపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలోని, మార్టూరు గ్రామ పంచాయతీ పరిధిలోని క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయనతో పాటు అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్సై జి.రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్లలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి క్వారీ మరియు క్రషర్ యూనిట్ వద్ద హెచ్చరిక బోర్డులు (సేఫ్టీ బోర్డులు) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతీ క్వారీ, స్టోన్ క్రషర్ యూనిట్ల దగ్గర అక్కడకి వెళ్లగానే అది ఎవరిదో అందరికీ తెలిసేలా సరిహద్దులు నిర్ణయిస్తూ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మైన్స్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులుతో జాయింట్‌గా ఇన్స్పెక్షన్ చేసి నియమ నిబంధనలు పాటించని వారి మీద, భద్రత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు



జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన యూనిట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం అనివార్యమని ఎస్పీ చెప్పారు.

# పరిమిషన్ లేని మెడికల్ కళాశాల నిర్మాణం ఎలా?: అయ్యన్న

మాకవరపాలెం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన మెడికల్ కళాశాలను పరిస్థితిపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అసహనం వ్యక్తపరిచారు. ఈ మేరకు మాకవరపాలెంలో కేజీబీవీ జూనియర్ కళాశాల అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆయన సందర్భంగా జరిగిన సభలో మాట్లాడారు. మాకవరపాలెంలో నిర్మాణం చేపట్టిన మెడికల్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి



అనుమతి లేదని, రైతుల నుంచి 56 ఎకరాల భూములు ఎందుకు సేకరించలో సమాధానం చెప్పాలన్నారు. మెడికల్ కళాశాల నిమిత్తం 56 ఎకరాల భూమిని సేకరించి రైతులకు 12 కోట్లు చెల్లించాలని, మరో రెండు కోట్లు వెచ్చించి భవనాలకు పునాదులు నిర్మించారన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణంపై తాను జిల్లా కలెక్టర్ తో చర్చించానని, యాజమాన్యానికి ముందు కొన్ని వారి ద్వారా తదుపరి చర్యలు చేపట్టాలని ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. తాను ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించానని కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేపడతారు అంటూ నిలదీసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను చెబుతున్నప్పుడు ఎవరు నమ్మలేదని ఇప్పుడు మెడికల్ కళాశాల పరిస్థితి ఏమిటని అయ్యన్న ప్రశ్నించారు. పయనీర్ కంపెనీ యాజమాన్యం దిగి రావాలంటే ప్రజలు ప్రతిఘటించాలి పయనీర్ కంపెనీ (అన్ రాక్) అయ్యన్న విరుచుకుపడ్డారు. పరిమితకు మించి అధిక బరువు వాహనాలు తిరగడం వలన నర్సీపట్నంతాళ్లపాలెం రోడ్డు పూర్తిస్థాయిలో శిధిలమవుతుందని అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తపరిచారు. పైనీర్ కంపెనీ (అన్ రాక్) ఇష్టానుసారంగా నిబంధన విరుద్ధంగా వ్యవహరిస్తున్నప్పటికీ మండల నాయకులు ప్రజలు ప్రశ్నించేందుకు ముందుకు రాకపోవడం అట్ల అయ్యన్న అసహనం వ్యక్తపరిచారు. ఇటీవల భారీ వాహనాలతో ముడిసరిగా తరలిస్తున్న ట్రాన్స్పోర్ట్ వాహనాలను మూడు రోజులపాటు నిలిపివేసిన సెట్టిపాలెం టీటీ పాలెం సర్పంచులను అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా అభినందించారు. శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాముడునాయుడు భీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ తమ ప్రజల మద్దతుతో ట్రాన్స్పోర్ట్ ను మూడు రోజులపాటు అడ్డుకొని వారు దిగివచ్చే వరకు ఆందోళన చేపట్టిన సర్పంచులను అయ్యన్న ఈ సందర్భంగా కొనియాడారు. పయనీర్ కంపెనీ యాజమాన్యంపై ప్రశ్నించేందుకు మండల నాయకులు ఎందుకో వెనుకంజి వేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. కంపెనీ ఆధారాలను అడ్డుకోవాలంటే అవసరమైతే నెలరోజులపాటు కంపెనీ కార్యకర్తలను నిలువుదల చేయాలని పిలుపునిచ్చారు. మాకొర పాలెం మండల నాయకులు ప్రజలు కంపెనీపై పోరాటం చేస్తే తాను ముందు వరుసలో ఉంటానని అయ్యన్న ప్రకటించారు. కంపెనీ నిర్మాణం ముందు నిర్వాసిత రైతులతో జరిగిన ఒప్పందం ప్రకారం రైతులకు న్యాయం చేయలేదని అంతకుముందు మండల టిడిపి అధ్యక్షులు ఆర్ పై పాతలు అయిన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తీవ్ర స్థాయిలో స్పందించిన స్పీకర్ అయ్యన్న కంపెనీ ఆగడాలపై నిరసన వ్యక్తపరిచి పనులు అడ్డగిస్తే తప్ప యాజమాన్యం దిగిరాదన్నారు. దీనిపై ఎప్పటికైనా నిర్వాసిత ప్రాంత రైతులు మండల ప్రజలు కంపెనీ కార్యకలాపాలు జరక్కుండా చూడాలని నాయకులకు దశా దిశ నిర్దేశం చేశారు.

# వేసవిలో నీటి ఎద్దులు లేకుండా చర్యలు చేపట్టండి: ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు

చోడవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే సూచించారు. సోమవారం చోడవరం పట్టణ పరిధిలో గల ఎంపీటీసీ కొట్టాపు రూపా దేవి చిన్న సెగ్మెంట్లో గలకోటవీధి, గండి కాలనీ, శివాలయం వీధిలో మంజూరైన నాలుగు చేతి బోర్లు నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి బోర్లు కానీ, రక్షిత మంచినీటి పథకాలు గాని మరమ్మతులు లేకుండా చూడాలని వేసవి నేపథ్యంలో ముందు జాగ్రత్తగా చర్యలు అధికారులును ఆదేశించారు. అలాగే కొత్తగా ముంజరైన బోర్లు కూడా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, ఎండిఓ ఆంజనేయులు, సర్పంచ్ బండి నూకాలమ్మ, పంచాయతీ ఈవో నారాయణ రావు, తెలుగుదేశం నాయకులు గునురూ మల్లునాయుడు, గునురూ పెదబాబు, సకురు కోటేశ్వరరావు, దేవరపల్లి వెంకట అప్పారావు, మచ్చీరాజు,



గండి మూర్తి, ఎంపీటీసీ చిన్న, నాయుడు పప్పు శ్రీను, వార్డు మెంబర్ సంతోష్, వార్డు మెంబర్ శేషు దివ్య, శివాలయం ఛైర్మన్ గునూరు సురేష్, గర్ల్స్ హైస్కూల్ ఛైర్మన్ గుమ్మల సత్తిబాబు, ఎస్సీ సెల్ సెల్ అధ్యక్షులు మల్లిబాబు, పార్థు రాజు, బొబ్బిలి ఈశ్వరరావు, గండి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తల సంబరాలు





నక్కపల్లి, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ బ్యాంక్ ఛైర్మన్ పదవి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోన తాతారావుకి కట్టబెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన జనసేన కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్త నాయకత్వంలో కోన తాతరావుకు పదవి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ జనసేన పార్టీ కార్యాలయంలో మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్ ,గొర్ల శ్రీను,సతీష్,రమణ,నాని, ఎలమంచిలి చంద్రరావు, సూర్య పాటుపలూరు నాయకులు ఉన్నారు.

## పహల్గాం ఉగ్రదాడుల దాడులకు నిరసనగా ర్యాలీ

నర్సీపట్నం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:





జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రవాదులు దాడిలో అసువులు బాసిన పర్యాటకుల కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇస్తూ భారత సైనికులకు సంఘీభావం గా దేశ సమైక్యత, సమగ్రత వర్ధిల్లాలని నర్సీపట్నం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో లయన్స్, నవ్యలయన్స్, రోటరీ, వాసవీ క్లబ్లు, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, పీఆర్టీయూ, ఏపీటీఎఫ్, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు ఐఎంఎ, ప్రభుత్వ పింఛనుదారుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, నింజాస్ అకాడమీ విద్యార్థులు, సిటీ క్లబ్ సభ్యులు జాతీయ జెండాలు చేతపట్టుకొని ఉత్సాహంగా పాల్గన్నారు. భారత మాతాకీ జై.. దేశ సమైక్యత వర్ధిల్లాలని, ఉగ్రవాద చర్యలు నిశించాలని నినాదాలు చేశారు.

## పలువురు వైకాపా నాయకులను పరామర్శించిన "కంబాల జోగులు"

నక్కపల్లి, ప్రభాతవార్త






రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన గొర్ల గోవిందు (ఎల్ఐసి) లను మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు సోమవారం పరామర్శించారు. ఆయనతో పాటు అనారోగ్యానికి గురై ఇంటి వద్ద చికిత్స పొందుతున్న మండలంలోని గొడిచర్ల సర్పంచ్ భర్త అల్లు రమణ లను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, ఎంపీటీసీ గొర్ల గోవిందు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు నల్లల సుబ్బయ్య తాత, ఎంపిటిసి నెట్ల గోవిందు, దేవుళ్ళు తదితరులు ఉన్నారు.

## గూడుపమ్మకు ప్రత్యేక పూజలు

- పండ్లుపుష్పాలతో ప్రత్యేక అలంకరణ అమ్మవారికి సింహ హారతి

నక్కపల్లి, ప్రభాతవార్త





మండలంలోని రేబాక శ్రీ గూడుపమ్మ తల్లి క్షేత్రం లో వైశాఖ మాసం తొలి రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ గర్భగుడి లో పలు రకాల పండ్లు,పుష్పాలతో ఉపమాక దుర్గా భవానీ పీఠం తరపున చేసిన అలంకరణ విశేషం గా ఆకట్టుకుంది.నవదుర్గ సహిత అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులతో కూడిన గూడుపమ్మ తల్లి కి శ్రీ సూక్తం, దుర్గా సూక్తం తో పూజలు నిర్వహించారు. అనేకమంది భక్తులు పండ్లు, పుష్పాలతో ఆలయ ప్రదక్షిణ చేశారు.అమ్మవారికి సింహ హారతి ఇచ్చారు.భక్తులకు తీర్థప్రసాదాలు, మహిళలకు జాకెట్లు పంపిణీ చేశారు.ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

## రోడ్డు ఆక్రమణల తొలగింపునకు ఆర్అండ్‌బి చర్యలు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణల తొలగింపునకు సోమవారం సర్వే పెట్టారు. మండల సర్వేయర్ ఏ యస్ వి యన్ మూర్తి ఈ తొలగింపు విషయమై చేపట్టిన సర్వే వివరాలను తెలియజేశారు. వైయస్సార్ విగ్రహం వద్ద నుండి సబ్ స్టేషన్ వరకు ఇరువైపుల రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖల పరిధి ఎంత వరకు ఉన్నదనే అంశాన్ని ముందుగా పరిశీలించారు. ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకుని ఇరువైపుల కొలతలు వేసి మార్కింగ్ ఇచ్చిన అనంతరం ఆక్రమణదారులకు నోటీసులిచ్చి తొలగింపు చర్యలు చేపట్టనున్నట్లు గ్రామ కార్యదర్శి రామలక్ష్మి తెలిపారు. కూటమి ప్రభుత్వం రాకతో గ్రామాలలో అభివృద్ధి శరవేగంగా నడుస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఇరువైపుల కాలువల నిర్మాణానికి ఆక్రమణలు అడ్డుగా నిలిచాయి. ఈ అంశాన్ని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత దృష్టికి స్థానిక టిడిపి నాయకుడు ప్రత్తిపాటి సత్యన్నారాయణ తీసుకు వెళ్ళగా హోంమంత్రి ఆదేశాల మేరకు టిడిపి మండలశాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం నేతృత్వంలో గ్రామాల అభివృద్ధి శరవేగంగా జరుగుతుంది. ఈ నేపథ్యంలో కొరుప్రోలు గ్రామంలో ఆక్రమణల అడ్డంకి తొలగింపుకు భీజం పడింది. ఈ సర్వే లో ఆర్ అండ్ బి ఏ ఈ పి. జ్ఞానేశ్వరరావు, వీఆర్వో యమ్. మురళీకృష్ణ, గ్రామ నాయకుడు ప్రత్తిపాటి పెదసత్తిబాబు లు ఉన్నారు .

## టెన్త్‌లో ఉత్తమ విద్యార్థులకు అభినందనలు

చోడవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చోడవరం మండలంలో గల 14 జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన 16 మంది విద్యార్థి, విద్యార్థులను సోమవారం మండల విద్యాశాఖాదికారి కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాది కారులు బి. పడాలదాస్, కె. సింహాచలం మండల విద్యాశాధికారి కార్యాలయ సిబ్బంది అభినందన సభ ఏర్పాటు చేసి విధ్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు మాట్లాడుతూ ఈ సంవత్సరం సాధించిన ఫలితాలు పై సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులు పట్టుదతో ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించారని,పిల్లల విజయాలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు.ఈ విజయాన్ని సాధించిన ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, నిరంతరం చదువులో నూతన నైపుణ్యాలను అభ్యసిస్తూ ,వ్యక్తిత్వ వికాసాన్ని సాధిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.సాదారణ విద్యార్థులు చే సాధించిన అసాధారణ ఫలితాలు గా పేర్కొంటూ, ఈ విద్యార్థులను ముందుండి ఇంత మంచి మార్కులు సాధించడానికి కారణం అయిన ఉపాధ్యాయుల కృషి ని అభినందించుట జరిగింది.ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, రవిశంకర్,శిరీషా, నాగలక్ష్మీ, కె.వి.యమ్.నాయుడు, సరోజిని, భూలక్ష్మి, చంద్రిక, సత్యనారాయణ, రమేష్ పాల్గొన్నారు.



## రోడ్లు, నీటి సౌకర్యం కల్పించాలంటూ డోలి మోతల ద్వారా నిరసన

నర్సీపట్నం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:



తమ గ్రామాలకు రోడ్లు, నీటి సౌకర్యం కల్పించడంతో పాటు గిరిజన భూములకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద డోలి మోతల ద్వారా ఆదివాసీ గిరిజనులు ఆందోళన చేపట్టారు. ముందుగా అబీద్ సెంటర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు మాట్లాడుతూ గొలుగొండ మండలం డొంకాడ గ్రామానికి రోడ్డు నిర్మాణంను తక్షణమే ప్రారంభించాలన్నారు. 2023లో కోటి 60 లక్షలతో కరక నుండి డొంకాడ వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేశారని, అయితే నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. డొంకాడ గ్రామంలో 14 మంది చిన్న పిల్లలు జిల్లేడుపూడి గ్రామానికి రాను పోను ఆరు కిలో మీటర్లు కొండ దారిలో నడిచి వెళ్లాల్సి పరిస్థితి ఉందన్నారు. అదే విధంగా రావికమతం, మాడుగుల, రోలుగుంట మండల పరిధిలోని నీలిబంద, జీలుగువలోవ, పశువులబంద పివిజిట గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. జీలుగులోవ, పశువులబంద గ్రామాలకు మంచినీటిని సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా గిరిజన గ్రామాలైన పిత్రుగెడ్డ, జాజులబంద, పెదగరువు గిరిజనులు జీలుగకల్లును రవాణా చేస్తే అక్రమంగా కేసులు నమోదు చేశారని, తక్షణమే ఆ కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గెమ్మెలి వాసు, కొండా తాంబిలి, వెంకట్రావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.రాజు, ఆదివాసీ గిరిజన మహిళలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కోచింగ్ విద్యార్థులతో సీఐ రామకృష్ణ ముఖాముఖి.!

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని పిఆర్‌టియు ఆధ్వర్యంలో పెదగుమ్మలూరులో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ లద్దు రామకృష్ణ సోమవారం సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పి ఆర్ టి యు ఎస్. రాయవరం మండల శాఖ ఉపాధ్యాయులు సెలవుల్లో కూడా వారి సమయాన్ని విద్యార్థుల కోసం వెచ్చించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు సహకరించడం ఎంతో అభినందనీయమని, ఇటువంటి ఉచిత కోచింగ్ సెంటర్ వల్ల ఎంతో మంది నిరుపేద విద్యార్థుల యొక్క భవిష్యత్తు బాగుపడుతుందని అన్నారు. సమాజ హితం కోసం పనిచేసే వారు గౌరవించబడతారని గాంధీజీ సూచించిన మాటను పి ఆర్ టి యు దృష్టిలో పెట్టుకొని ముందడుగు వేసినందుకు మరింత గౌరవం దక్కుతుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు చెడువ్యసనాలకు



బానిసలుగా కాకుండా, సెల్ఫోన్ వాడకాన్ని తగ్గించి ఆరోగ్యం, క్రమశిక్షణ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భద్రరావు, సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శేఖర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు లోవవరాజు ఉన్నారు .

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు
## గ్రామీణ క్రీడాకారులు ఆదర్శ అధినేత "సీతారామరాజు"

నక్కపల్లి, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతంలో రాణిస్తున్న క్రీడాకారులు మట్టిలో మాణిక్యం లాంటి వారిని ఆదర్శ విద్యాసంస్థల అధినేత నల్లపురాజు సీతారామరాజు అన్నారు ఎస్. రాయవరం మండలం కొత్త రేవు పోలవరం గ్రామంలో వేసవి క్రీడా పోటీలను ప్రారంభించారు ఈ క్రీడాకారులు అందరికీ వేసవి క్రీడా పోటీలు నిర్వహించడానికి ముందు కొచ్చిన మాజీ సర్పంచ్ చోడిపల్లి బంగారి అభినందించారు. సుమారు1,50,000 రూపాయలు సొంత ఆర్థిక నిధులతో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. మొదటి బహుమతి 30,000, ద్వితీయ బహుమతి 20,000 క్రీడాకారులు అందరికీ జెర్సీలు క్రీడలు జరుగుతున్న సమయంలో క్రీడాకారులందరికి ఆహార పానీయాలు అంతేకాకుండా ప్రతిభ గల క్రీడాకారులు అందరికీ ప్రోత్సాహక బహుమతులు నగదు రూపంలో ఇస్తానని తెలియజేశారు. ఈ క్రీడా పోటీలను ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షులు నల్లపరాజు సీతారామరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు మాట్లాడుతూ క్రీడల్లో పట్ల గ్రామీణ ప్రాంత యువకులను చొడిపల్లి బంగారి ప్రోత్సహించడం శుభపరిణామని, తన సొంత ఆర్థిక నిధులతో బంగారి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో చెప్పుకోదగ్గ విషయమని అతని సేవలను కొనియాడారు. యువకులంతా క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. క్రికెట్ పోటీల్లో పాల్గొనడానికి, తిలకించడానికి భారీ సంఖ్యలో యువకులు హాజరయ్యారు.

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన నాగాలాండ్ బృందం

గొలుగొండ ఏప్రిల్ 28 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ ట్రాకర్ నమోదులో మండలంలో నాలుగు అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఎంపిక చేశారని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీ గౌరీ అన్నారు. ఈ కేంద్రాలను పరిశీలించేందుకు నాగాలాండ్ రాష్ట్రం నుండి అంగన్వాడి సిడిపిఓ ఎమినో ఏనతన్, సూపర్వైజర్ హెకానీ ఏస్తుమీ బృందంగా మండలానికి విచ్చేసారని తెలిపారు. వీరు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన నాలుగు అంగన్వాడీ కేంద్రాలు జోగంపేట 1,2, ఏఎల్ పురం 6, అమ్మపేట, పప్పు శెట్టిపాలెం అంగన్వాడి కేంద్రాలను సందర్శించి యాప్ లో పొందుపరిచిన వివరాలకు అనుగుణంగా కేంద్రాల్లో సర్వీసులు అందుతున్నాయి లేనిది పరిశీలించారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పోషణ ట్రాకర్ కేంద్రాల నుండి పిల్లల బరువు, ఎదుగుదల అందిస్తున్న పౌష్టికాహారం వివరాలు నమోదులో ఈ కేంద్రాలు సక్రమమైన పనితీరుగా నమోదు అయ్యాయి అన్నారు. ఈ ఐదు కేంద్రాలను పరిశీలించి ట్రాకర్ లో పొందుపరిచిన వివరాలు కేంద్రాల్లో ఉన్న పిల్లల వివరాలు సరి చూసి సక్రమంగా ఉన్నది లేనిది నిర్ధారించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తారని అన్నారు. ఈ నాలుగు గ్రామపంచాయతీలకు ప్రోత్సాహంగా లక్ష రూపాయలు చొప్పున అందిస్తుందని తెలిపారు. ఈ నిధులతో కేంద్రాల అభివృద్ధితోపాటు సిబ్బందికి నగదు బహుమతి కూడా ఉంటుందని సిడిపిఓ వివరాలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీసత్య, లక్ష్మీతో పాటు బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర సర్వే

### యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణల తొలగింపు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



పాడేరు,ఏప్రిల్28,ప్రభాతవార్త

ప్రభుత్వ భూములు దురాక్రమణలపై సమగ్రమైన సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారుల పైనే ఉందన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్సు హాలులో ప్రభుత్వ భూముల ఆక్రమణనల తొలగింపుకు ఏర్పాటు చేసిన హైలెవెల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. భూముల ఆక్రమణల తొలగింపుకు కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామ సర్వేయర్, విఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా గ్రామాల్లో బంజరు భూములు, గ్రామ కంఠం ప్రభుత్వ భూమి ఆక్రమణలపై సర్వే చేసి నివేదించాలని చెప్పారు. సర్వేలో రెవెన్యూ, సర్వే అధికారులు కీలకపాత్ర పోషించాలన్నారు. ఆక్రమణ నలకు పాల్పడిన వ్యక్తులకు నోటీస్‌లు జారీ చేసి వారం గడిచిన తరువాత అనధికార ఆక్రమణలను అధికారు లు తొలగించాలని స్పష్టం చేసారు. చిన్న వాళ్లైనా పెద్దవాళ్లైనా, చిన్న ఇల్లు లేదా పెద్ద ఇల్లైనా ప్రభుత్వ భూమి ల్లో అనధికారకంగా నిర్మిస్తే తొలగించాలని సూచించారు. రెవెన్యూ అధికారులు, పోలీసుఅధికారులు, పంచా యతీ అధికారులు సంయుక్తంగా యుద్ధ ప్రాతిపదికన ఆక్రమణనల తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. రహదారులు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ (పంచాయతీ) నీటి పారుదల శాఖల భూముల ఆక్రమణలను గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామ కంఠం భూముల్లో అధికారకంగా, అనధికారంగా ఎవరు ఉంటున్నారో గుర్తించాలని స్పష్టం చేసారు. రహదారులు భవనాల భూములను గుర్తించి డీమార్కు చేయలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి బి.లవ రాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, సర్వే సహాయ సంచాలకులు కె.దేవేంద్రుడు డి ఎస్పీ షేక్ షహాబాజ్ అహమ్మద్, రహదారులు భవనాలశాఖ ఇఇ బాల సుందరబాబు, ఎస్ఎంఐఇ ఆర్.రాజేశ్వరరావు, డి.ఇ.ఆర్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్ద వేట పండుగ

### థింసా విద్యలతో మారు మోగిన సోవ్వ పంచాయతీ



డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలోని సోవ్వ పంచాయతీ గిరిజన గ్రామాల్లో ఆది, సోమవారాలల్లో పెద్ద వేట పండుగను ఎంతో బంగారంగా వైభవంగా గిరిజనులు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన గ్రామాల్లో మహిళలు, పురుషులు, చిన్నారులు కలసి థింసా నృత్యాలను వేసుకున్నారు. ఒడిస్సా ప్రాంతం నుంచి ఒడియా నాటికలను ప్రదర్శించారు. దీంతో పంచాయతీలో పెద్ద వేట పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

## మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుల కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యేలు



రాజవొమ్మంగి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ సోదరుడు, పార్టీ నాయకులు సింగిరెడ్డి రవి తండ్రి అయిన బాబ్జి ఇటీవల అనారోగ్యం తో మరణించారు. సోమవారం జడ్డంగిలో వారి నివాసానికి వెళ్లి ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, జుర్రా జాన్ బాబు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, సవిరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, నాగులపల్లి కుశరాజు, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి వీరబాబు, మంతెన ముసలయ్య, గొంతిరెడ్డి సత్యనారాయణ, తుమ్మల వెంకట్రావు, అనుపోజు రాజా, పిచ్చుక ప్రసాద్, కొప్పిశెట్టి దుర్గబాబు, చినబోయిన కృష్ణ పాల్గొన్నారు.

## ప్రమాదంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చరూ..

రాజవొమ్మంగి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండలంలో గల గడుఓకుర్తి పంచాయితీ బోనంగి పాలెం గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంబాలు ప్రమాదంగా మారాయని గిరిజనులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు. గతంలో ఐరన్ విద్యుత్ స్తంబాలను మార్పు చేసి సిమెంట్ స్తంబాలను వేశారు. గ్రామంలో ఒక స్తంభం ఇళ్లపై ఒరిగిపోయింది. ఇదే గ్రామం మీదుగా గొబ్బిలమడుగు గ్రామానికి పొలాలు, అటవీ మార్గం ద్వారా విద్యుత్ లైన్‌లో రెండు విద్యుత్ ఐరన్ స్తంబాలు పొలాల్లోకి ఉన్నాయి, ఒక స్తంభం రంధ్రాలు ఏర్పడి ప్రమాద భరితంగా మారాయి. ప్రమాదాలు ఏర్పడకుండా ముందుగా స్తంబాలను మార్పు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. విద్యుత్ స్తంబాలు పరిస్థితిని అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఈవిషయంపై రాజవొమ్మంగి విద్యుత్ ఇన్ ఛార్జి ఏ.ఇ, కె. అబ్బాయిదొరను ప్రభాతవార్త వివరణ కోరగా సమస్యను ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు.



## ఆదివాసి ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి

### 30న పాడేరు ఐటీడీఏ వద్ద ధర్నా -2వ తేదీ నుండి నిర్వధిక బంద్‌ను విజయవంతం చేయండి



పాడేరు,ఏప్రిల్28, ప్రభాతవార్త

ఆదివాసి ప్రాంతంలో ప్రత్యేక స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ ఆదివాసి ప్రాంతంలో 100- 100% ఉద్యోగాల ఆదివాసులకు ఇవ్వాలని పాడేరు గిరిజన ఉద్యోగుల భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ కన్వీనర్ దన్నేటి పలాసి శంకర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో కో- కన్వీనర్ పాత్రుడు రాధ మాట్లాడుతూ ఆదివాసులకు మెగా డీఎస్సీ తీవ్ర అన్యాయం చేసిందని, సీఎం నారా చంద్రబాబునాయుడు అరకు ఎన్నికల్లో భాగంగా తక్షణమే నిలబెట్టుకోవాలని ఆదివాసి ప్రాంతంలో తక్షణమే స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ 30 తేదీన పాడేరు ఐటీడీఏ ధర్నా నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని, అదేవిధంగా స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ సాధనకై మే 2 తేదీ నుండి నిరవదిక బంద్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిల్లో రాజారావు, రొబ్బ ప్రశాంత్ కుమార్, మొండిపల్లి చిరంజీవి, వంతాల నాగేశ్వరరావు, కర్జ వై కుమార్, కూడ రాధాకృష్ణ, కొర్ర చిన్నారి, సోమేలి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన క్రియాశీల సభ్యత్వ కార్డులు రెడీ..!

### మండలనేతలకు కిట్లు అందించిన నియోజకవర్గ ఇన్చార్జ్ గంగులయ్య



కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం పొందిన కార్యకర్తలకు సభ్యత్వ గుర్తింపుకార్డులు రెడీ అయ్యాయి. ఈ మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వంపూరి గంగులయ్య చేతుల మీదుగా సోమవారం మండల జనసేన నేతలు క్రియాశీల సభ్యత గుర్తింపు కార్డుల కిట్లు పాడేరులో అందుకున్నారు. ఈ క్రియాశీల సభ్యత్వం చేయించుకున్న జనసైనికులకు ఈ రెండు మూడు రోజుల్లో సమావేశం నిర్వహించి సభ్యత్వ కార్డులు అందించనున్నట్లు మండల జనసైనికులు తెలిపారు. లేదా క్రియశీలసభ్యత్వం చేసిన క్రియశీల వాలంటరీ చేత ప్రతి ఒక్క జనసైకుడికి అందజేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడెం లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు సాగిన బుజ్జబాబు, మండల కార్యదర్శి గూడెపు శేషబాబు, వైస్ ప్రెసిడెంట్ పొట్టిక రాంప్రసాద్, మండల ఆర్గనైజర్ పీటా సుధీర్, గూడెం మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## పది ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఎల్.రజిని



పాడేరు,ఏప్రిల్28,ప్రభాతవార్త:

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గురుకుల పాఠశాలలో 10వ తరగతి తప్పిన విద్యార్థులకు ఈ నెల 28వ తేదీ నుండి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజిని సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఐటీడీఏ పరిధిలోని 11 మండలాల్లో ప్రతి మండలంలోని బాలికలకు, బాలురకు ప్రత్యేకంగా ఆశ్రమం పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు అందిస్తున్నామని చెప్పారు. ఒక్కొక్క సబ్జెక్టుకు సబ్జెక్టు టీచర్లను, తెలుగు, ఇంగ్లీష్, హిందీ ఉపాధ్యాయులను నియమించి ప్రత్యేక బోధన అంది స్తున్నామని ఆమె చెప్పారు. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని డీ డీ సూచించారు. నూరు శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు మే 19 నుండి సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. సప్లమెంటరీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రజని సూచించారు.

## మోద కిరణ్ మణికంఠ అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ మోదకొండమ్మ ఉత్సవ విగ్రహం వితరణ

పాడేరు,ఏప్రిల్28, ప్రభాతవార్త





పాడేరు మండలం సంగోడి గ్రామంలో వెలసిన సిద్ధి సంగమేశ్వర స్వామి ఆలయానికి శ్రీ మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని వితరణగా బహుకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహనికి ప్రత్యేక పూజలు చేసి మేల తాళాలతో గ్రామం లో ఊరేగిస్తూ సిద్ధి సంగమేశ్వర ఆల యం వరకూ తీసుకు వచ్చి పంచలోహక విగ్రహాన్ని ఆలయ నిర్వాహ కులకు అందజేశారు. ఈ ఉత్సవ విగ్రహానికి ప్రధాన అర్చకులు సాయి ప్రశాంత్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ 6 అమ్మవారి పంచలోహ విగ్రహాలను ప్రధాన దేవాలయాలకు మరియు గ్రామంలో ఉన్న దేవాలయాలకు అందజేయడం చాలా సంతోషకరం అన్నారు. ఈ సందర్భంగా అన్నదానం ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ గతంలో అమర్నాథ్ యాత్రలో ఆధ్యాత్మికంగా మార్గంలో నడుస్తున్న భక్తులను చూసి తనకు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని అనిపించిందని శ్రీనివాస్ కుమార్ అన్నారు. దానికి గాను మా మిత్రుల సహకారంతో పూర్వ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మోదకొండమ్మ తల్లి ఆలయంలో ప్రసాదం మరియు అన్నదానం నిర్వహించడం జరిగిందని అన్నారు. గత కొన్ని రోజులుగా పంచలోహపు విగ్రహాలను దేవాలయాలకు ఇవ్వడం మరియు పాఠశాలల్లో సరస్వతీ విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని అన్నారు. ఈ విధంగా ఆధ్యాత్మిక మార్గంలో నడవడం వల్ల ఎంతో ఆనందం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాడేరు గిరి కైలాస క్షేత్రం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి ఆలయ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు, పీసా కమిటీ గుడివాడఉపాధ్యక్షులు బోనంకి రమణ దంపతులు, చిన్ని, ముకుంద, తమర్భ ప్రసాద నాయుడు, పెన్ రెడ్డి దేవుడు, అత్తిలి మోహన్, సురేష్, శివరాత్రి హరీష్ కుమార్,ఉప్పల వెంకటరత్నం, రామకృష్ణ మాస్టర్, బ్రహ్మకుమారిస్ ఓం శాంతి ప్రతినిధులు, సంగోడి గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.




## ఆయుష్మాన్ భారత్ నిబంధనలతో ఉద్యోగ భద్రత..!

### వైద్యాధికారికి మెమోరాండం అందజేసిన ఎంఎల్‌హెచ్‌పిలు

కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ ఎంఎల్ హెచ్‌పిలు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రమైన రాజేంద్ర పాలెం పిహెచ్సిలో వైద్యాధికారికి పలువురు ఎంఎల్‌హెచ్‌పిలు తమ డిమాండ్లతో కూడిన వినతిని అందించారు. అలాగే ఎన్‌హెచ్ఎం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ చేయాలని, పని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని, ఈపీఎఫ్ఓ పునరుద్ధరిం చాలని, బకాయిలను వెంటనే చెల్లించి, క్రమబద్ధీకరించాలని, నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని, ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్ఓ లను మినహాయింపు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ, ఇంక్రిమెంట్, బదిలీలు, ఎక్స్గ్రేషియా ఇతరత్రా సెలవులు మొదలగునవి అమలు చేయాలని తమ మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులు జాప్యంతో ఆగిపోయిన రహదారులు

రాజవొమ్మంగి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త




గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో ఉపాధిహామీ నిధులు జాప్యం వల్ల మండలంలో రహదారి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాజవొమ్మంగి నుండి వయ్యాడ గ్రామం మీదుగా బొరుగుపల్లి గ్రామానికి 6కి.మీ బి.టి రహదారి నిర్మాణానికి రూ.2.5 కోట్లు, ఆర్.అండ్ బి రోడ్డు నుండి డి. మల్లవరం గ్రామానికి, 1.500 కి.మీ రూ.1.5 కోట్లు, లబ్బర్తి నుండి కింద్ర కాలనీ మీదుగా ముంజవరప్పాడు గ్రామానికి రూ.4కి.మీ, బి.టి రహదారి నిర్మాణానికి రూ.3.50 కోట్లు, లోదొడ్డి నుండి పాకవెల్తి గ్రామానికి 2.5కి.మీ రూ.1.కోటి నిధులతో బి.టి రహదారి పనులు ఎక్కడకక్కడ నిలిచిపోయాయి. జడ్డంగి నుండి చిన్నయ్యపాలెం మీదుగా సింగంపల్లి గ్రామానికి 6.50 కి.మీ, బి.టి, సీసీ రహదారికి రూ.2.50 కోట్లు పనులకు కాంట్రాక్టర్ రూ.70 లక్షలు పని చేయగా బిల్లులు అవ్వక పనులు నిలుపుదల చేసినట్లు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ డి.ఇ గౌతమి అన్నారు. నిధులు విడుదల అవ్వక పనులు మొదలు పెట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని డి.ఇ అన్నారు.దోనెలపాలెం నుండి గొబ్బిలమడుగు గ్రామం మధ్యలో 1.5కి.మీ సీసీ రోడ్డు 1.50 కోట్లు వ్యయంతో పూర్తి అయ్యిందని అన్నారు. రాజవొమ్మంగి నుండి అప్పలరాజుపేట 2.కి. మీ బి.టి రహదారి మధ్యలో సీసీ రోడ్డు మాత్రమే వేయాల్సి ఉందన్నారు.

## దేశీయ విత్తనాల వారసత్వ సంపదను కాపాడుకోవాలి

### ఆదిమ విత్తన సంపత్తిని కాపాడుకుందాం -భవిష్యత్తు తరాలకు ఆస్తి మన విత్తన సంపత్తి : డాక్టర్ డివిజి శంకర్రావు చైర్మన్ ఆంధ్రప్రదేశ్

చింతపల్లి ఏప్రిల్ 28, ప్రభాతవార్త

దేశీయ విత్తనాల వారసత్వ సంపదను కాపాడుకోవాలి అని ఆంధ్రప్రదేశ్ ఎస్ టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు కోరారు. సిఫా, వాసన్, ఆర్ ఆర్ ఎ ఎన్ సంస్థల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా లోని చింతపల్లి మండలంలోని లమ్మసింగిలో అంతర్జాతీయ ఆదిమ విత్తనాలు పండుగ సోమవారం నిర్వహించిన అనంతరం ఆయన అయిదు వందల విత్తనాలతో సిఫా నిర్వహించిన ప్రదర్శనను తిలకించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆదిమ విత్తన సంపత్తిని కాపాడుకుందామన్నారు. భవిష్యత్తు తరాలకు ఆస్తిగా మన విత్తన సంపత్తి మనమే కాపాడుకోవాలి అని కోరారు. పంచాయతీ పరిధిలో 12 గ్రామాలను భారత దేశీయ విత్తనాల గ్రామాలుగా (ఇండియన్ ఇండీ జీనియస్ సీడ్ విలేజెస్) తీర్చిదిద్దే కార్యక్రమం అభినందనీయం అన్నారు. ఇంతవరకూ రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు, రసాయన కలుపు తీత ముందులు వేయకుండా కాపాడిన స్వచ్ఛమైన భూమిని భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు కృషి చేయవలసిన బాధ్యత మన అందరి మీదా ఉంది అన్నారు. విత్తన గ్రామాలు అభివృద్ధి చేయడానికి, ప్రకృతి ఆధారిత పంటలు పండించే విషయంలో తాను పూర్తి స్థాయిలో సహకరిస్తానన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రా యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం మొదలైన పదివేల సంవత్సరాలు కిందటి కాలం లోని విత్తనాలు దేశంలోని అన్ని మారుమూల ప్రాంతాల్లో నుంచి సేకరించి ఇక్కడ గ్రామాల్లో నాటి పెంచడం అభినందనీయం అన్నారు. 500 రకాలకు పైగా విత్తనాలు సేకరించడం, వాటిని తిరిగి పెంచడం, వాటి నుంచి తిరిగి విత్తనాలు ఉత్పత్తి చేయడం వెనుక ప్రతి ఒక్కరి కృషి చాలా గొప్పది అని చెప్పి కొనియాడారు. ప్రధానంగా వరి, చిరు ధాన్యాలు, పప్పు ధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, కందమూలాదులు, పండ్లు జాతి మొక్కలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు తీసుకుని వచ్చి నాటి పెచడం చాలా అభినందించాల్సిన అంశం అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంఆర్వో రవికుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎపి బయోడైవర్సిటీ బోర్డు ప్రాంతీయ సమన్వయకర్త జానకీరావు, నీతీ అయోగ్ ప్రతినిధులు నారాయణ రెడ్డి, చైతన్య రెడ్డి, సిఫా సంస్థ సిఇఒ డాక్టర్ శశిప్రభ. వాసన్ అసోసియేట్ డైరెక్టర్ సన్యాసి రావు, హీఫర్ ఇంటర్నేషనల్ ప్రోజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సునీత, ఆర్ ఆర్ ఎ నెట్వర్క్ ప్రోజెక్ట్ కోఆర్డినేటర్ ఎం లీలావతి, సంజీవని సంస్థ ప్రతినిధి దేవుళ్ళు, గ్రీన్ క్లైమేట్ టీం ప్రతినిధి జెవి రత్నం తదితరులు పాల్గొని మాట్లాడారు. అలాగే ఆంధ్రా, ఒడిస్సా రాష్ట్రాల నుంచి పలువురు ఆదివాసీలు తాము పండించిన విత్తనాలతో పాల్గొన్నారు.



# నిరుపేద వ్యక్తి ప్రాణాలు కాపాడిన టెనెక్టో ప్లస్ ఇంజక్షన్...!

## కూనవరం సిహెచ్సికి గుండె నొప్పితో వచ్చిన వ్యక్తి ప్రాణాలకు రక్షణ -వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



కూనవరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచిన రూ. 40 వేల గుండెకు సంబంధించిన టెనెక్టో ప్లస్ ఇంజక్షన్ ను ప్రజల ముందుకు తీసుకువచ్చింది. ఈ ఇంజక్షన్ వల్ల ఓ వ్యక్తి ప్రాణాలను వైద్యాధికారులు, వైద్య సిబ్బంది కాపాడగలిగారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... వర రామచంద్రాపురం మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన ముత్యాల వెంకట నారాయణ శనివారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో కూనవరం మండలం కోతుల గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు తీసుకు వచ్చారు. ఆసుపత్రికి వచ్చిన సమయంలో ఛాతిలో నొప్పి, ఒళ్లంతా చెమటలు పడుతుండడంతో వైద్యాధికా రులు, వైద్య సిబ్బంది వెంటనే ఆయనకు ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేష్ బాబు, డ్యూటీ వైద్యాధికారి డాక్టర్ సి. తేజలు ముత్యాల వెంకటనారాయణకు గుండె నొప్పిగా నిర్ధారించారు. దీంతో వెంటనే ఆసుపత్రిలో అందుబాటులో ఉంచిన రూ. 40 వేల విలువైన గుండెకు సంబంధించిన టెనె క్టో ప్లస్ ఇంజక్షన్ ఇచ్చారు. ఈ ఇంజక్షన్ ఇవ్వడంతో ఆ వ్యక్తికి ప్రాణాపాయం తప్పిందని డాక్టర్ కె. మహేష్ బాబు తెలిపారు. సరైన సమయానికి కోతుల గుట్ట ఆసుపత్రికి తీసుకు వచ్చిన వెంటనే ఈ ఇంజక్షన్ ఇవ్వడంతో ప్రాణాలు కాపాడా మని తెలిపారు. ప్రస్తుతం ముత్యాల వెంకటనారాయణ ను కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాజమండ్రి కి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. ఎవరికైనా గుండె సంబంధించిన సమస్య ఉన్నట్లయితే ఆలస్యం చేయకుండా కోతులగుట్ట ఆసుపత్రికి తీసుకురావాలని, గుండెకు సంబంధించిన టెనెక్టో ప్లస్ ఇంజక్షన్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తన తండ్రి ప్రాణాలు కాపాడడం పట్ల కుటుంబ సభ్యులు వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సాగాలంటే ప్రయాణం.. తప్పదు శ్రమదానం..!

## గ్రావెల్ రోడ్డు గుంతల పూడ్చుకున్న నిమ్మలగొంది గిరిజనులు



కొయ్యూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

నూతనంగా గ్రామానికి నిర్మించిన గ్రావెల్ రోడ్డు ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మధ్య మధ్యలో కొట్టుకుపోయి గుంతల ఏర్పడి వాహన రాకపోకల కు అర్ధంకి ఏర్పడడంతో నిమ్మలగొంది గ్రామస్తులు సోమవారం శ్రమదానంతో గుంతలు పూడ్చి పెట్టారు. మండలంలోని మర్రివాడ పంచాయతీ, నిమ్మలగొంది గ్రామానికి ఇటీవల రంపుల దరి కొక్కితపాడు నుంచి గ్రావెల్ రోడ్డు నిర్మించిన విషయం విధితమే. అయితే ఇటీవల కురిసిన అకాల వర్షాలకు అక్కడక్కడ రోడ్డు మధ్యలో కొట్టుకుపోవడంతో కనీసం బైకులు కూడా రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడింది. దీనిపై గ్రామస్తులు స్పందించి సోమవారం గుంతలు పూడ్చుకున్నారు.

# ప్రత్యేక డీఎస్సీ ప్రకటించే వరకు ఆందోళన ఆగదు..!

## మే 2న బంద్ -రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు



కొయ్యూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వం దిగివచ్చి ఏజెన్సీకి ప్రత్యేక డిఎస్సి ప్రకటించే వరకు ఆందోళన ఆగదని, మరింత ఉధృతం చేస్తామని ఇందులో భాగంగా మే 2న ఏజెన్సీ బంద్ పిలుపునిచ్చినట్టు అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ గిరిజన సంఘాల నేతలు స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో సమావేశమైన నేతలు ఈ మేరకు తీర్మానించారు. జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలని, లేదా దానికి ప్రత్యామ్నాయ జీవోను తీసుకురావాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు డీఎస్సీలో నామమాత్రపు పోస్టులు కేటాయించడం సబబు కాదన్నారు. రెండు నా బంద్ తర్వాత నిరవధిక సమ్మె చేపట్టి, ఎక్కడికక్కడ ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గిరిజన సంఘాల నేతలు దర్శి సతీష్, బిడిజన అప్పారావు, నర్సి కృష్ణ, నర్సి పాపారావు, ఎస్.సూరి బాబు, ఇరువాడ దేవుడు, మాదల సత్తిబాబు, ఉల్లి సూరిబాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ (షెడ్యూల్డ్ ఏరియా) రెగ్యులేషన్ ఆఫ్ రిజర్వేషన్, అపాయింట్మెంట్ టు టీచర్ పోస్ట్ రెగ్యులేషన్ -నిమిత్తం ఆర్డినెన్స్ లేదా ప్రెసిడెన్సియల్ ఉత్తర్వులు జారీ చేయాలి -జిల్లా డీఎస్సీ నోటిఫికేషన్ నిలుపుదల చేయాలి -మే 2 నుండి రాష్ట్ర మన్యం బంద్‌కు సహకరించాలి -జిల్లా కలెక్టర్‌కి ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ వినతి



పాడేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

2025 ఏప్రిల్ 20న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేసింద ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు పి.అప్పల నరస, కుడుముల కాంతారావు అన్నారు. కాని 5వ షెడ్యూల్డ్ ఏరియాలో 100 శాతం రిజర్వేషన్ అమలుపై స్పష్టత ఇవ్వలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం వల్ల ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 400 పోస్టులకు గాను ఎస్టీలకు కేవలం 24 పోస్టులు మాత్రమే కేటాయించారన్నారు. ఆదివాసీలకు 6శాతం, నాన్ ట్రైబు 94శాతం పోస్టులు కేటాయించడం ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం పునర్ పరిశీలన చేయాలని డిఎస్సీ సాధన కమిటీ విజ్ఞప్తి చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పిస్తున్న జీఓ నెంబర్ 3ను సుప్రీంకోర్టు రద్దు చేయడంపై 18-6-2020న గిరిజన సలహా మండలి (టిఎసి) 111వ సమావేశంలో చర్చించి ఆంధ్రప్రదేశ్ (షెడ్యూల్డ్ ఏరియా) రెగ్యులేషన్ ఆఫ్ రిజర్వేషన్, అపాయింట్మెంట్ టు టీచర్ పోస్ట్ ఇన్ ది ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ 1 ఆఫ్ 21) ఆన్ రూల్ ఆఫ్ రిజర్వేషను తేది. 27-7-2021న 112వ టిఎసి సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం అడ్వొకేట్ జనరల్ ఫైనల్ లీగల్ ఒపినీయన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఫైల్ నెం. ఎస్ డబ్ల్యుఓ 03-14021 (32) / 24/2021 ను పంపడం జరిగింది. 5వ షెడ్యూల్డ్ క్లాజ్ - 2 ప్రకారం టిఏసీ రూపొందించిన రెగ్యులేషన్ 1 ఆఫ్ 21 ఆన్ రూల్ ఆఫ్ రిజర్వేషన్పై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకొనే ప్రక్రియ కొనసాగుతున్నప్పుడు 2025 మెగా డిఎస్సీ నోటిఫికేషన్ జారీచేసి ఏజెన్సీ ప్రాంత గిరిజన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు.. కనీసం టిఏసి అభిప్రాయాన్ని కూడా పరిగణనలో తీసుకోలేదన్నారు. ప్రభుత్వ చర్య వల్ల జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్తో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్రమైన అభద్రత భావం, ఆందోళన కలిగిస్తోంది. ఆదివాసులకు 100% శాతం ఉద్యోగ రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తామని 2024 అరకు ఎన్నికల సభలోనూ, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9న మరియు ఫిబ్రవరి 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ మీడియా ప్రకటన ద్వారా హామీ ఇచ్చారన్నారు.కానీ పునరుద్ధరణకు కనీసం ఎటువంటి చర్యలు నేటికి ఉపక్రమించకపోవడంతో ఆదివాసీ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు భద్రత, రక్షణ, పరిపాలన బాధ్యత గూర్చి స్పష్టంగా పేర్కొనబడినది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే ఏ ఉత్తర్వులైనా 5వ షెడ్యూల్ క్లాజ్ (1)(2) ప్రకారం గవర్నర్, టి.ఏ.సి అనుమతి తప్పకుండా తీసుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తిని తమ ప్రభుత్వం కాపాడాలన్నారు.. తక్షణమే నూరు శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీచేసి ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీల కోసం ప్రత్యేక డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ను ప్రభుత్వ ఏజెంట్గా తమరు వ్యవహరిస్తునందున తమరు పరిశీలించి ఆదివాసీ రిజర్వేషన్, హక్కులు, చట్టాలు రక్షణకై తక్షణమే జిల్లా జనరల్ డిఎస్సీ నోటిఫికేషన్లో ఏజెన్సీ పోస్టులు మినహాయించాలని కోరుతున్నామన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ సభ్యులు పి.అప్పల నరస, కుడుముల కాంతారావు, వల్ల వెంకట రమణ, కే కొటిబాబు,కూడ సుబ్రహ్మణ్యం, కూడ రాధా కృష్ణ, వంతల నాగేశ్వరావు, వంతల దాస్, శెట్టి నాగరాజు, సింహాద్రి, వై.కుమార్, దన్నేటి పలాస శంకర్, పాత్రుడు రాధా, రబ్బ ప్రశాంత్ కుమార్, మొండిపల్లి చిరంజీవి, కోర్ర చిన్నారి, పిట్ట నరేష్, సోమేలి బాలరాజు, భాను, తదితరులు పాల్గొన్నారు.

# హెల్పర్‌పై ట్యాంకర్ డ్రైవర్ కత్తితో దాడి

## -పోలీసుల అదుపులో నిందితుడు



గాజువాక,ఏప్రిల్ 28,ప్రభాతవార్త

ట్యాంకర్ డ్రైవర్ హెల్పర్ పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. మల్కాపురం పోలిస్టేషన్ పరిధి హెచ్పిసిఎల్ బ్లాక్ ఆయిల్ పార్కింగ్ యార్డ్ వద్ద ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. మల్కాపురం సి ఐ విద్యాసాగర్ తెలిపిన వివరాలు ప్రకారం...ఏపీ 31 టి ఎఫ్ 6127 ట్యాంకర్‌కు డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ సోహన్ అనే వ్యక్తి తన వద్ద హెల్పర్‌గా పని చేస్తున్న మొహమ్మద్ ముల్తఫా ఖాన్‌పై మద్యం మత్తులో చాక్‌తో అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. హెల్పేర్ కి తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న మల్కాపురం పోలీసులు వైద్యం నిమిత్తం కే జి హెచ్ కి తరలించారు. ట్యాంక్ డ్రైవర్ ని అదుపులో తీసుకొని విచారించి డ్రైవర్ అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు తెలియ వలసి ఉందని సి ఐ విద్యాసాగర్ తెలిపారు.

# పద్మనాభం మండలంలో పలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన నాగాలాండ్ బృందం

పద్మనాభం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలో కృష్ణాపురం, మద్దిగ్రామం, రేవిడి,రౌతులపాలెం గ్రామాలలో ఉన్న అంగన వాడీకేంద్రాలను సోమవారం నాగాలాండ్ ఐసిడిఎస్ పిఓ ఆర్.చిరోత్సవన్యూసో ,సూపర్ వైజర్ లోచంబినీ భీమిలి ఐసిడి స్ పిఓ ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో సందర్శించారు. అయితే సుపోసిత్ గ్రామాలగా ఎంపికైన కృష్ణాపురం, రేవిడి గ్రామాలలో ఎస్ సి కాలనీలలో ఉన్న అంగనవాడీ కేంద్రాలను ముందుగా సందర్శించి కేంద్రాలు, కార్యకర్తల పనితీరును పరిశీలించారు. పిల్లల బరువులను, ఎత్తులను చూసారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రాలు, కార్యకర్తల పనితీరు సంతృప్తిగా ఉందని అన్నారు.అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన చేసారు. కేంద్రాల వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సూపరవైజర్లు అనిత, రాజ్యలక్ష్మి, కార్యకర్తలు కొండ,సత్యవతి పాల్గొన్నారు




# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

## అప్ హెూల్డ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ జి.డేవిడ్ రాజ్

ఆరిలోవ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త




బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహం నిరోధించడం మనందరి బాధ్యతని అప్ హెూల్డ్ ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్ జి.డేవిడ్ రాజ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం పెదగదలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్షయ తృతీయ, వివాహ సీజన్ దృశ్యా బాల్యవివాహాలను నిరోధించడానికి వివిధ మతాల వివాహాలను నిర్వహించే పూజారులలో అవగాహన ప్రచారాన్ని ప్రారంభించి నట్లు తెలిపారు. పండిట్, మౌల్వి లేదా పాస్టర్, పూజారులు లేకుండా ఏ బాల్య వివాహం జరగదని పరిగణలోకి తీసుకొని బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రచారంతో వారిని అనుసంధానించాలని మేము నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మా సంస్థ అప్ హెూల్డ్ ఆర్గనైజేషన్ 416 జిల్లాల్లో 250 సంస్థలతో కలిసి బాల్య వివాహం నిరోధించడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. బాల్యవివాహానికి అనుమతించినా, ప్రోత్సహించినా, నిర్వహించినా, బాల్య వివాహానికి హాజరైన వారందరూ నిందితులుగా పరిగణించబడతారని, ఈ నేరానికి గాను గరిష్టంగా రెండు ఏళ్ల జైలు, లక్ష రూపాయలు జరిమానా విధించబడతాయని తెలిపారు. సోషల్ వర్కర్స్ చక్రవర్తి, కే.వై.రత్నం పాల్గొన్నారు.

# సమస్యలకు అందుబాటులో ప్రత్యాషా బృందం



ఆరిలోవ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

గత 35 సంవత్సరాలుగా ఆరిలోవ పరిసర ప్రాంతాలతో పాటు కొమ్మాది, వన్ టౌన్ జాలారిపేట, డాబా గార్డెన్స్ ప్రాంతాల్లో మహిళలకు, యువతకు, ట్రాన్స్ జెండర్స్‌కు ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తూ పర్యావరణం కోసం కృషి చేస్తున్నట్లు సిస్టర్ జి.ఇందిరా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆరిలోవలో విలేకరుల సమావేశంలో ప్రత్యాషా బృందం మహిళలు మాట్లాడుతూ ఇందిరా సిస్టర్ మాకు ఎన్నో చట్టాలు నేర్పించి, మహిళలు జిల్లా కోర్టులో పారాలీగల్ వాలంటీర్ శిక్షణ అందించారాని, గృహహింస చట్టం, రైట్ టు ఫుడ్, రైట్ టు ఇన్ఫర్మేషన్ వంటి చట్టాలు నేర్పించి ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో అంగన్వాడీలు మధ్యాహ్న భోజన పథకం వంటివి మోనిటరింగ్ చేయడం,అన్యాయాన్ని ప్రశ్నించడంతోపాటు అన్యాయాలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. 11 మంది సభ్యులతో ప్రత్యక్ష టీమ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎప్పటికప్పుడు వారి సమస్యలు పరిష్కరించడంలో అందుబాటులో ఉంటున్నామన్నారు. 15సం.గా దాదాపు 200 విడిపోయిన కుటుంబాలను కలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యాషా బృందం సభ్యులు పాల్గొన్నారు.

# కెకె రాజుకి శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ శ్రేణులు



విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన కె కె రాజుకి సీతమ్మధారలో గల క్యాంప్ కార్యాలయంలో నగరంలో పలువురు వైసీపీ నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో 55వ వార్డు నుంచి దుప్పలపూడి శ్రీనివాసరావు వై.సిద్ధార్ధరాజు, ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, సొండి సురేష్, బద్రి, లక్ష్మీ కరుణ, జామి దాసు, పోలరాజు రవి, సతీష్, మెఆహన్ 72వ వార్డు ఇంచార్జి వాసు ఇతర వార్డుల నుంచి రాధ, నాగమణి, బన్ను, సాయి, కళింగవైశ్య యూత్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నృత్య దినోత్సవ ముగింపు కార్యక్రమాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త




అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన నృత్యప్రదర్శనలు ఘనంగా ముగిశాయి. విశాఖ ఆర్ట్స్ అండ్ డ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ముగిశాయి. నాత్యగురువు శిష్యులు 300మంది చిన్నారుల పైగా నృత్యప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు విశిష్ట అతిథిగా ఎస్ఎం ఎస్ రౌంటల్ హాస్పిటల్ సీఎండీ డా.శ్రీధర్ బిత్తర్, కూచిపూడి కళాక్షేత్ర జనరల్ సెక్రటరీ ఎంఎస్‌శ్రీనివాస్ తదితరులు హాజరై చిన్నారులకు బహుమతి ప్రదానం చేశారు. ప్రముఖ సీనియర్ కూచిపూడి గురువు నాట్యకళాకారుని టేకు మల్ల శ్యామల సీతారాం స్వామి నాట్య శిరోమణి అవార్డుతో విశాఖ ఆర్ట్ అండ్ డ్యాన్స్ అసోసియేషన్ అవార్డు ప్రదానం చేసి సత్కరించారు. చిన్నారులు సమెఆహనపరిచే నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

# మేయర్ పీలా శ్రీనివాసరావును కలిసిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

ఆరిలోవ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మేయర్‌గా పీలా శ్రీనివాసరావు సోమవారం ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో తూర్పు నియోజకవర్గం 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. వార్డ్‌లో ఉన్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు.

వార్త సబ్‌ఎడిటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. వార్తలో పనిచేయుటక సబ్‌ఎడిటర్లు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 05-05-2025 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూలు ఎదురుగా, దుర్గా గణపతి గుడి వెనుక రోడ్డు, సీతమ్మపేట విశాఖపట్నం, ఫోన్ నెం. 93944 47666

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : కొండపల్లి సింధు



గజపతినగరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మహిళల ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ సతీమణి కొండపల్లి సింధు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉనత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ తరగతులను ఆమె సోమవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ, మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడే విధంగా ప్రభుత్వం మహిళా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, ఇందు కోసం ప్రభుత్వం ఉచిత కుట్టు శిక్షణ, బ్యూటీషియన్, వంటి పలు కోర్సులలో ఉచితంగా శిక్షణ అందిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని అన్నారు ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక ,మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, ఎంపీడీవో బి కళ్యాణి, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రమేష్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ లెంక స్వామి నాయుడు, వైకుంఠం ప్రదీప్ కుమార్, గొర్ల బంగారు నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగా 137 మంది వితంతువులకు ఫింఛన్లు మంజూరు : ఎంపీడీవో

శృంగవరపుకోట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఎస్.కోట మండలంలో 137మంది వితంతువులకు కొత్తగా ఫింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీవో సతీష్ తెలిపారు.2023 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2024 అక్టోబర్ మధ్య కాలంలో వితంతువులైన జీవిత భాగస్వామి ఫింఛన్లను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.ఈమేరకు ప్రభుత్వం ఫింఛన్లపై జీఓ విడుదల చేసిందని ఆయన తెలిపారు.ప్రస్తుతం మండలంలో ఎన్టీఆర్ భరోసా కింద వృద్ధులు,వితంతువులు వికలాంగులకు సంభందించి మొత్తం 10,678వేల ఫింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.కొత్తగా మంజూరైన 137 మంది వితంతువులకు సంభందించి ఫింఛన్లను మే1వ తేదీన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఇచ్చిన ఫింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సతీష్ తెలిపారు.

## ఆటో వాహనాలపై కొరడా ఝళిపించిన ఆర్టీఓ అధికారులు- ఎనిమిది ఆటోలు సీజ్ లక్షా 20వేలు జరిమానా...



శృంగవరపుకోట,ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఎస్.కోట పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సోమవారం ఆర్టీఓ అధికారి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్(ఎఎంవిఐ) ఎం.ఉష ఆటో వాహనాలపై కొరడా ఝళిపించారు.ఆమె నేరుగా ఆటోలను తనిఖీలు చేశారు.మొత్తం 115 ఆటోలను తనిఖీలు చేయగా ఇందులో పరిమితికి మించిన ప్రయాణికులను తరలించడంతో 11ఆటోలకు జరిమానా విధించారు. మొత్తం లక్షా 20వేల రూపాయలు జరిమానా విధించారు. అలాగే సరైన పత్రాలు లేకపోవడంతో మరో 11ఆటోలను సీజ్ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపితే తగు చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లుకు ఆర్టీఓ అధికారి ఉష హెచ్చరించారు.స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కె.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటోల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటరావు,ఆర్ఎస్డీఐ వేణు,ఆర్సీ పురుషోత్తం,డిపో సిబ్బంది పాల్గొని సహకరించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



కొత్తవలస, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

కొత్తవలస మండలం శారదా ఫ్యాక్టరీ సమీపంలో గల బోదల సరస్వతి ఐరన్ సిమెంట్ షాపు ముందు కొత్తవలస టు విజయనగరం వెళ్లే తారు రోడ్డు పక్కన సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి అతనిపై నుండి వెళ్లడం వల్ల సదరు గుత్తి తెలియని వ్యక్తి అక్కడికక్కడే మరణించి చనిపోయినట్లు స్థానిక వీఆర్వో ఇచ్చిన రిపోర్టుపై కొత్తవలస సిహెచ్ షణ్ముఖరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం అయినది గుర్తుతెలియనా మృతదేహం కోసం చుట్టుపక్కల విచారణ చేయగా అతను స్థానికుడు కాదని గ్రామస్తులు తెలియజేసినారు కావున సదరు మరణించిన గుర్తు తెలియని వ్యక్తి కోసం అతను వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలియజేశారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాల్లో గడపాలి



గరివిడి ఏప్రిల్,28 ప్రభాతవార్త

వేసవి శలవుల్లో విద్యార్థులు కొంత సమయాన్ని గ్రంథాలయాల్లో గడిపేందుకు కేటాయించాలని విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు కళ్యాణం పాపారావు సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం జరిగిన సమ్మర్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విజ్ఞాన వికాసానికి, మానసిక ఉల్లాసానికి గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. జూన్ ఆరు వరకు జరిగే సమ్మర్ క్యాంపు లో బుక్ రీడింగ్,క్విజ్,క్రాఫ్ట్ , హాండ్ రైటింగ్,డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్,స్పోకెన్ ఇంగ్లీష్ వంటి విద్యా వ్యాపకాలుంటాయని శాఖాగ్రంథాలయ అధికారి ఎం. ఉషా రాణి అన్నారు. కార్యక్రమంలో తాతిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సత్య శ్రీనివాస్, కొండపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్ పాల్గొని సమ్మర్ క్యాంప్ ప్రాధాన్యత ను వివరించారు.

## చెక్ డ్యామ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

కొమరాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కొమరాడ మండలం బట్టిమనుగువలస గ్రామ సమీపంలో ఉన్న వనకబడి గెడ్డ వాగుపై నిర్మించనున్న చెక్ డ్యామ్ స్థలాన్ని పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్శనలో బోయలబండ ట్యాంక్, కసపల ట్యాంక్, పెద్ద ట్యాంక్ లకు అనుసంధానించే ప్రతిపాదిత చెక్ డ్యామ్‌తో కూడిన క్యాస్కేడ్ లింకేజీ వ్యవస్థపై నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాస్కేడ్ వ్యవస్థ ద్వారా సుమారు 400 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని కలెక్టరుకు అధికారులు వివరించారు. ఆయకట్టు ద్వారా అధిక దిగుబడి, రబీ వచ్చే పంటల సమూనా గురించి స్థానిక రైతులతో కలెక్టర్ చర్చించారు. అలాగే వాణిజ్య పంటల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. మరింత లాభదాయకమైన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో పార్వతీపురం డివిజన్ నీటి పారుదల శాఖ కార్య నిర్వాహక ఇంజినీర్ ఆర్.అప్పల నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, గ్రామ సర్పంచ్ గంగాధర్ నీటి సంఘం అధ్యక్షులు రమేష్ బాబు నీటిపారుదల శాఖ ఏఈ ప్రవీణ్ , రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన పి.భాగ్యశ్రీ

లక్కవరపుకోట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



సోమవారం లక్కవరపుకోట మండలంలోని రంగాపురం గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ విద్యార్థులు ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చగా ఆ విద్యార్థులను ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి సోమవారం ఆమె స్వగృహానికి ఆహ్వానించి అభినందించారు. అలాగే లక్కవరపుకోట మండలం కొట్యాడ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని 592 మార్కులతో జిల్లాలో 2వ స్థానం, నియోజకవర్గ స్థాయిలో 1వ స్థానం సాధించిన సందర్భంగా పి.భాగ్యశ్రీకి ప్రత్యేకంగా అభినందించారు. ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలని ఇప్పుడు మంచి మార్కులు పొందిన విద్యార్థినిల భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అందుకోవడం ఖాయంగా ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల్ని ఇలా ప్రోత్సహించిన ఉపాధ్యాయుల్ని కూడా ఎమ్మెల్యే అభినందించారు. జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ యూ విజయకుమార్ పాత్రో కొట్యాడ ఎచ్ఎం పద్మావతి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## సాలూరు 26 వార్డు ప్రజలపై దోమల దండయాత్ర

సాలూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఉదయం చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం కార్య అలస్యం గా నిర్వహించారు. ముందుగా కొత్త కమిషనర్ డీవీటి కృష్ణారావు పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం ఎజెండాలో ఉన్న కొన్ని అంశాలను ఆమోదించారు. అలాగే ముఖ్యంగా శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండగలో ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని వైస్ చైర్మన్ అప్పలనాయుడు, కౌన్సిలర్ రఘు, మాదిక కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతే కాకుండా 26 వార్డు కౌన్సిలర్ సన్యాసమ్మ మాట్లాడుతూ తన వార్డు ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయని అలాగే కాలువల పూడిక తీయకపోవడంతో దుర్గంధంతో బాధపడుతున్నారని తెలిపారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజీవ్ స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.వైస్ చైర్మన్ దీప్తీ, డీఈ ప్రసాద్, కౌన్సిలర్లు ఈశ్వరరావు,లక్ష్మణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో నీరు-నీడ నిల్

### విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధి సిబ్బంది -పట్టించుకోని ప్రోగ్రాం అధికారి (ఎంపీడీవో) -కనీస సౌకర్యాలు కల్పించాలన్న బాధ్యతను విస్మరించిన ఉపాధి సిబ్బంది



గరుగుబిల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

రోజురోజుకు ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్న నేపథ్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్న బాధ్యతను ఉపాధి హామీ పథకం అధికారులు విస్మరించారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేనప్పటికీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును పర్యవేక్షిస్తున్న మండల ప్రోగ్రాం అధికారి (ఎంపీ డీవో) తో పాటు, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి (ఏపిఓ) తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమ య్యారన్న విమర్శలు వినబడుతున్నాయి. ఇప్పటి కైనా జిల్లా అధికారులు పట్టించు కుని ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించేలా తగు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## డిసిసిబి చైర్మన్‌గా కిమిడి నాగార్జున.. నాగార్జున వర్గంలో ఆనందోత్సవాలు..

చీపురుపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు చీపురుపల్లికి తగిన గుర్తింపునిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు కొనసాగిస్తున్న కిమిడి నాగార్జునకు డిసిసిబి చైర్మన్గా పదవి బాధ్యతలను అప్పజెప్పడం పట్ల చీపురుపల్లి ప్రాంతంలో నాగార్జున వర్గంలో ఆనంద ఉత్సవాలు నెలకొన్నాయి. తెలుగుదేశం పార్టీకి ఎన్నికల ముందు నుండి తన వంతు సేవలను అందజేస్తూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే టికెట్ను ఆశించినప్పటికీ నాగార్జునకు దక్కక పోవడం పట్ల ఆయన వర్గీయులంతా అసంతృప్తి వ్యక్తం చేశారు. అయినప్పటికీ తన కేడర్ను చెక్కుచెదనివ్వకుండా పార్టీ గెలుపు కోసం నిర్విరామముగా ఆయన కృషి చేశారు. ఎన్నికల పర్యటనలో భాగంగా చీపురుపల్లిలో పర్యటించిన చంద్రబాబు నాయుడు కూడా నాగార్జున వెనుక ఉన్న ప్రజా ఆదరణను గుర్తించారు. ఎన్నికల పర్యటనలోనే నాగార్జున భవిష్యత్తుకు తాను భరోసాగా నిలుస్తానని అప్పట్లో నే చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ఆయన వర్గీలంతా కలిసికట్టుగా పనిచేసి స్థానిక శాసనసభ్యులను గెలిపించారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో పలు నామినేటెడ్ పదవులు అన్ని భర్తీ అవుతున్నప్పటికీ కిమిడి నాగార్జునకు నేటి వరకు ఇటువంటి నామినేటెడ్ పదవి దక్కకపోవడం పట్ల ఆయన వర్గాల్లో అసంతృప్తి వ్యక్తం అయింది. తాజాగా శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకారుల సదస్సుకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కిమిడి నాగార్జునకు సముచిత స్థానం కల్పిస్తూ ప్రాధాన్యతనివడంతో నాగార్జున వర్గీలలో సంతృప్తి వ్యక్తం అయింది. తాజాగా జిల్లా కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ అధ్యక్షునిగా పదవిని అందజేయడంతో నాగార్జున వర్గీయులు సంబరాలు చేసుకుంటున్నారు.

## సర్పంచ్ పదవిని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు

దత్తిరాజేరు,ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండల పరిధిలో గల పెదమానాపురం గ్రామ సర్పంచ్‌గా గొటువాడ దాస్ 23న గుండెపోటు తో అకాల మరణించినందున ఉప సర్పంచ్ అయిన గురుబిల్లి ఆదినారాయణ కు సర్పంచిగా జిల్లా పంచాయతీ అధికారి ధ్రువీకరణ పత్రం ఇచ్చి మరుసటి రోజున మళ్ళీ సర్పంచ్ పదవిని నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో వై వి రాజేంద్రప్రసాద్ తెలిపారు ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు అనివార్య కారణాల వల్ల నిలుపుదల చేసామన్నారు.

## పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు

మెరకముడిదాం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండలంలో గరుగు బిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 500 మార్కులు దాటిన ఐదుగురు విద్యార్థులకు సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, ఎంపీటీసీ చిరంజీవి నాయుడు మెరిట్ విద్యార్థులను సత్కరించి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషమని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను అభినందించారు. పాఠశాల నుండి 26 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఎంపీటీసీ చిరంజీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించిన మారిక గ్రామస్తులు



వేపాడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

వేపాడ మండలం మారిక గిరిజన గ్రామంలో అదాని పవర్ ప్లాంట్ ఏర్పాటు నిర్ణయాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని కోరుతూ గిరిజనులు ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించారు. సోమవారం ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో వేపాడ గ్రామీణ బ్యాంకు నుంచి పోలీస్ స్టేషన్ ఎంపీడీవో ఆఫీస్ మీదగా ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ మాటాడుతూ గుజరాత్‌కు చెందిన ఆధాని ప్రైవేట్ కంపెనీకి గిరిజనుల భూము లను అప్పగించే నిర్ణయాన్ని ఖండించారు. మారిక గ్రామాన్ని, భూములను, ఇల్లును, బడిని, గుడిని వదులు కొనే ప్రసక్తే లేదని ప్రాణం అయినా ఇస్తాం కాని గ్రామాన్ని మాత్రం వదిలే ప్రసక్తి లేదన్నారు. మోడీ రాష్ట్రంలో ఉన్న గిరిజనులు నివసిస్తున్న ప్రాంతాలను అతనికి కట్టబెట్టడం సరికాదన్నారు. మోడీ నిర్ణయానికి కూటమి ప్రభుత్వం వత్తాసు పలుకుతూ వారికి గ్రామాన్ని ఖాళీ చేయించేందుకు నోటిఫికేషన్లు ఇవ్వడం గిరిజనుల జీవితాలను హరించడమే అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్, ఏపీ రైసింగ్ జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి అప్పారావు గ్రామ సర్పంచ్ పాటబోయిన పెంటమ్మ,, చలుమూరి శ్యాం, గిరిజన సంఘం నాయకులు గంగులు,రాజబాబు సీఐటీయూ జిల్లా నాయకులు మద్దెల రమణ జలారి వీరారాజు, పాలి సోమేశ్ కుమార్ గెమ్మెల బాబురావు, కిల్లోఆనంద్ రామకృష్ణ గెమ్మెల అప్పలనాయుడు బొబ్బిలి గణేష్ వెంకటరావు, శ్రీను, ఆశు కృష్ణ, అర్జున్ తదితరు పాల్గొన్నారు.

## గ్రామానికి రక్షిత మంచినీటి పథకం కల్పించండి

మక్కువ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండలంలోని మార్కొండ పొట్టి పంచాయతీ పరిధి పెదఘాశిల గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు శనివారం ఆర్డబ్ల్యూఎస్ డీఈ పిఎంకె రెడ్డిని కోరారు. గ్రామస్తుల ఫిర్యాదును పరిష్కరించేందుకు సోమవారం గ్రామంలో త్రాగునీటి సౌకర్యం ఏ విధంగా ఉంది అన్న అంశంపై ఆయన గ్రామాన్ని పరిశీలించారు. మినీ వాటర్ ట్యాంక్‌కు దాతల ద్వారా నీళ్ళు ఏర్పాటు చేశారని దానినే చాలామంది వినియోగించుకోవలసి వస్తుందని గ్రామస్తులు డీఈకి మొరపెట్టుకున్నారు. ఆయన రక్షిత పథకానికి సంబంధించి ఎస్టిమేషన్ తయారు చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జోగారావు నాయుడికి సూచించారు. రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించాల్సిందిగా డి ఇను గ్రామస్తులు కోరారు.

## 1000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం.. ఒక్కరు అరెస్ట్ : సిఐ శ్రీనివాసరావు



కురుపాం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

నవోదయ టులో ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం కురుపాం ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో దాడు నిర్వహించినట్లు ఇందులో వెయ్యి లీటర్ల బెల్లం పూతలను ధ్వంసం చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లే కురుపాం ఎక్సైజ్, రోహిబిషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గేడసింగపురం గ్రామంలో, చినమేరంగి గ్రామంలో రైడు నిర్వహించి 400 లీటర్లు పులేసినా నల్లబెల్లంని ధ్వంసం చేశామని తెలిపారు. అలాగే 20 లీటర్లు నాటు సారాని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గరుగుబిల్లి రాజు, నాటుసారా తయారీ చేసి, నాటుసారా అమే వారికి సరఫరా చేస్తున్నాడు అతనిని అరెస్ట్ చేసి కోర్ట్‌కు రిమాండ్ నిమిత్తం హాజరుపరిచినట్లు తెలిపారు. చినమేరంగి గ్రామంలో 600 లీటర్ల ఎఫ్‌జే వాష్ ధ్వసం చేసి, 10 లీటర్ల ఐడి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. జె రాజశేఖర్ పిఅండ్ ఈ ఎస్ఐ ఆర్ చంద్రకాంత్ పిఅండ్ ఈఎస్ఐ సిబ్బంది పాల్గొన్నట్లు సిఐ పి.శ్రీనివాసరావు తెలిపారు.

## నందిగామలో పర్యటించిన ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు

నెల్లిమర్ల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు సోమవారం నందిగామ నియోజకవర్గంలో ఆ నియోజకవర్గ పరిశీలకుడి హెూదాలో పర్యటించారు. నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. అమరావతిలో మే 2న జరగనున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సభకు ఆ నియోజకవర్గంలో నుంచి జన సమీకరణపై ఆయన సమీక్ష చేశారు. బంగార్రాజుకు నందిగామ నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో పార్టీ క్యాడర్‌తో నిర్వహించిన సమావేశంలో బంగార్రాజు మాట్లాడారు. బంగార్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2, 2025న అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కోసం ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతికి వస్తున్నారని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా నందిగామ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులను కోరారు. నందిగాం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బంగారు రాజును మర్యాదపూర్వకంగా దుశ్శాలువాతో సత్కరించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం : మంత్రి కొండపల్లి

విజయనగరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్రంలోని మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మత్స్యకారుల సేవలో కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. దీనిలో భాగంగానే వేట నిషేధకాలంలో అందజేసే భృతిని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు రెట్టింపుచేసి ఎన్నికల సమయంలో మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రారంభించిన మత్స్యకారుల సేవలో కార్యక్రమం సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 3,796 మంది తీరప్రాంత మత్స్యకారులకు వేటనిషేధ కాల భృతి కింద ఒక్కొక్కరికి రూ.20 వేల వంతున రూ.7.59 కోట్ల మొత్తానికి సంబంధించిన చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శాసనసభ్యులు లోకం నాగమాధవి, పూసపాటి అదితి గజపతి రాజు, ఎం.ఎల్.సి. ఇందుకూరి రఘురాజు, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తదితరులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో 1,29,718 మంది మత్స్యకారులకు వేటవిరామ భృతి కింద రూ.259 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు ప్రతినెలా ఫించన్లు అందిస్తున్నామని చెప్పారు. మత్స్యకారులు చేపలవేట సమయంలో మరణిస్తే రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తున్నామని, వేటకు వెళ్లే మత్స్యకారుల బోట్లకు లీటరుపై రూ.9 సబ్సిడీ ఇస్తున్నట్టు తెలిపారు. విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ మత్స్యకారులకు తెలుగు దేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పైడితల్లి అమ్మవారి పండుగ జరుపుకోవడంలో మత్స్యకారులదే ప్రధానపాత్ర అని పేర్కొన్నారు. వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టుబడి ఉన్నట్టు చెప్పారు.



## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి -మరొకరికి తీవ్ర గాయాలు

గజపతినగరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

స్థానిక 26వ నెంబర్ జాతీయ రహదారి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాల ప్రకారం, అనంతగిరి మండలం రొంపిల్లి పంచాయతీ పరిధిలోని మూలవలస గ్రామానికి చెందిన కోటపర్తి లక్ష్మణరావు (35), విశాఖ జిల్లా మధురవాడకు చెందిన మెరుగు బాలాజీ (25) ఏపీ40బీసీ1650 నెంబర్ గల మోటార్ సైకిల్‌పై మూలవలస గ్రామం నుంచి మధురవాడ వెళ్లేందుకు బయలుదేరారు. గజపతినగరం నాలుగు రోడ్ల జంక్షన్ వద్దకు వచ్చేసరికి, విశాఖపట్నం నుంచి బొగ్గు లోడుతో రాయపూర్ వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టడంతో కోటపర్తి లక్ష్మణరావు అక్కడకక్కడే తుది శ్వాస విడిచాడు. వెనుక కూర్చున్న మెరుగు బాలాజీ రెండు కాళ్లు నుజ్జు నుజ్జు అవడంతో పాటు తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో వెంటనే గజపతినగరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారకుడైన లారీడ్రైవర్ చోటే లాల్ (53) ను పోలీసులు అదుపులోకి తీసుకుని ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దత్తిలో కుక్కలు హల్ చల్

దత్తిరాజేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



మండలంలోని దత్తి గ్రామంలో సోమవారం ఉదయం కుక్కలు ఎనిమిదిమందికి కాటు వేసి బీభత్సం సృష్టించాయి అందులో జె రాజేశ్వరి సిహెచ్ చిన్నమ్మి తాడి బంగారమ్మ పి రమ గెద్ద అప్పలనాయుడు టి సన్యాసప్పుడు ఆర్ రత్నకుమారి. అనే వ్యక్తులకు ఎక్కువ గంటులు పడ్డాయని గ్రామస్తులు తెలిపారు వెంటనే దత్తి రాజేరు ప్రాథమిక.ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్యులు డాక్టర్ సతీష్ కుమార్ 8 మందికి వ్యాక్సిన్ వేసి చికిత్స అందించారు దత్తిలో కుక్కలు హల్ చల్ చేస్తున్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని. ప్రజలు భయాందోళనకు గురవుతున్నామని వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి గ్రామంలోకుక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అభయ హాస్పిటల్ నందు అన్ని అత్యవస సేవలు..

బొబ్బిలి ఏప్రిల్ 28, ప్రభాతవార్త

డాక్టర్ బూరి అనీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పడిన అభయ హాస్పిటల్ నందు ప్రమక గుండె వ్యాధి నిపుణులు వై.మాధవ నాయడు ప్రతి రోజు అందుబాటులో ఉంటారు. అలాగే డాక్టర్ చుక్క సూర్యనారాయణ జనరల్ సర్జరీ, ఎం. రాజేష్ కుమార్ ఎండి జనరల్ మెడిషన్ ప్రతీ రోజు అందుబాటులో ఉంటారు కావున బొబ్బిలి పరిసర ప్రజలు అన్ని రకాల వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆర్థో పెడిక్ విభాగం స్పెషలిష్టు అయిన భూరి అనీల్ కుమార తెలిపారు.



## హుండీ ఆదాయం 3,02,763

చీపురుపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

చీపురుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ ఆదాయం 3 02,7 63 రూపాయలు లభించినట్లు దేవాదాయ శాఖ ఈవో బి శ్రీనివాసరావు సోమవారం నాడు విలేకరులకు తెలిపారు. ఈ ఏడాది మార్చి నెల 5 నుండి ఏప్రిల్ నెల 28 వరకు అమ్మవారి ఆలయంలో ఉండ లెక్కించగా ఈ ఆదాయం లభించినట్లు ఆయన వివరించారు. ఎం.వంశీలక్ష్మీ, కార్య నిర్వహణాధికారి, శ్రీ మన్నార్ రాజగోపాల స్వామి వారి గ్రూపు దేవాలయములు, విజయనగరం వారి సమక్షంలో దేవాలయం వద్ద తెరచి లెక్కించమన్నారు. ఏ మంగ, కానిస్టేబుల్, చీపురుపల్లి, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు పొట్నూరు త్రినాథ్, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ టాపర్‌ను అభినందించిన డిఇఓ



గజపతినగరం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

నియోజవర్గంలో 591 మార్కులతో టెన్త్ టాపర్గా నిలిచిన మండలంలోని జిన్నాం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పైల యశోదను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాణిక్యంనాయుడు అభినందించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టెన్త్ టాపర్స్‌ను మండలాల వారీగా విద్యాశాఖ అధికారి మాణిక్యంనాయుడు సన్మానించినట్లు ఎంఈఓలు ఎస్. విమలమ్మ, బి సాయి చక్రధర్ తెలిపారు. అలాగే పైల యశోద జిల్లాలో అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థుల్లో తృతీయ స్థానంలో నిలిచింది.

## ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో గాలి వడగళ్ల వర్షం



పాచిపెంట ఏప్రిల్ 28, ప్రభాతవార్త

మండలంలో సోమవారం మధ్యాహ్నం సమయంలో ఏజెన్సీ గిరిజన గ్రామాలైన గుంటూరు పంచాయతీ వేటగానవలస నందే వలస కే రంగి తదితర గ్రామాల్లో గాలి వడిగళ్లవర్షం కొరియడం తో వాతావరణం పూర్తిగా చల్లబడింది. వేసవి ఉష్ణోగ్రతలు రెండు నెలలుగా అలాగేపెరగడంతో ప్రజలు ఒక్కరి బిక్కిరి అవుతూ న్న సమయంలో ఈ ఒడిగల్లు వర్షం కొరీడంతో వృద్ధులు చంటి పిల్లలు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే ఈ కురిసిన వర్షం వలన ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూములకు సాగుచేసుటకు ఈ వర్షం వలన పంట భూములకు చదును చేసేందుకు ఎంతో దోహదపడతాయని గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీలో నీటి కుంటలకు అధిక ప్రాధాన్యత

పార్వతీపురం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త



జిల్లాలోని చెరువులు ఆక్రమణకు గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వాటిని పరిరక్షించవలసిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో పలు అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని, కావున రెవిన్యూ, పోలీస్, సర్వే అధికారులు సంయుక్తంగా చెరువులను, వాటి సరిహద్దులను గుర్తించాలని స్పష్టం చేశారు. జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ నిర్మాణం కోసం శంకుస్థాపన



కవిటి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

కవిటి మండలం ఇద్దివానిపాలెం గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ గ్రామ ప్రయాణీకుల సౌకర్యం కోసం బస్టాండ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. బస్టాండ్ నిర్మాణం కొరకు ఎంపీపీ నిధులు నుంచి రూ.5లక్షలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి నర్తు రామారావు, ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, గ్రామ సర్పంచ్ గండుపల్లి హనుమంత్, ఎంపీటీసీ దుద్ది సతీష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా విశ్రాంతి మండపం, బస్టాండ్ ప్రారంభం

కంచిలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ గుండాం గ్రామంలో సాధారణ సంఘ ఎంపీపీ నిధులు రూ.3లక్షలు, 15వ ఆర్థిక సంఘ పంచాయతీ నిధులు రూ.4లక్షలు మొత్తం 7 లక్షల రూపాయల వ్యయయంతో ప్రజా విశ్రాంతి మండపం మరియు ఆర్‌అండ్‌బి రోడ్డుపై ప్రయాణీకుల విశ్రాంతి కోసం బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి చేసుకుని సర్పంచ్ పైల రేఖా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీటీసీ, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మాజీ ఎబి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుర్గాశి ధర్మారావు, జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు తలగాన తిరుపతిరావు, మండల వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి మద్దు వెంకటరావు, కొల్లూరు పంచాయతీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు పైల గణేష్‌రెడ్డి, వార్డు మెంబర్ కాళవ కేశవరావు, పైల మాధవరావు, రంగాల కృష్ణారావు, రంగాల దుర్యోధన తదితర గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రోడ్డు పనులు



కంచిలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణాలు, మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలంతా గుంతలు రోడ్లతో ఇబ్బందులు పడ్డారు. గత 5 సంవత్సరాల కాలంలో రోడ్ల మరమ్మతుల కోసం అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంతో విన్నవించుకున్న పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఎన్ని ప్రమాదాలు సంభవించిన రోడ్డు పనులు మాత్రం చేపట్టలేదు. కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులు చేపట్టడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వాహన చోదకులు రోడ్ల మరమ్మత్తుతో ఎంతో ఆనంద పడుతూ ప్రయాణానికి ఇబ్బంది లేకుండా జరిగింది. అలాగే కంచిలిలో కూడా పాత జాతీయ రహదారిని తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడంతో గ్రామస్తులు, చుట్టుప్రక్కల ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అంటే ప్రజా సమస్యలను పరిష్కరించేదే నిజమైన ప్రభుత్వమని పలువురు పేర్కొంటున్నారు.

## పేదవారికి అన్నం పెట్టేది టీడీపీ మాత్రమే

కోటబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త




మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు స్ఫూర్తితో మండల కేంద్రం కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ 200 రోజులుగా పేదలకు, బాటసారులకు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. అన్న క్యాంటీన్ పునఃప్రారంభించి సోమవారానికి 200 రోజులు పూర్తి చేసుకుంది. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా ఐదు రూపాయలకే పేదవానికి అన్నం అనే కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్న క్యాంటీన్ నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వహణ ప్రతినిధి లాడి శ్రీనివాస్‌కు, ధర్మాన నాగరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జూనియర్ సివిల్ జడ్జ్‌కు ఘనంగా వీడ్కోలు



సీతంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

పాలకొండ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల గజపతినగరం బదిలీపై వెళ్తున్న ఎ.విజయరాజ్‌కుమార్‌కు సీతంపేట క్యాంపు కోర్టులో న్యాయవాదులు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాలకొండ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు హాజరయ్యారు. జూనియర్ సివిల్ జడ్జ్‌కు క్యాంపు కోర్టులో దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.సతీష్‌కుమార్. ఆర్.కుమారస్వామి, ఎస్.కృష్ణారావు, కె.రవి, ఎల్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

సీతంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



సీతంపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 2 మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. వెంపల గూడ, రాజుగాడి గూడ మినీ అంగన్వాడీ కేంద్రాలలో రెండు కార్యకర్త పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిం చారు. దీనిలో భాగంగా వెంపలగూడ కేంద్రానికి ధరఖాస్తు చేసుకున్న ముగ్గురు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాజుగారి గూడ కేంద్రానికి ఒక్క ధరఖాస్తు కూడా రాకపోవడంతో దానికి ఇంటర్వ్యూ నిర్వహించలేదు. ఎంపికైన అభ్యర్థులకు తర్వాత సమాచారం అందిస్తామని పీఓ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ విజయపార్వతి, సిడిపిఓలు రంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రజాగ్రీవెన్స్‌కు 33 వినతులు

సీతంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి 33 వినతులు వచ్చినట్లు ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి సోమవారం తెలిపారు. గొడ్డ గ్రామానికి చెందిన పెద్దింటి పోలమ్మ తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని ఎగువ దొండమాను గూడ గ్రామస్తులు గ్రామానికి త్రాగునీరు బోరు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. చాపరాయిగూడ గ్రామానికి చెందిన ఆరిక ఎల్లారు సీసీ రోడ్డు మంజూరు చేయాలని, ఎగువ సంకిలి గ్రామానికి చెందిన సవర నరేష్ వరద గోడ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ జి.చిన్నబాబు, ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డీఈఓ కుమార్, వెలుగు ఏపీడీ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



## రానున్న రోజుల్లో అధికారంలోకి వచ్చేది వైకాపా ప్రభుత్వమే

### -ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ పటిష్టతకు కృషి చేయాలి




ఆముదాలవలస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

రానున్న 2029 ఎన్నికల్లో మరలా అధికారంలోకి వచ్చేది వైకాపా ప్రభుత్వమేనని శ్రీకాకుళం జిల్లా వైకాపా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. విజయవాడ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధులతో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు పాల్గొన్నారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ పరిస్థితులపై, పార్టీ పటిష్టత గురించి గోవిందరావు చర్చించగా ఆయన పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో కోట గోవిందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సంపద సృష్టి పేరుతో తప్పించుకోవడం కూటమి అసమర్థ పాలనను నిదర్శనమని తెలిపారు. సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిన పార్టీ ఒక్క వైసీపీ పార్టీ అని కొనియాడారు. హామీలు కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రజల గడప వద్దకే అందించిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి, ప్రతి ఇంటా సంక్షేమం వెల్లి విరిసాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు చెప్పని ఎన్నో హామీలను ప్రజలకు అందించారన్నారు. పది నెలల కూటమి పాలనకు గతంలో వైకాపా పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకున్నారని ప్రజల గుండెల్లో వైకాపా స్థానం ఎప్పటికీ సుస్థిరం అని పేర్కొన్నారు. కూటమి అరాచకాలను, రదౌర్జన్యాలను, అసమర్థతను, వైఫల్యాలను ప్రతి ఒక్కరం ప్రజల్లోకి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైకాపా పార్టీ పుట్టిందే ప్రజల కోసం అనే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకు రపతి ఒక్క కార్యకర్తను సిద్ధం చేస్తూ సైన్యంలా కృషి చేద్దామని తెలిపారు. పార్టీ బలోపేతమే ప్రతి ఒక్కరి ధ్యేయమని, అదే దిశగా ముందుకు సాగాలని కార్యకర్తలకు కోరారు.

## బాధ్యత మార్గంలో మరో మెట్టు



కవిటి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మండలం గొర్లెపాడు పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహించి ప్రమోషన్‌పై కంచిలి మండలం అంపురం పంచాయతీకి బదిలీ అయిన ఎర్ర రాజేష్‌కు ఎంపీడీఓ కార్యాలయ స్టాఫ్, తోటి పంచాయతీ కార్యదర్శులచే సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మేరకు ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా కొజ్జిరియా పంచాయతీ మరియు గొర్లెపాడు పంచాయతీకి రాజేష్ చేసిన సేవలను గుర్తు చేస్తూ చేసిన సేవలే ఉద్యోగస్తునికి గుర్తింపునిస్తాయని, ముంముందు ఉన్నత శిఖరాలను అధిరోహించి పంచాయతీరాజ్ వ్యవస్థకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈఓపీఆర్‌డి శివాజీ పాణిగ్రాహి, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, ఈఓ వీరభద్రస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ మనోజ్, తోటి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రవాదదాడులపై నిరసన ర్యాలీ

నరసన్నపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



జమ్మూకాశ్మీర్ ప్రాంతంలో పర్యాటకులపై విచక్షణ రహితంగా కాల్పులు జరపడం పట్ల ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. నరసన్నపేట మండల కేంద్రంలో కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ భారతీయులకు కనీస రక్షణ లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీని పట్ల కేంద్ర ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అప్స ఆర్గనైజింగ్ సెక్రటరీగా కృష్ణవేణి నియామకం




ఆముదాలవలస, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సంఘం (అప్స) ఆర్గనైజింగ్ సెక్రటరీగా కేరళ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌కు చెందిన ప్రిన్సిపాల్ బెవర కృష్ణవేణి నియమింపబడ్డారు. విజయవాడలో విధాన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఈ కమిటీని ఎన్నుకున్నారు. సరుబుజ్జిలి మండలం రొట్టవలసలో గల కేరళ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌కు చెందిన కృష్ణవేణి అడ్మినిస్ట్రేషన్, ఎడ్యుకేషన్, స్కూల్ క్రమశిక్షణ విషయంలో, స్కూల్ నాణ్యతను, ఫలితాలు ఆధారంగా ఈ ఎంపికను చేసినట్లు కమిటీ తెలియజేసింది. ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం పట్ల కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ బెవర హరినారాయణ, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## సంతబొమ్మాళిలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో సోమవారం నుంచి వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మోరల్ స్టోరీస్ మరియు రీడింగ్ బుక్స్ చదివించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.రామకృష్ణ మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతిరోజూ ఒక క్లాస్, ఇండోర్ గేమ్స్ ఆడిపించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మరియు రీడర్స్ నారాయణ ఉమామహేష్, సింహాచలం, అశోక్, సురేష్ పాల్గొన్నారు.

## ఆలివ్‌రిడ్లే తాబేళ్లను సంరక్షించండి

### జిల్లా జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్



సంతబొమ్మాళి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

జీవ వైవిధ్యాన్ని కాపాడి మానవాళికి మేలు చేస్తున్న ఆలివ్ రిడ్లే తాబేళ్లను సంరక్షించండని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫార్మన్ అహ్మద్ ఖాన్ కోరారు. భావనపాడు సముద్రతీరంలో ట్రీ ఫౌండేషన్, అటవీ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న సముద్ర తాబేళ్ల సంరక్షణ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. తాబేళ్ల సంరక్షణ తదితర అంశాలపై నిర్వాహకులను, అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సంరక్షణ కేంద్రంలోని సుమారు 1000 తాబేలు పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాబేళ్ల ఉనికికి ముప్పు తెస్తున్న సముద్ర కాలుష్య కారకాలైన ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థ పదార్థాలు నిషేదించాలని కోరారు. సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో భావనపాడు సర్పంచ్ బుడ్డా మోహన్‌రెడ్డి, మూలపేట సర్పంచ్ జీరు బాబూరావు, ట్రీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సోమేశ్వరరావు, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ నరేంద్ర, బీట్ ఆఫీసర్ జయలక్ష్మి, వీఆర్వోలు ఉమాపతి, భాస్కరరావు, బి.పకీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాలకొండ నగర పంచాయతీ చైర్‌పర్సన్‌గా మల్లేశ్వరి

వీరఘట్టం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



పాలకొండ నగర పంచాయతీ చైర్‌పర్సన్‌గా ఆకుల మల్లేశ్వరి ఎన్నికయ్యారు. సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఈమె ఎన్నికైనట్లు జెసి వెల్లడించారు. పాలకొండ నగర పంచాయతీలో 20 వార్డులు ఉన్నాయి. ఇందులో 19వ వార్డు ఎన్నికైన యందవ రాధాకుమారి గతంలో చైర్‌పర్సన్‌గా చేశారు. అయితే ఆమె రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. ప్రస్తుతం నగర పంచాయతీలో 19 వార్డులు ఉన్నాయి. ఇందులో వైకాపాకు 14 మంది, కూటమి వైపు ఐదుగురు ఉన్నారు. ఇదే ఎన్నిక గతంలో రెండు పర్యాయాలు ఎన్నికలు నిర్వహించగా కోరం లేక వాయిదా పడ్డాయి. అయితే మూడోసారి కోరం లేకపోయినా కేవలం ముగ్గురు ఉంటే సరిపోతుందని నోటిఫికేషన్ రావడంతో ఈ ఎన్నికలు సోమవారం నిర్వహించవల్సి వచ్చింది. చైర్‌పర్సన్ పదవి ఎస్సీకి రిజర్వుడ్ కావడంతో రెండో వార్డు నుంచి ఎన్నికైన ఆకుల మల్లేశ్వరి మాత్రమే అర్హులుగా ఉండి బరిలో నిలిచారు. అయితే ఈమె ఇటీవల వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం కూడా పుచ్చుకున్నారు. ఎన్నికైన మల్లీశ్వరిని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు

జలుమూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాల్లో విద్యార్థులకు మరియు గ్రంథాలయ నిత్య పాఠకులకు ఉపయోగకరంగా వియ్ లవ్ రీడింగ్‌లో భాగంగా వేసవి విజ్ఞాన తరగతులు ఏప్రిల్ 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు జలుమూరు మండల కేంద్రంలో స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, వీఆర్ఎస్ ప్రసాదరావులు ముఖ్యఅతిథులుగా విచ్చేసి ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అలాగే స్థానిక సిఆర్ఎంటి వైకుంఠరావు మాట్లాడుతూ ఈ వేసవిలో పిల్లలు మరియు పెద్దలు గ్రంథాలయంకు ప్రతిరోజు విచ్చేసి జ్ఞాన సముపార్జన ఆర్జించవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక విశ్రాంతి ఉపాధ్యాయులు కోల తిరుపతిరావు, గ్రంథాలయ నిత్య పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ



సంతకవిటి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ లక్కీ యాజమాన్యం రాజాంలోదని లక్కీ షాపింగ్ మాల్ నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్కి షాపింగ్‌మాల్ యాజమాన్యం వారు మరణించిన వారి కుటుంబాలకు మరియు గాయపడిన క్షతగాత్రులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఈ కార్యక్రమంలో లక్కి షాపింగ్‌మాల్ యాజమాన్యం శ్రీనివాసరావు, రత్తయ్య, స్వామిల ఆదేశాలతో మేనేజర్ కుమార్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు మరియు షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలానికి చేరిన పాఠ్యపుస్తకాలు

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మండల స్టాక్ పాయింట్‌కు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రలో భాగంగా మొదటి విడతగా పాఠ్యపుస్తకాలు 32162 వచ్చాయి. వీటిని మండల స్టాక్ పాయింట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భద్రపరిచారు. ఈ స్టాక్ పాయింట్‌ను మండల విద్యాశాఖాధికారులు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథంలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొని పాఠ్యపుస్తకాలను భద్రపరిచారు.



## ధర లేక దిగులు

నందిగాం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మండలంలో రబీ కింద సాగు చేసిన వరికి ధర లేకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అమ్మకం కాక కల్లాల్లోనే దర్శనమిస్తోంది. గత ఏడాది రూ.2,200 పలికిన ధాన్యం బస్తా ప్రస్తుతం రూ.1,800లకు కూడా అమ్ముడు కాకపోవడంతో రైతులు మద్ధతు ధర కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. నందిగాం, పెంటూరు, నరేంద్రపురం, దిమిలాడ, గొల్లూరు, పెద్దతామరాపల్లి తదితర గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల వరకు వరి సాగు చేశారు. వంశధార నీరు రాకపోయినప్పటికీ అందుబాటులో ఉన్న బోర్లు, బావులు, ఇతర వనరుల ద్వారా వ్యయ ప్రయాసలకు ఓర్చి పంట చేతికొచ్చిందన్న ఆనందం ధాన్యానికి ధర లేకపోవడంతో ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యానికి మద్ధతు ధర కల్పించి న్యాయం చేయాలని ఆయా గ్రామాలకు చెందిన రైతులు జీరు మోహనరావు, బి.తిరుపతిరావు, రామారావు, జగదీశ్వరరావు తదితరులు కోరుతున్నారు.

## ఆలయ ప్రతిష్టా మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

కొత్తూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మండలంలోని కర్లెమ్మ పంచాయతీ పరిధి మహసింగి గ్రామంలో గల కంతలగెడ్డకు ఆనుకుని వెలసిన శ్రీవరహలక్ష్మీనృసింహస్వామి వారి ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు మే 8 నుంచి 10వ తేదీ వరకు శ్రీకూర్మం క్షేత్ర అర్చకులు గోపీ నంబాళ నల్ల కూర్మన్న (దాసుబాబు) మరియు వరదాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనున్నట్లు సోమవారం ఆలయ కమిటీ సభ్యులు గోగుల వరప్రసాద్‌నాయుడు తెలిపారు. ఈ మేరకు ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమ కరపత్రాలను ఆలయ ప్రాంగణంలో కర్లెమ్మ గ్రామ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ నాయుడుతో కలిసి గోగుల వరప్రసాదరావునాయుడు ఆవిష్కరించారు. మహసింగి, కర్లెమ్మ, కొత్తూరు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు యావన్మంది ఈ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని హిరమండలం మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గోగుల వరప్రసాద్‌నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోగుల వరప్రసాదరావునాయుడు, కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్‌నాయుడు, టీడీపీ యువనాయకులు చోడవరపు రాము, పొగిరి రవి, ప్రముఖ నేత్ర వైద్యులు ఇప్పిలి జానకిరామయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు, భానోజీరావు మాస్టారు, కొత్తకోట నారాయణరావు, పప్పల నారాయణరావు మాస్టారు, జడ్డు రామకృష్ణ, పిన్నింటి రామారావునాయుడు, ముగితి కృష్ణ, లంకవలస రామారావు, అల్లు మిన్నారావు, ఎద్దు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలిపిన బోర సింహాద్రినాయుడు



కొత్తూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మకు వైఎస్సార్ సీపీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నియమించినందుకు కొత్తూరు మండలం గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు తనతో పాటు మరికొంత మందితో కలిసి సోమవారం పాతపట్నం క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర వైసీపీ క్రమశిక్షణా కమిటీ సభ్యులుగా నియామకమైన సందర్భంగా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి శుభాకాంక్షలు తెలిపిన గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు వెంట గ్రామానికి చెందిన పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఉపాధి వేతనదారులకు ఆర్థిక సహాయం

మెలియాపుట్టి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పొందర వీధికి చెందిన సింహాచలం బెహరా అనే యువకుడు అనారోగ్యానికి గురి కావడంతో స్థానిక ఉపాధి హామీ వేతనదారులు 11 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. గత కొద్ది కాలంగా రెండు కిడ్నీలు పాడై అనారోగ్యానికి గురై కుటుంబ పోషణ కష్టంగా మారిన నేపథ్యంలో మెలియాపుట్టిలో ఉపాధి హామీ పనులు చేసుకుని అనారోగ్యానికి గురైన వ్యక్తి భార్య బెహరా ధనలక్ష్మి కుటుంబాన్ని పోషిస్తుంది. అయితే తన కష్టాన్ని చూసి తోటి ఉపాధి వేతనదారులు ఉడతా భక్తిగా 11 వేల రూపాయల నగదును స్థానిక ఉపాధి హామీ పనుల వద్ద సోమవారం అందించారు. ఇంకెవరైనా వాళ్లకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొస్తే ఫోన్ పే 8639346557 ద్వారా సహాయం చేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని ధనలక్ష్మి బెహరా కోరుతుంది. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, మేట్లు పలువురు ఉపాధి వేతనదారులు ఉన్నారు.

# సెలవుల్లో సరదాగా..

పిల్లలకు వేసవి సెలవులు వచ్చినట్లే. ఇక ఇంట్లో వాళ్ల సందడి అంతా ఇంకా కాదు. స్కూలుకు వెళ్లేప్పుడు పొద్దున్నే లేవడం, స్కూలుకు రెడీ అవడం. పుస్తకాల బ్యాగు, లంచ్‌బాక్స్‌లతో హడావుడిగా బయలుదేరడం. ఇక వీటన్నిటికి కొంత విరామం. కొంచెం లేటుగా లేవడం. పాలు తాగడమో, టిఫిన్ తినడమో అయ్యాక పెద్దపిల్లలయితే కామిక్స్, కథల పుస్తకాలు చదవడంమో, లేదా టివి చూడటమో చేస్తుంటారు. ఇక చిన్నపిల్లలు పెన్సిళ్లు, పెన్నులు, కలర్ పెన్సిల్లు ఇమ్మంటారు. ఏ పేపరో తీసుకుని రంగులు వేయడం, బొమ్మలు గీసేవారయితే ఏదో ఒక బొమ్మ గీసుకోవడమో చేస్తుంటారు. ఇలాంటప్పుడు వారికి కలర్‌రోల్స్,



మ్యాట్స్ ఇస్తే వారికి నచ్చిన బొమ్మ వేయడం, రంగులు వేస్తూ వాటిని చూసి మురిసిపోతుంటారు. అలా చేయడం వల్ల వాళ్లలో ఉన్న సృజన వెలుగుచూస్తుంది. డ్రాయింగ్ పుస్తకాలే కాకుండా పిల్లల కోసం బొమ్మల ఆకాంలో ప్లెయిన్‌క్లాత్‌తో ఉండే దిండ్లుమార్కెట్‌లో దొరుకుతున్నాయి. అలాంటి వాటికి సరదాగా రంగులు వేస్తారు. బొమ్మలకు రంగులు నింపుతుంటే పిల్లలకు ఎంత ఉత్సాహమో. ఇదివరకయితే గోడలపై, గచ్చుపై రంగు పెన్సిళ్లతో గీసేవారు. ఇప్పుడు వారికి కావలసినవి షాపుల్లో బోలెడు రకాల్లో దొరుకుతున్నవి. అలాంటివి తెచ్చి ఇస్తే వాళ్లకు నచ్చినట్లుగా బొమ్మలు గీయడం, రంగులువేయటంలో మునిగిపోతారు. ఇలా వారి సరదా తీరుతుంది. అల్లరి తగ్గుతుంది. వారి సృజనాత్మకత పెరిగి చదువుల్లోను అదేవిధంగా రాణించే అవకాశముంటుంది. మరి మీ పిల్లలను ఈ విధంగా ప్రోత్సహిస్తారు కదూ!

# డిన్నర్‌లో అల్పాహారం



అల్పాహారం అనగానే బోలెడన్ని వంటకాలు గుర్తొస్తాయి. పోహా, ఇడ్లీ, వడ, పూరీ, దోసె.. ఇలా రోజుకో బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటుంటాం. అయితే రాత్రి భోజనానికీ అల్పామారం తీసుకునే వారు వీటిలో కొన్నింటిని మాత్రమే మెనూలో చేర్చుకోవడం మంచి దంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పోషకాలన్నీ అందేలా, ప్రొటీన్లు అధికంగా ఉండేలా, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహార పదార్థాల్ని తీసు కోవాలని చెబుతున్నారు. పోహా, ఉప్మా, ఆమ్లెట్,కిచిడీ, ఇడ్లీ.. వంటి పదార్థాల్లో ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి.కాబట్టి ఇవి బ్రేక్‌ఫాస్ట్‌కి ఎంత మంచివో, డిన్నర్‌కీ అంతే శ్రేయస్కరం అంటున్నారు నిపుణులు. కొంతమందికి పెరుగులో పండ్ల ముక్కలు, నట్స్, వంటి కలుపుకొని బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం అలవాటు! అయితే దీన్నిరాత్రి పూట భోజన సమయంలోనూ నిరభ్యంతరంగా తీసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇవి త్వరగా కడుపు నిండిన భాశననుకలిగించి బరువును అదుపులో ఉంచుతాయని చెబుతున్నారు. అలాగే తక్కువ క్యాలరీలుండే శెనగపిండి దోసె.. పర్‌ఫెక్ట్ డిన్నర్ బ్రేక్‌ఫాస్ట్‌గా చెబుతున్నారు నిపుణులు. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి.. జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుందంటున్నారు. పూరీ, వడ, పకోడీ, సమోసా పరాతా, ప్యాన్‌కేక్స్.. వంటి నూనె పదార్థాలు రాత్రి భోజనంలో తీసుకుంటే అరగవు. అందుకే ఇవి అల్పాహారాలే అయినా డిన్నర్‌కు బదులు తీసుకోవద్దంటున్నారు నిపుణులు. రాత్రి కడుపు నిండుగా తినే భోజనం కంటేతేలిగ్గా జీర్ణమయ్యే అల్పాహారం తీసుకోవడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు.

ఈ అలవాటు వల్ల పలు ప్రయోజనాలూ కలుగుతాయంటున్నారు.

రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణమవుతుంది. ఇది సుఖనిద్రకు ప్రేరేపిస్తుంది. నిద్రలేమి సమస్యనెదుర్కొనే వారికి ఇదీ ఓ పరిష్కారమేనట! చాలామంది మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటారు. ఇందుకు జీర్ణవ్యవస్థ పనితీరు సరిగ్గా లేకపోవడమూ ఓ కారణమే! అయితే రాత్రుళ్లు తేలిగ్గా జీర్ణమయ్యే ఫైబర్ ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోవడం వల్ల ఈ సమస్య తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. చాలామందికి ఉద్యోగాలు, బిజీ లైఫ్‌స్టైల్ వల్ల రాత్రి భోజనం తయారుచేసుకునే సమయం ఉండట్లేదు. దాంతో బయటి నుంచి ఆర్డర్ చేసుకుంటున్నారు. ఇలా రోజూ బయటి ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి నష్టం. అదే సింపుల్‌గా తయారుచేసుకొనే బ్రేక్‌ఫాస్ట్ వంటకాన్ని భోజన సమయంలో తీసుకుంటే పనీ సులువుగా పూర్తవుతుంది. ఆరోగ్యకరం కూడా! అంతేకాదు.. ఖర్చూ తగ్గుతుంది. కొంతమంది కొన్ని రకాలఅనారోగ్యాలతో బాధపడు తుంటారు. అలాంటి వారికి ఇంటి ఆహారమే తినమని వైద్యులు సూచిస్తారు. ఈ క్రమంలో ఇలాంటి సింపుల్ బ్రేక్‌ఫాస్ట్ రెసిపీలను ప్రయత్నిస్తే.. ఆయా అనారోగ్యాల్నీ దూదరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు పాటించే సూత్రాల్లో తేలికపాటి ఆహారం తీసుకోవడం కూడా ఒకటి. రాత్రి భోజన సమయంలో ఈ సూత్రం పాటిస్తే.. వాళ్ల తమ ఫిట్‌నెస్ లక్ష్యాల్ని మరింత సులభంగా చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే రాత్రి ఎలాగూ అల్పాహారమే తీసుకుంటున్నాం కదా అనిఎక్కువ మొత్తంలో లాగించేయడం, ఆలస్యంగా తినడం..వంటివి సరికాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వైద్యుల సలహా మేరకు తీసుకునే ఆహారం మోతాదు నిర్ణయించుకోవడం, పడుకోవడానికి రెండు గంటల ముందే భోజనం ముగించడం ఆరోగ్యకరం!

# ఆధ్యాత్మికం

## బంధుత్వం

ఇది కలియుగం. బంధువులను రా బంధువుల్లా చూస్తూ ఇళ్లలో ఉన్నా లేదనిపిస్తూ దాక్కో చూసేవాళ్లు ఎక్కువయ్యారు. కానీ, మనం బంధువులను ఎలా చూస్తున్నామో మనల్ని కూడా బంధువులు అలాగే భావిస్తారని గ్రహించాలి. మనిషి సంఘజీవి. ఒక్క రే బ్రత క డం జర గని పని. చుట్టాలు, బంధువులు, అతిథులు, పొరుగువాళ్లు, సహోద్యోగులు, పనివాళ్లతో సైతం కలిసిమెలిసి జీవించడంవల్ల ఆనందమైన జీవితం సొంతమవుతుంది. ఎప్పుడూ చిరచిరలాడుతూ ఎవరినీ లెక్కచేయకపోవటం అన్నది మనలోని అహాన్ని బహిర్గతపరిచి అందరూ వెలివేసినట్లు మనచుట్టూ మనమే గిరిగీసు కుని బ్రతకాల్సి వస్తుంది. దానివల్ల క్లిష్ట పరిస్థితుల్లో, అవసరమైన సమయా ల్లో మనం నష్టపోవటమేకాక, మన తరువాతి తరాలపైన కూడా ప్రభావం పడి సమాజంలో ఒంటరివాళ్లవుతారు. ఈ పరుగుల జీవితంలో ఎవరూ పనిగట్టుకుని మనల్ని వెతుక్కుంటూ రారు. ఎంతో అవసరమైతే తప్ప. అదేవిధంగా మనకు ఎప్పుడో ఒకప్పుడు ఎవరిమీదో ఆధారపడాల్సి రావచ్చు. రాకపోవచ్చు. అయినా, అవసరంలో చేయూతనివ్వటం మనిషిగా కర్తవ్యమని భావించాలి. ఎప్పుడూ అవతలి వాళ్లలో చెడుని, వారి బలహీనతని మాత్రమే లెక్కిస్తూ కూర్చుంటే మనలో కూడా ఎన్నో లోటుపాట్లు మనకే కనిపిస్తాయి. అందువల్ల మన అనుకున్న అమ్మ, నాన్న, తోబుట్టువుల్లో ఎన్ని తప్పులున్నా ఎలా అయితే ఓర్పుతో సహిస్తామో అదే విధంగా బంధువర్గాల్లో మంచిని గుర్తించి మరీ భరించలేని వ్యక్తిత్వం కలవారయితే సున్నితంగా నచ్చజెప్పడం ద్వారా వాళ్లు మన గురించి వేరే వాళ్లకు తక్కువచేసి చెప్పకుండా ఉండేలా చేసు కోవచ్చు. మనిసి జీవితం వందేళ్లనుకుంటాము కానీ, అమాయకమైన బాల్యం, ప్రపంచాన్ని తెలుసుకునేలోపే మాయమయ్యే యవ్వనం, బాధ్యలతో సతమతమయ్యే నడివయసు, ఎన్నో అనారోగ్య సమస్యలతో ఉక్కిరిబిక్కిరిచేసే వార్ధక్యాలతో తిరిగి చూసేలోపే పుణ్యకాలం గడిపోతోంది. ఎన్ని అనుకున్నా ఎంత సంపాదించినా 'మంచి'ని సంపాదించుకోవటం కష్టం. కానీ జన్మజన్మలకూ మనం ఉన్నా లేకున్నా, మన ముందు వెనుకా నలుగురూ తలచుకునేది ఆ మంచినే అని గ్రహిస్తే మనం, మనవాళ్లు హాయిగా జన్మసార్థకం చేసుకునే వీలుంటుంది.

- దేగల అనితాసూరి

# తలగడ శుభ్రంగా

మనలో చాలామందికి తలకింద దిండు వేసుకుంటేనే కానీ నిద్ర పట్టదు. అందుకే, తప్పక వాడతాం. అయితే దాన్ని ఎప్పుడు కొన్నారో గుర్తుందా? ఎందుకంటే, వీటిని ఒకసారి కొన్నాక జీవితకాలం వాడేయొచ్చు అనుకుంటారు చాలామంది. మీరూ అలానే చేస్తుంటే మాత్రం..ఇకనైనా సరిదిద్దుకోమంటున్నారు నిపుణులు. దిండ్లను, వాటి కవర్లను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయకపోయినా, దీర్ఘకాలం వాడుతున్నాఅనారోగానయల ముప్పు ముంచుకొస్తుందట. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ చేసిన ఓ అధ్యయనం.. దీర్ఘకాలంలో తలగడపై దుమ్ము, ఇతర అలర్జీకారకాలు పేరుకుని బ్యాక్టీరియా వృద్ధికి దారితీస్తా యనీ చెబుతోంది. దీంఠ చిన్నపిల్లలు, వృద్ధులు ఆస్తమా బారినపడతారట. అంతేకాదు, ఎక్కువకాలం వాడటం వల్లదిండ్ల ఆకృతి దెబ్బతిని మెడ, తలనొప్పులు వస్తాయి. అందుకే రెండు మూడేళ్లకోసారైనా వాటిని మార్చే యాల్సిందే అంటున్నారు.



# ఇల్లు విశాలంగా..

ఒకేసారి ఇంటికి కావాల్సిన వస్తువులు హోల్‌సేల్‌గా కొంటుంటాం. దీంతో ఇల్లంతా. సామాన్లతో నిండిపోయి ఇరుకు అనిపిస్తుంది. అయినా.. ఇంటిని విశాలంగా కనిపించేలా చేయొచ్చు. ఇంట్లో ఉండే కొన్ని చోట్లను వృథా కాకుండా వినియోగిస్తే చాలు.

డూప్లెక్స్ ఇళ్లల్లో పైఅంతస్తుకి వెళ్ల డానికి ఉండే మెట్ల కింద స్థలాన్ని ఖాళీగా వదలకూడదు.

ఆ చోటు ఎత్తుబట్టి ఆ ఖాళీలో గోడకు మూడు నాలుగు అలమరలొచ్చేలా ఏర్పాటు చేయాలి. వీటిలో పిల్లల బొమ్మలు, ఇంటికి ఉపయోగించే టూల్స్, స్టేషనరీ బాక్సులు, అత్యవసరానికి వెంటనే తీసుకోగలిగేలా సర్దాలి. వ్యర్థంగా ఉండే ఈ చోటును ఉపయోగకరంగా మార్చితే చాలు. అలాగే ఫర్నిచర్‌లోనే సామాన్లుంచేలా సౌకర్యాలున్నాయి ప్పుడు. సోఫా, మంచం వంటివాటికి సొరుగు లుండేలా తీసుకుంటే వాటిలో దుప్పట్లూ, పాత దుస్తులూ, అదనపు తలగడలూ, బొంతలు వంటివన్నీ పెట్టేయొచ్చు. వీటికంటూ ప్రత్యేక బీరువా అవసరం ఉండదు. సీలింగ్ కింద.. గతంలో సీలింగ్ కిందగా గదిలో ఓ వైపుగా వచ్చేలా అటక ఉండేది. ఫాల్స్ సీలింగ్ వచ్చాక ఆ ప్రాంతంలో సామాన్లనుంచడానికి ఇప్పుడు వీలుండటం లేదు. వంటింటి అలమరల పై సీలింగ్‌కు కిందగా రెండు అరలొచ్చేలా పొడవైన షెల్ఫ్ ఏర్పాటు చేయాలి. ఎప్పుడోకానీ వాడని పెద్ద పాత్రలు, హోల్‌సేల్‌గా తీసుకునే వంటింటి సరకులను ఇందులో సర్దే యొచ్చు. వంటిల్లు ఇరుకుగా అనిపించదు.

కిచెన్‌లో... వంటింటి దిమ్మ గోడకు సరిపడా ప్లైవుడ్ అటాచ్‌చేసి రంధ్రాలు చేస్తే చాలు. చిన్నచిన్న స్టాండ్స్ తగిలించి గరిటెలు, ఫోర్క్‌లు, స్పూన్లు పెట్టుకోవచ్చు. దుంపలు, ఉల్లిపాయలు, అల్లం ఉంచిన బుట్టలను తగిలించొచ్చు. అలాగే స్నానాలగదిలో చిన్న అలమర ఉంటే టవల్స్, క్లీనింగ్ లిక్విడ్స్, షేవింగ్ సామాను, సోప్స్ ఉంచొచ్చు. తలుపు వెనుక ... పడకగది తలుపు వెనుక చిన్న స్టాండు అటాచ్ చేస్తే మరుసటి రోజు ధరించాల్సిన దుస్తులను ఐరన్ చేసి తగిలించేయొచ్చు. అలాగే మ్యాచింగ్ బ్యాగ్, పాదరక్షలు వంటివి కూడా భద్రపరచొచ్చు. చిన్న అద్దం, దువ్వెన వంటివి ఉంచితే మంచిది. అలాగే ఫ్రిజ్ ఉంచిన చోట పక్కగా



ఉన్న గోడను చిన్న షెల్ఫ్‌లా మార్చేస్తే లెటర్స్ దినపత్రికలు, అత్యవసర బిల్స్‌కు చోటు దొరుకుతుంది. అడుగున .. వంటింటి క్యాబినెట్స్ అడుగున చిన్న సొరుగుల ఏర్పాటు ఉంటే డిష్‌టవల్స్ అత్యవసరానికి కావాల్సిన కవర్లు ఉంచొచ్చు. అలాగే సింకు కిందభాగాన్ని ఖాళీగా ఉంచకుండా స్టోరేజ్‌గా మార్చొచ్చు.

# ప్రారంభమైన హాజ్‌యాత్ర

## తెలుగు రాష్ట్రాల నుంచి 8,870లు మంది యాత్రికులు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే హజ్ యాత్ర నేటి నుంచి ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వం,ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న జూన్‌లో జరుగనున్న హజ్-2025(జిల్ హజ్-1446)యాత్ర నిమిత్తం వెళ్లే యాత్రికులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. భారతదేశం నుంచి వెళ్లే ఈ ఏడాది 1,75,025మంది యాత్రికులకు నిర్ణీత కోటాగా కేటాయించారు. ఇందులో తెలంగాణ నుంచి 6,947మంది,ఏపి నుంచి 1923మంది వెరసి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తంగా 8,870మంది యాత్రికులు రానున్న జూన్ 4నుంచి 9వరకు జరిగే పవిత్ర హజ్ ప్రార్థనలలో పాల్గొననున్నారు. యాత్రికుల సంఖ్య తగినంతగా లేనందున కేంద్రమైనారిటీ వ్యవహారాల శాఖ ఈ ఏడాది విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్‌ను రద్దు చేయడంతో ఏపి నుంచి హజ్ వెళ్లే యాత్రికులు ఈ ఏడాది హైదరాబాద్,బెంగళూరు,ముంబైల నుంచి హజ్ యాత్రకు వెళ్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని అనంతపురం జిల్లా నుంచి 221మంది, చిత్తూరు నుంచి 260,తూర్పు గోదావరి 43,గుంటూరు 245,కడప 280,క్రిష్ణా 157,కర్నూలు 392,నెల్లూరు 124,ఒంగోలు 79,శ్రీకాకుళం 5,విశాఖపట్నం 64,విజయనగరం 16,పశ్చిమ గోదావరి 37మంది చొప్పున మొత్తం 13జిల్లాల నుంచి 1,923మంది యాత్రికులు నేటి నుంచి హజ్‌యాత్రకు బయలుదేరి వెళ్తున్నారు. ఏపిలో అత్యధికంగా కర్నూలు జిల్లా నుంచి 392మంది, అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లా నుంచి కేవలం ఐదుగురు యాత్రికులు మాత్రమే వెళ్తున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మదీనాకు ఈనెల 29నుంచి మే 13వరకు మొత్తం 7విమానాలు నడుపుతుండగా మే 17నుంచి 29వరకు మిగిలిన 24విమానాలను జెడ్డాకు నడుపుతున్నట్లు హజ్ కమిటీ వర్గాలు తెలిపాయి. అలాగే మరికొందరు యాత్రికులు ప్రైవేటు ట్రావెల్స్ ద్వారా కూడా హజ్ యాత్రకు వెళ్తున్నట్లు సమాచారం.

# ఎపి దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక శక్తిగా ఎదుగుతోంది - ఎంపి కేశినేని

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక శక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్పన కోసం మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం జరిగింది. మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ సదస్సులో ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు విజన్ 2020 వల్ల ఏపీ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి పథంలో సాగుతోందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో విమానయానం, రక్షణ రంగాల్లో కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలోనే వందశాతం రక్షణ రంగ ఉత్పత్తుల తయారికీ కృషి జరుగుతుందని తెలిపారు. రాష్ట్రానికి సలహాదారులుగా ఉన్న డీఆర్డీవో మాజీ ఛైర్మన్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి, ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ అనుభవం చాలా అవసరమని అన్నారు. రాష్ట్రం భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పారిశ్రామిక జోన్లు ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేయడానికి విధివిధానాలు రూపొందిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విప్లవంలో భాగస్వాములు కావాలని స్టేక్ హోల్డర్స్‌కు ఆహ్వానం పలుకుతున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే ప్రత్యేక రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో తిరుగుతున్న పలు ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07031ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 2నుంచి జూన్ 27వరకు, కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07032ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 4నుంచి జూన్ 29వరకు పొడిగించారు. చర్లపల్లి నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07233ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 2 నుంచి జూన్ 27వరకు, నర్సాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07234ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 4నుంచి జూన్ 29వరకు పొడిగించారు.

# ఎపిలో ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకాన్ని సమీక్షించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తన,ప్రతినిధి:** ఏపీలో ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకాన్ని సమీక్షించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన ఉప సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేశ్, పయ్యావుల కేశవ్ సభ్యులుగా మంత్రుల సంఘం ఏర్పాటు అయ్యింది. ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామక ప్రక్రియను మంత్రుల సంఘం సమీక్షించనుంది. ప్రస్తుతం వ్యవస్థలో ఉన్న లోపాలు, జవాబుదారీతనం తెచ్చేలా తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించనున్నారు. అదే విధంగా ఔట్‌సోర్స్‌డ్ ఉద్యోగుల సంక్షేమంపై సిఫార్సులు చేయాలని మంత్రుల సంఘానికి సూచనలు చేయనున్నారు. భవిష్యత్తు నియామకాల్లో అనుసరించాల్సిన విధానంపై సమీక్షించి ప్రభుత్వానికి మంత్రుల కమిటీ సిఫార్సులు చేయనుంది. ఈ మేరకు మంత్రుల కమిటీకి ప్రభుత్వ ఆదేశించింది. ఈ మంత్రివర్గ ఉపసంఘం నివేదికను అనుసరించి కీలక నిర్ణయాన్ని తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# 1993 నుంచి ఇప్పటివరకు చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల వివరాలు వెల్లడించండి- ఎపి హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలోని స్థానిక సంస్థల పరిధిలో మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ 1993 నుంచి ఇప్పటివరకు ఎంత మంది పారిశుద్ధ్య కార్మికులు చనిపోయారనే వివరాలను సేకరించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఫలితంగా వారి కుటుంబాలకు రూ.30 లక్షల చొప్పున పరిహారం చెల్లింపు, పునరావాస కల్పన సులువు అతుందని తెలిపింది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లో చేతులతో మురుగు శుభ్రం చేయిస్తున్నారని, దీని వల్ల మరణాలు సంభవిస్తున్నాయని విశ్రాంత ఉద్యోగి టి. దాలయ్య హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించి ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల డేటా సేకరించే క్రమంలో వారి సంక్షేమంపై పని చేస్తున్నారన్నారు.

# రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి వీల్ చైర్‌లను వితరణ చేసిన రోటరీ క్లబ్




రోటరీక్లబ్ రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి వితరణ చేసిన వీల్‌చైర్‌లను ప్రారంభిస్తున్న జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోటరీక్లబ్ బ్రాంచి,దక్షిణ మధ్య రైల్వే జోన్ లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి పేషెంట్స్ వినియోగార్థం యాభై వీల్ చైర్‌లను విరాళంగా ఇచ్చింది. ఈ సందర్భంగా సోమవారం లాలాగూడలోని కేంద్రీయ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వీటిని ప్రారంభించారు. రైల్వే ప్రిన్సిపల్ సిఎండి డాక్టర్ నిర్మల రాజారాం, హైదరాబాద్ డివిజన్ డిఆర్ఎం లోకేష్ విష్ణోయ్, ఎండి డాక్టర్ ఐ శివనాగప్రసాద్,జూబ్లీహిల్స్ బ్రాంచి రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి, జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ రాంప్రసాద్, 3150రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ బ్రాంచ్ అధ్యక్షులు బాలకోటిరెడ్డి, ఇతర రోటరీక్లబ్ సభ్యులు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆండ్రూస్, అదనపు ప్రధాన కార్యదర్శి భరణి భాను ప్రసాద్‌లు పాల్గొన్న కార్యక్రమంలో సికింద్రాబాద్‌లోని లాలాగూడలో ఉన్న సెంట్రల్ హాస్పిటల్, సికింద్రాబాద్ ప్రాంతంలో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రస్తుతం రైల్వేలో పనిచేస్తున్న రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు, వారి పిల్లలు, ఆధారపడిన కుటుంబ సభ్యుల వైద్య అవసరాలను తీరుస్తుంది. విజయవాడ, గుంతకల్లు,గుంటూరు,నాందేడ్ డివిజన్‌ల నుండి చికిత్స కోసం వచ్చే రోగుల వైద్య అవసరాలను కూడా తీరుస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణ మధ్య రైల్వే జీఎం జైన్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ తన సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ప్రజల ప్రయోజనం కోసం,ముఖ్యంగా పేదల కోసం వివిధ సామాజిక సంక్షేమ కార్యకలాపాలను నిర్వహించడంలో ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. ఇందులో భాగంగా లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్‌కు 50వీల్ చైర్‌లను విరాళంగా ఇవ్వడంలో రోటరీ క్లబ్ చూపిన చర్య ఎంతో ప్రశంసనీయం. ఈ చర్య సికింద్రాబాద్‌లోని రైల్వే ఆసుపత్రికి హాజరయ్యే రోగులకు సేవ చేయడంలో ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ముందుగా జిల్లా గవర్నర్ శరత్ చౌదరి కూడా తమ సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.

# తిరుమలలో పాదరక్షల భద్రతకు ఆర్ఎఫ్ఐడి విధానం

## - పైలెట్ ప్రాజెక్టుగా పరిశీలనాత్మక అమలు

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను మరింతగా పరిరక్షించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులు తమ విలువైన వస్తువులను, లగేజీలను భద్రపరిచేందుకు అమలవుతున్న డిపాజిట్ విధానాన్ని ఇప్పుడు భక్తుల పాదరక్షల డిపాజిట్ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భక్తుల నుండి తీసుకున్న అభిప్రాయాలు, సూచనలతో తిరుమలలో తొలుత ఏటిసి కూడలి వద్ద ఒక కౌంటర్‌ను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కౌంటర్ వద్ద భక్తులు తమ పాదరక్షలను కౌంటర్‌లోని సిబ్బంది తీసుకుని భక్తుల ఫోటో,ఫోన్‌నంబర్ ఫీడ్ చేసి రశీదు ఇస్తారు. పాదరక్షలను ఆర్ఎఫ్ఐడి ఉన్న సంచిలో వేసి దాని నంబర్ ఆధారంగా స్కాన్ చేస్తారు. ఆలయంలోనికి వెళ్ళి శ్రీవారిని దర్శించుకున్న తరువాత ఆలయం వెలుపలకు వస్తారు. ఆ తరువాత తిరిగి వచ్చి రశీదు చూపిస్తే స్కాన్‌చేసి కౌంటర్‌లో ఏ వరుసలో,ఏ ర్యాక్‌లో ఆ నంబర్‌తో ఉన్న పాదరక్షలు సులభంగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు. భక్తులు ఈ విధానంతో సంతృప్తి చెందుతున్నారు. అంతేగాక భక్తులతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. 98శాతంమంది భక్తులు నూతన విధానంలో పాదరక్షలు భద్రంగా తిరిగి పొందుతున్నామన్నారు.నూతన విధానం విజయవంతం కావడంతో మరో నాలుగు చోట్ల భక్తుల రద్దీ,ప్రధాన ప్రాంతాల్లో ఈ కౌంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చౌదరి తెలిపారు. ఆలయం ముందు, వైకుంఠమ్ ప్రాంతంలోనూ: తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో భక్తులు కూడా టిటిడికి సహకరిస్తున్నారు. శ్రీవారి దర్శనానికి తరలివస్తున్న లక్షమందిభక్తులకుపైగా ధరిస్తున్న పాదరక్షలు ఇబ్బడిముబ్బడిగా ఆలయం ఎదురుగా వాహనమండపం సమీపంలో, ఆస్థానమండపం వద్ద, బేడి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో ,వాహనమండపం, తూర్పుగేట్ వద్ద పాదరక్షలు వదలిపెట్టేయడం కనిపిస్తోంది. ఇదంతా ఇకరానున్న రోజుల్లో భక్తులకు




ఇబ్బంది లేకుండా సురక్షితంగా ఉచిత కౌంటర్లలో భద్రపరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. పవిత్రతను మరింత పెంపొందించే దిశగా కూడా తీసుకున్న నిబంధనల్లో ఆలయ మాఢవీధుల్లో పూర్తిగా పాదరక్షలు ధరించడం నిషేధించారు. తిరుమలకు వస్తున్న భక్తులు తమతమ దర్శనం సమయం, క్యూకాంప్లెక్స్‌లలోకి త్వరగా ప్రవేశించే సమయాల్లో ,భక్తుల రద్దీ పెరిగినపుడు అదనపు క్యూలైన్లు అమలైతే ప్రవేశమార్గాల ప్రాంతాల్లో భక్తులు తమ పాదరక్షలు వదలిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఇలా ఎక్కడబడితే అక్కడ పాదరక్షలు వదలివెళ్ళడం కాదని ఉచిత కౌంటర్లలోనే భద్రపరచాలని అదనపు ఇఒ వెంకయ్య భక్తులకు సూచించారు.

# మే 9న 'జగదేక వీరుడు అతిలోక సుందరి' రీరిలీజ్

మెగాస్టార్ చిరంజీవి శ్రీదేవి జంటగా నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి 1990 మే9న విడుదలైన బాక్సాఫీస్ వద్ద అఖండ విజయాన్ని అందుకుంది. వైజయంతీ మూవీస్ అశ్వనీదత్ నిర్మాణంలో దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఎవర్‌గ్రీన్ క్లాసిక్.

మే 9వ తేదీతో ఈ సినిమా విడుదలై 35 ఏళ్లు అవుతున్నాయి. ఈ సందర్భంగా ఈ సినిమాని మే 9వ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. 35 ఏళ్ల క్రితం మే9న విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని మళ్లీ అదే మే9న రీ రిలీజ్ చేయడం విశేషం. 2డీతో పాటు, 3డీలోనూ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం మరో హైలెట్.

తెలుగు సినిమా చరిత్రలోనే ఎవర్‌గ్రీన్ క్లాసిక్, మైల్ స్టోన్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి' చిరు, శ్రీదేవిల నటన, రాఘవేంద్రరావు దర్శకత్వ ప్రతిభ, నిర్మాత అశ్వనీదత్ విజన్, మేస్ట్రో ఇళయరాజా సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.



నిర్మాత అశ్వనీదత్ సినిమాపై ఉన్న ప్యాషన్‌తో అప్పటివరకూ ఎవరూ ఖర్చు చేయలేనంత భారీ బడ్జెట్‌తో తీసిన ఈ సినిమా ప్రేక్షకులు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ హిస్టారికల్ సక్సెస్ సాధించింది. ఇప్పుడు రీరిలీజ్ లో 2డీతో పాటు, 3డీలోనూ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు మరోస్థాయికి చేరుకున్నాయి. జగదేకవీరుడు అతిలోక సుందరిని అప్పట్లోనే విజువల్ వండర్‌గా తీశారు. త్రీడీ వెర్షన్ ఇప్పటి ఆడియన్స్‌కి వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది.

# హిట్ 3 ప్రీరిలీజ్ ఈవెంట్



నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ హిట్ : ది 3 కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనాని మస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుద లకు ముందే దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. హిట్ థర్డ్ కేసు మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమోళి చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమోళి మాట్లాడుతూ, నాని చాలా బాగా మాట్లాడి చాలా ఎమోషనల్ చేసేసాడు. మొన్న హిట్ త్రీ ఇంటర్వ్యూ చూస్తున్నాను. సినిమాకి సంబంధించి ఏదైనా విషయం బయటికి లీక్ అయినప్పుడు చాలా కోపం వస్తుంది. కానీ శైలేస్ చాలా కూల్‌గా సెటిల్‌గా మాట్లాడిన విధానం నాకు చాలా ఆకట్టుకుంది. నాని ఏ సినిమా చేసిన హిట్ అని తెలుస్తుంది. తన్నుంచి ఇంకా ఎక్కువ ఎక్స్పెక్ట్ చేస్తున్నా. నాని ఇంకా ముందుకు వెళ్లాలని కోరుకుంటు న్నాను. ఈ సినిమా టీజర్ ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని వైబ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. మే1 ఓన్లీ ఇన్ థియేటర్స్. ఆప్ కీ బార్ అర్జున్ సర్కస్. థాంక్యూ వెరీ మచ్ అన్నారు.

నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, మీ అందరి ఎనర్జీ మాకు చాలా జోష్ ని ఇచ్చింది. రాజమౌళితో నాకు ఒక సెంటిమెంట్ ఉండేది. మేము ప్రతి కొత్త సినిమాని ప్రసాద్ ఐమాక్స్‌లో చూసేవాళ్ళం. సినిమా రిజల్ట్, సినిమా ఎలా ఉందని ఆయన అడిగే తెలుసుకునేవాడిని, కానీ ఇప్పుడు అటువైపు వెళ్లటం లేదు. మే1న ఆయనకి ఏ పనులు ఉన్నా సరే.. ఒకవేళ ఆయనకి ట్రావెల్ ఉంటే ఆయన పాస్ పోర్ట్ నేను లాగేసుకుంటా మీరు సినిమా చూసి మళ్లీ ఆ ఎనర్జీ ఇవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమాని ఆయన ఎంజాయ్ చేస్తారని నమ్మకం నాకుంది. విశ్వక్సేన్, శేష్ హిట్ వెర్స్‌కి పిల్లర్స్. వాళ్లు బిల్డ్ చేసినది నెక్స్ట్ లెవెల్‌కి తీసుకువెళ్తున్నాం. ఈ ఫంక్షన్‌కి వాళ్ళు కూడా రావడం ఒక ఫ్యామిలీ ఫంక్షన్ అన్న ఫీలింగ్ ఇచ్చింది.శైలేష్ స్టైంత్ నాకు తెలుసు. తనలో ఉన్న స్ట్రెంత్‌ని తను ఇంకా పూర్తిగా ఎక్స్‌ప్లోర్ చేశాడని నేను అనుకోవట్లేదు. తన స్ట్రెంత్ తాలూక ట్రైలర్‌ని మే1న చూడబోతున్నారు. సినిమా మీద ఉన్న ప్రేమని మరోకసారి చూపించబోతున్నాం.ఒక ఒక కమర్షియల్ మాస్, థ్రిల్లర్ ఫిలిం కలిస్తే ఎలా ఉంటుందో హిట్3 లో చూస్తారు. మనందరం థియేటర్స్ లో కలిసి చాలా ఎంజాయ్ చేయాలి. థాంక్యూ సో మచ్ అన్నారు.

హీరో అడివి శేషు మాట్లాడుతూ.. ఫ్యామిలీ ఫంక్షన్ కి వచ్చినట్లుగా ఉంది. నాని బ్రో గూడచారి ట్రైలర్ లాంచ్ చేశారు. అప్పుడే సినిమా చేస్తానని అన్నారు. ఆయన నన్ను ఒక బ్రదర్ లాగా సపోర్ట్ చేశారు. నాని వలనే రెండు ఫ్రాంచైజీలున్న హీరోని అయ్యాను. హిట్ త్రీ లాస్ట్ 30 మినిట్స్ చూసాను. మామూలుగా ఉండదు. క్రేజీగా ఉంది తెలియని సర్ప్రైజ్ లో చాలా ఉన్నాయి. సినిమా బాగుంటే పబ్లిక్ సపోర్ట్ చేయడానికి రెడీగా ఉన్నారు. మే ఫస్ట్ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను అన్నారు. హీరో విశ్వక్సేన్ మాట్లాడుతూ, హిట్ నాది, శేష్‌ది, నాని అన్నది, హిట్ మాది, మన అందరిదీ. ఇదే స్టేజ్ మీద నాని అన్న పలక్ నామ దాస్ ఫంక్షన్‌కి వచ్చినప్పుడు నేను హీరోగా హిట్ అనౌన్స్ చేశారు. ఇదే వేదిక మీద హిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రాజమోళి గారు చీఫ్ గెస్ట్‌గా వచ్చారు. హిట్ నుంచి మరెన్నో సినిమాలు వస్తాయి. నాని అన్న యాక్టర్‌గా హ్యాట్రిక్ కొట్టారు. నిర్మాతగా హ్యాట్రి కొట్టారు. ప్రశాంతి వన్ ఆఫ్ మై ఫేవరెట్ ప్రొడ్యూసర్. మే 1న ఈ సినిమా చాలా వైలెంట్ గా ఉండబోతుంది. హిట్ 3 వెరీ బిగ్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్ అన్నారు.

డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ,ముందుగా పెహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.నా విజన్ ని నమ్మి ఈ సినిమాలో పార్ట్ అయిన నటీనటులకు సాంకేతిక నిపుణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నాని గారు అంటే నాకు చాలా ఇష్టం. సినిమా మీద ఆయనకున్న పాషన్ అద్భుతం. నాని గారు పక్కన ఉంటే చాలా ఇన్స్పైరింగ్ గా ఉంటుంది. నన్ను ఇంత బలంగా నమ్మిన నానికి థాంక్యూ. మే ఒకటి నా సినిమా రిలీజ్ అవుతుంది. ఇది చాలా హానెస్ట్ ఫిలిం. వైలెంట్ గా ఉంటుంది. సినిమాని థియేటర్స్‌లో ఎంజాయ్ చేయండి అన్నారు. హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ,తెలుగులో ఇది నా ఫస్ట్ సినిమా. నానికి థాంక్యూ. డైరెక్టర్ శైలేష్ చాలా సపోర్ట్ చేశారు. తెలుగులో డబ్బింగ్ చెప్పడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ ప్రతి విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. ఆయనతో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజమోళిని కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కేజీఎఫ్ ఆడియో ఫంక్షన్ కి రాజమౌళి చీఫ్ గెస్ట్ గా వచ్చారు. మళ్లీ ఇప్పుడు హిట్ 3 రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కూడా కేజీఎఫ్ లా అద్భుతమైన విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. అందరూ థియేటర్స్‌కి వచ్చి ఎంజాయ్ చేయండి అన్నారు.

# 'ముత్తయ్య' ట్రైలర్ రిలీజ్

కె. సుధాకర్‌రెడ్డి, అరుణ్‌రాజ్, పూర్ణచంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు.



దివాకర్‌మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్, సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. హేమంత్ కుమార్ సిఆర్ అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. మే 1వ తేదీ నుంచి 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్‌కు వస్తోంది.

ఈ రోజు స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమోళి, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ముత్తయ్య మూవీ ట్రైలర్ తన మనసును కదిలించిందని ఈ సందర్భంగా రాజమౌళి అభినందించారు. మూవీ టీమ్‌కు ఆయన తన బెస్ట్ విషెస్ అందించారు.

'ముత్తయ్య' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే నటుడు కావాలనేది 60 ఏళ్ల ముత్తయ్య కల. తమ ఊరైన చెన్నూరుకు ఏ సినిమా షూటింగ్ వాళ్లు వచ్చినా తనకో క్యారెక్టర్ ఇమ్మని అడుగుతుంటాడు. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ చేస్తాడు. నాటకాల్లో బాగా డైలాగ్స్ చెప్పే ముత్తయ్యకు మంచి నటన ప్రతిభ ఉంటుంది. కానీ సినిమా నటుడు కావాలంటే అంత సులువు కాదు. అతని కల నెరవేర్చుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించవు. స్నేహితులు, కుటుంబ సభ్యుల నుంచి ప్రోత్సాహం అందదు. ఇలాంటి పరిస్థితులన్నీ తట్టుకుని ముత్తయ్య నటుడు కాగలిగాడా, ఏదో ఒక రోజు ఊరి ప్రజలకు తను నటించిన సినిమా పెద్ద తెరపై చూపించాలనే కలను ఎలా నెరవేర్చుకున్నాడు అనేది ట్రైలర్‌లో హార్ట్ టచింగ్‌గా చూపించారు. కలను వెంటనే నెరవేర్చుకోవాలి, లేదంటే అప్పుడే చంపేసుకోవాలి, కానీ వెంటపెట్టుకుని తిరగకూడదు అంటూ ముత్తయ్య చెప్పే డైలాగ్ అతని క్యారెక్టర్ పడే మానసిక సంఘర్షణను చూపిస్తుంది.

# పూరి జగన్నాథ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో శాండల్‌వుడ్ డైనమో విజయ్ కుమార్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా ప్రాజెక్ట్ తో ఇండియన్ సినిమాని మరోసారి షేక్ చేయడానికి సిద్ధంగా వున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీకౌర్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టబు కీలక పాత్ర పోషించనుంది.

ఎక్సయిట్మెంట్‌ని మరింత పెంచుతూ, శాండల్‌వుడ్ డైనమో విజయ్ కుమార్ ఈ చిత్రంలో పవర్ ఫుల్‌పాత్రని పోషించడానికి ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, హైఆక్టేన్ పెర్ఫార్మెన్స్‌లతో అదరగొట్టే విజయ్ కుమార్ బ్లాక్ బస్టర్ వీరసింహారెడ్డి తర్వాత చేస్తున్న రెండో తెలుగు సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్‌లో చూడబోతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్ట్‌తో తెలుగు సినిమాకి స్ట్రాంగ్ కం బ్యాక్ ఇస్తున్నట్టు కథలో చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ఇప్పుడు, విజయ్ కుమార్ ప్రాజెక్ట్‌లోకి రావడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభమవుతుంది.






# 'సూర్యాపేట్ జంక్షన్' మూవీ సక్సెస్ మీట్



ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో తెరకెక్కిన సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈ నెల 25న థియేటర్‌లలో విడుదలై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం హైదరాబాద్‌లో ఘనంగా సక్సెస్ మీట్‌ను నిర్వహించింది.

ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ, 'సూర్యాపేట్ జంక్షన్' పై మీరు చూపించిన ప్రేమ, ఆదరణ మా హృదయాలను హత్తుకుంది. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. పూర్తిగా పాజిటివ్ టాక్ ఉంది. నిన్నటి కంటే ఈ రోజు కలెక్షన్స్ పెరిగినందుకు ఆనందంగా ఉంది. మౌత్ టాక్ కూడా ప్రేక్షకులను థియేటర్‌కు వెళ్లేలా చేస్తుంది. మా చిత్ర యూనిట్ ఈ విజయాన్ని సెలెబ్రేట్ చేసుకుంటున్నాం. మీ ఆశీర్వాదాలకు, సపోర్ట్‌కు ధన్యవాదాలు, అన్నారు. హీరోయిన్ నైనా సర్వర్ మాట్లాడుతూ, ప్రేక్షకులు సూర్యాపేట్ జంక్షన్ సినిమాను ఇంతగా ఆదరించడంలో మాకు ఎంతో ప్రోత్సాహం లభించింది. సినిమా సూపర్ హిట్ టాక్ చేసిన ప్రేక్షకులకు మనస్పూర్తిగా ధన్యవాదాలు," అని చెప్పారు. దర్శకుడు రాజేష్ నాదెండ్ల మాట్లాడుతూ, "మా సినిమా ద్వారా చెప్పాలనుకున్న సందేశాన్ని ప్రేక్షకులు అందరికీ చేరవేయడం చాలా ఆనందంగా ఉంది. మా ప్రయత్నాన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు" అన్నారు.నిర్మాతలు అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్. శ్రీనివాసరావులు మాట్లాడుతూ, "సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులు, మీడియా, మా టీమ్‌కి మా హృదయపూర్వక ధన్యవాదాలు, అని పేర్కొన్నారు. చిత్ర యూనిట్ మొత్తం సినిమా విజయం పట్ల హర్షం వ్యక్తం చేసింది .

# 'శార్వా 38' క్రూషియల్ రోల్‌లో డింపుల్ హాయతి

చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్ ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మి రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది.

ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్‌ని హీరోయిన్‌గా అనౌన్స్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు క్రూషియాల్ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశారు, ఇది ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ పవర్‌ని యాడ్ చేసింది. కథలో ఇంపాక్ట్ ఫుల్ క్రూషియాల్‌ని డింపుల్ పోషించనుంది. ఈ పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోసేందుకు డింపుల్ పర్ఫెక్ట్ చాయిస్.అనుపమ, డింపుల్ ఇద్దరూ ఇంపాక్ట్ ఫుల్ రోల్స్ పోషిస్తున్నారు. అనుపమ పోస్టర్ ఒక బోల్డ్ ట్రాన్స్ ఫర్మేషన్ చూస్తోంది. డింపుల్ పాత్ర కూడా ఇంటెన్స్ ఎనర్జీ వుంది. ఆమె ముఖం కనిపించకపోయినా, మెడ, ముక్కు, చెవులు, చేతులు, వేళ్లపై బంగారు ఆభరణాలతో వుండటం ఆసక్తికరంగా వుంది. 1960లో ఉత్తర తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన శార్వా 38 ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హైస్టేక్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది.



# 'టిఎస్ఆర్ మూవీ మేకర్స్' ప్రొడక్షన్ నెంబర్ 3: మొదటి షెడ్యూల్ ప్రారంభం

టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ప్రొడక్షన్ నెంబర్3, ప్రేమ, కుటుంబ బంధాలను అద్భుతంగా ఆవిష్కరించే ఒక హృదయ స్పర్శ చిత్రంగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు నిర్మిస్తుండగా, దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. హరికృష్ణ హీరోగా, భవ్యశ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం, ప్రేక్షకులకు భావోద్వేగపు అనుభవాన్ని అందించనుంది. ఈ చిత్రం ప్రేమ, త్యాగం, కుటుంబ విలువల చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతోంది. హరికృష్ణ భవ్యశ్రీ మధ్య సహజమైన కెమిస్ట్రీ, కథలోని భావోద్వేగాలను మరింత లోతుగా చూపిస్తుందని భావిస్తున్నారు. విపిన్ వి రాజ్ సినిమాటోగ్రఫీ దృశ్యాలు, గౌతమ్ రవిరామ్ సంగీతం, విజయ్ కందుకూరి సంభాషణలు పాత్రల భావాలను సహజంగా ఆవిష్కరించేలా ఉంటాయట. ఈ సినిమా కేవలం ప్రేమకథ మాత్రమే కాక, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, వారి సవాళ్లు, విజయాలను కూడా హృదయానికి హత్తుకునేలా చిత్రీకరించబడుతుంది. దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి కథనంలో సమతుల్యతను పాటిస్తూ, ప్రేమ కుటుంబ జోనర్‌లను సమర్థవంతంగా మేళవించారు.



దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి మాట్లాడుతూ టిఎస్ఆర్ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రం ద్వారా తెలుగు సినిమా ప్రేమికులకు మరో విజయవంతమైన చిత్రాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమా కచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని అంటున్నారు. గతంలో ఎన్నడూ చూడని ఒక వైవిధ్యమైన ప్రేమ కథని చూపించబోతున్నారు.గతంలో ఈ బ్యానర్‌లో తికమక తాండ, కొబలి వంటి వైవిధ్యమైన సినిమాలు వచ్చాయి. ఎంతగానో ఆకట్టుకున్నాయి. కొబలి సినిమా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో బాగా ట్రెండ్ అయ్యింది. అలాంటిది ఈ బ్యానర్‌లో ఇప్పుడు మరో అదిరిపోయే సినిమాగా ఈ సినిమా తెరకెక్కుతుంది అన్నారు. ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ సినిమా కంటెంట్ బాగా నచ్చిందని ప్రొడ్యూసర్ అన్నారు. కొత్త జోనర్‌లో వైవిధ్యమైన లోకేషన్‌లలో ఈ సినిమాని తెరకెక్కించి ఆడియన్స్‌కి ఒక కొత్త అనుభూతి ఇస్తాం అని అన్నారు.

29-4pg10.qxdo/p:29-4pg10.qxd 1/1/02 7:34 AM Page 1



## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో ఛాంపియన్‌గా భారత్ జోడీ మనుష్-దియా




**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో భారత్ జోడీ సంచలనం సృష్టించింది. అందరి అంచనాలు తారుమారు చేస్తూ వరల్ట్ టేబుల్ టెన్నిస్ ట్యూనిస్ కంటెండర్ టోర్నీలో భారత్‌కు చెందిన మనుశ్ షా-దియా చిటాలె జోడీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్‌గా అవతరించింది. ట్యూనిషియా రాజధాని ట్యూనిస్‌లో ముగిసిన ఈ టోరత్ను మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో మనుశ్-దియా ద్వయం 11-9, 5-11, 14-12, 3-11, 11-6తో ప్రపంచ ఎనిమిదో ర్యాంకర్, జపాన్‌కు చెందిన సారా మత్సు షిమా-మవా హరిమోటో జోడీని బోల్తా కొట్టించింది. 37 నిముషాల పాటు ఉత్కం ఠభరితంగా సాగిన ఈ తుది పోరులో కీలక దశలో భారత్ జోడీ పై చేయి సాధిం చింది. సొంత సర్వీస్‌లో 22 పాయింట్లు నెగినగన దియా-మనుశ్ జోడీ తమ ప్రత్య ర్థి సర్వీస్‌లోనూ 22 పాయింట్లు సాధించార. విజేతగా నిలిచిన మనుశ్-దియాలకు 2,500 డాలర్లు (భారత్ కరెన్సీలో రూ.2 లక్షల 13 వేలు) ప్రైజ్‌మనీతో పాటు, 400 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ప్రపంచర్యాంకింగ్‌లో 11వ స్థానంలో ఉన్న మనుశ్-దియా ఈ టోర్నీలో మూడో సీడ్‌గా బరిలోకి దిగింది. తొలి రౌండ్‌లో దియా-మనుశ్ 11-6, 11-5, 11-5తో చైనాకు చెందిన సన్ యాంగ్-హు యిపై, క్వార్టర్ ఫైనల్లో 11-6, 2-11, 16-18, 11-4తో భారత్‌కు చెందిన సత్యన్ జ్ఞానశేఖ రన్-ఆకుల శ్రీజలపై, సెమీ ఫైనల్లో 11-4, 11-5, 11-6తో ట్యూనిషియాకు చెందిన వసీమ్ ఇసిద్-ఈజిప్ట్‌కు చెందిన హనా గోడా జోడీపై విజయం సాధించారు.

## భారత్ మహిళా హాకీ టీమ్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మహిళల హాకీ జట్టును వరుస పరాజయాలు వెంటాడుతున్నాయి. ఆస్ట్రేలియా ఎ జట్టుతో జరిగిన రెండో మ్యాచ్‌లో సలీమా టెటె నాయకత్వంలోని భారత్ జట్టుకు ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియా చేతిలో 2-3 గోల్స్ తేడాతో భారత్ మహిళా జట్టు పరాజయాన్ని చవిచూసింది. భారత్ తరపున జ్యోతి సింగ్ 13వ నిముషంలో, సునెలితా టొప్పో 59వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఆస్ట్రేలియా ఎ జట్టుకు ఇవీస్టాన్‌సబై 17వ నిముషంలో, డేలీ డాల్‌కిన్స్ 48వ నిముషంలో, జెమీ లీ సుర్హా 52వ నిముషంలో ఒక్కో గోల్‌ను అందించారు. తొలి క్వార్టర్ చివర్లో లభించిన పెనాల్టీ కార్నర్‌ను జ్యోతి సింగ్ గోల్‌గా మలచడంతో భారత్ ఖాతా తెరిచింది. నాలుగు నిముషాల తర్వాత ఆస్ట్రేలియా స్కోరును సమం చేసింది. ఒక దశలో మ్యాచ్ 1-1తో డ్రా గా ముగుస్తుందనిపించింది. అయితే నాలుగు నిముషాల వ్యవధిలో ఆసిస్ రెండు గోల్స్ చేసింది. మ్యాచ్ మరో నిముషంలో ముగుస్తుందనగా, భారత్ రెండో గోల్ చేసినా పరాజయాన్ని తప్పించుకోలేకపోయింది.




## మారథాన్ రేస్ విజేతగా అసిఫా

### పురుషుల విభాగంలో సెబాస్టియన్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక లండన్ మారథాన్ రేసులో మహిళల విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. లండన్‌లో భారత్ కాలమానం ప్రకారం సోమవారం జరిగిన ఈ రేసులో ఇథియోపియాకు చెందిన టిగ్స్‌ట్ అసిఫా విజేతగా అవతరించింది. 42.195 కిలోమీటర్ల దూరాన్ని 28 ఏళ్ల అసిఫా 2 గంటల 15 నిముషాల 50 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని అందుకుంది. ఈ క్రమం లో 2 గంటల 16 నిముషాల 16 సెకన్లతో కెన్యాకు చెందిన పెరిస్ జెప్‌చర్‌చర్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును అసిఫా బద్దలు కొట్టింది. గతఏడాది లండన్ మారథాన్‌



లోనే పెరెస్ జెప్‌చిర్‌చిర్ ఈ ప్రపంచ రికార్డును సృష్టించి స్వర్ణ పతకాన్ని సాధించగా, అసిఫా రెండో స్థానంలో నిలిచి రజత పతకం దక్కిం చుకుంది. ఈ సంవత్సరం పెరెస్ జెప్‌చర్‌చర్ లండన్ మారథాన్‌కు దూరం కాగా, అసిఫా అద్భుత ప్రదర్శనతో పసిడి పతకాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ప్రపంచ రికార్డును లిఖించింది. కెన్యాకు చెందిన జాయ్స్‌లిన్ జెప్‌కోస్గి 2 గంటల 18 నిముషాల 44 సెకన్లతో రజతాన్ని, నెదర్లాండ్‌కు చెందిన సిఫాన్ హసన్ 2 గంటల 19 నిముషాలతో కాంస్య పతకాన్ని సాధించారు. కాగా లండన్ మారథాన్ పురుషుల విభాగంలో కెన్యాకు చెందిన సెబాస్టియన్ విజేతగా నిలిచాడు. సెబాస్టియన్ 42.195 కిలోమీటర్ల దూరన్ని 2 గంటల 2 నిముషాల 27 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణ పతకానినన దక్కించుకున్నాడు. ఉగండాకు చెందిన జాకబ్ కిప్లిమో 2 గంటల 3 నిముషాల 37 సెక్లలో పూర్తి చేసి రజతాన్ని, కెన్యాకు చెందిన అలెగ్జాండర్ ముతిసో 2 గంటంల 4 నిముషాల 20 సెకన్లతో కాంస్య పతకాన్ని సాధించారు.

## ఐపిఎల్ తర్వాత ఇంగ్లండ్ పర్యటన..

### టీమిండియాలో మార్పులు

### నలుగురు ఆల్ రౌండర్లు.. హార్దిక్‌కు నో ఛాన్స్












**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025, సీజను 18 ఆద్యాంతం ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ ఐపీఎల్ ముగిశాక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (2025-2027)లో భాగంగా 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో జూన్‌లో భారత్ పర్యటించబోతుంది. రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగుతాడని భావిస్తున్నారు. స్క్వాడ్ ను మేలో అధికారికంగా ప్రకటిస్తారు. గత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఓడిపోయిన విషయం తెలిసిందే. దీంతో టీమిండియా ఇంగ్లాండ్‌లో జాగ్రత్తలు తీసుకుని ఆడాలని భావిస్తోంది. గతంలో జరిగిన తప్పులు మళ్లీ జరగకుండా చూసుకోవాలని ప్రణాళికలు వేసుకుంటోంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత కోచ్ గౌతమ్ గంభీర్ నలుగురు ఆల్ రౌండర్లను ఎంచుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఆల్ రౌండర్ ఆటగాళ్లలో హార్దిక్ పాండ్యా పేరులేదు. గౌతమ్ గంభీర్ ఎంచుకున్న ఆల్‌రౌండర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్, శార్దూల్ ఠాకూర్ ఉన్నారు. టెస్ట్ ఫార్మాట్‌లో రవీంద్ర జడేజా అన్ని వేళలా అద్భుతంగా రాణిస్తాడు. అతడు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లడం పూర్తిగా ఖాయమని అందరూ భావిస్తున్నారు. అతను గత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా ఆడాడు. ఇంగ్లాండ్‌పై అతడికి మంచి రికార్డు ఉంది. టీమిండియా యువ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలోనూ తన బౌలింగ్, బ్యాటింగ్‌తో మ్యాచ్ విజయ అవకాశాలను మార్చే సామర్థం ఉన్న ఆటగాడు. ఇంగ్లాండ్ పర్యటనలో వాషింగ్టన్ సుందర్‌ను ఉంటే భారత జట్టుకు ఎన్నో ఉపయోగాలుంటాయి. గత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నితీశ్ కుమార్ రెడ్డి అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. దీంతో టీమిండియాలో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడిగా వెలుగొందుతున్నాడు. అందుకే నితీశ్ కుమార్ రెడ్డిని ఇంగ్లాండ్ పర్యటనలో ఆడించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతను ఐదు టెస్ట్ మ్యాచ్‌ల్లో 298 పరుగులు చేసి, 5 వికెట్లు కూడా తీసుకున్నాడు. శార్దూల్ ఠాకూర్ టీమిండియాలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. టీమ్ క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో వికెట్లు తీయగలడు. అలాగే, బ్యాటింగ్‌తో తన వంతు సహకారం అందిస్తాడు. 11 టెస్ట్ మ్యాచ్‌లలో 31 వికెట్లు తీశాడు. దీంతో అతడు ఇంగ్లాండ్ పర్యటనలో ఆడతాడని భావిస్తున్నారు.

## బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఓటమి

### సింధు ఓటమి.. క్లీన్ స్వీప్ నుండి తప్పించిన క్రాస్టో-శ్రుతి జోడీ





**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక సుదిర్మన్ కప్ ప్రపంచ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి రోజు నిరాశే ఎదురైంది. గ్రూప్ డిలో భాగంగా చైనాలోని జియామెన్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 1-4 తేడాతో డెన్మార్క్ చేతిలో ఓడింది. ఈ పరాజయంతో భారత్ జట్టు నాకౌట్ దశకు చేరుకోవాలంటే తదుపరి రెండు మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సి ఉంటుంది. గాయాల కారణంగా పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ, మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలి ద్వయం ఈ మెగా ఈవెంట్‌కు దూరంగా ఉన్నాయి. దాంతో భారత్ జట్టు విజయవకాశాలన్నీ రెండు సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌ల ఫలితాలపైనే ఆధారపడ్డాయి. అయితే ఈ రెంటింలోనూ భారత్ స్టార్‌లు ఆశించదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. వెరసి ఈ టోర్నీలో భారత్ జట్టు పరాజయంతో ప్రారంభించింది. తొలి మ్యాచ్‌గా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీసా క్రాస్టో-ధ్రువ్ కపిల జంట 13-21, 14-21తో జెస్పర్ టాఫ్ట్-అమెలీ మేగ్‌లండ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. రెండో మ్యాచ్‌గా జరిగిన పురుషుల సింగిల్స్‌లో భారత రెండో ర్యాంకర్ హెచ్ఎస్ ప్రణయ్ 15-21, 16-21తో ప్రపంచ మూడో ర్యాంకర్ అండెర్స్ అంటోన్సెన్ చేతిలో పరాజయం పాలయ్యాడు. మూడో మ్యాచ్‌గా జరిగిన పురుషుల డబుల్స్‌లో హరిహరన్-రూబన్ కుమార్ ద్వయం 7-21, 4-21తో ప్రపంచ నంబర్ వన్ అండెర్స్ స్కారప్-కిమ్ అస్‌ట్రుప్ ద్వయం చేతిలో ఓడిపోవడంతో భారత్ పరాజయం ఖరారైంది. నాలుగో మ్యాచ్‌గా జరిగిన మహిళల సింగిల్స్‌లో భారత్ నంబర్‌న వన్ పివి సింధు 20-21, 21-23తో లినె హోమార్క్ జార్స్‌ఫెల్ట్ చేతిలో ఓటమిపాలైంది. రెండు గేమ్‌ల్లోనూ సింధు ఒక దశలో ఆధిక్యంలో ఉన్నా దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. చివరిదైన ఐదో మ్యాచ్‌గా జరిగిన మహిళల డబుల్స్‌లో తనీషా క్రాస్టో-శ్రుతి మిశ్రా ద్వయం 13-21, 18-21తో నటాషా-అలెగ్జాండ్రాబోయె జంటను ఓడించి భారత్ క్లీన్ స్వీప్ కాకుండా కాపాడింది. ఇక ఈ నెల 29న జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ ఇండోనేషియాతో భారత్ తలపడనుంది.

## హోమ్ లోన్ ఇఎంఐకి కొన్ని టిప్స్!

**ముంబై, ఏప్రిల్ 28:** ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించింది. ఈ నిర్ణయం వివిధ రుణాలపై, ముఖ్యంగా గృహ రుణాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల ఆధారంగా రుణాలు తీసుకున్న వారి ఇఎంఐలు భారీగా తగ్గుతాయి. గృహ రుణాలను దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా తిరిగి చెల్లించాలి. కాబట్టి వడ్డీ రేట్లలో చిన్న తగ్గింపు కూడా రుణగ్రహీత నెలవారీ భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. తక్కువ రెపో రేటు సాధారణంగా బ్యాంకులు తమ సొంత రుణ రేట్లను తగ్గించుకోవడానికి ప్రోత్సహిస్తుంది. అయితే అన్ని బ్యాంకులు ఈ ప్రయోజనాన్ని కస్టమర్లకు త్వరగా బదిలీ చేయవు, ఎందుకంటే ఇది వారి లాభాల మార్జిన్లపై ప్రభావం చూపుతుంది. దీని వల్ల రుణగ్రహీతలు ఇలాంటి సమాచారంపై చురుగ్గా ఉండటం చాలా కీలకం. ఈ నేపథ్యంలో గృహ రుణాల ఇఎంఐలను తగ్గించుకునేందుకు నిపుణులు చెప్పే టిప్స్ గురించి తెలుసుకుందాం. మీ ప్రస్తుత బ్యాంకు తగ్గించిన రెపో రేటు ప్రయోజనాలను అందించడం లేదని మీరు భావిస్తే, మీ గృహ రుణాన్ని మెరుగైన నిబంధనలను అందించే మరొక రుణదాతకు బదిలీ చేయడాన్ని పరిగణించండి. మంచి రీపేమెంట్ హిస్టరీ మరెక్కడైనా తక్కువ వడ్డీ రేటును పొందే అవకాశాలను పెంచుతుంది. మారే ముందు ఏవైనా



ప్రాసెసింగ్ లేదా ఫోర్‌క్లోజర్ ఛార్జీలను తనిఖీ చేయాలి. మీ రుణంపై పాక్షిక ముందస్తు చెల్లింపులు చేయడానికి బోనస్‌లు, పొదుపులు, అదనపు ఆదాయాన్ని ఉపయోగించండి. ఇది నేరుగా అసలు మొత్తాన్ని తగ్గిస్తుంది. అలాగే వడ్డీ భారంతో పాటు ఇఎంఐ రెండింటినీ తగ్గిస్తుంది. మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే మీ గృహ రుణాన్ని పునర్నిర్మించడం గురించి ఆలోచించాలి. అధిక డౌన్ పేమెంట్, మెరుగైన వడ్డీ రేటు రుణ వ్యవధి, మీ ఈఎంఐలను తగ్గించడంలో సహాయపడుతుంది. స్థిర వార్షిక ముందస్తు చెల్లింపుకు కట్టుబడి ఉండాలి. మీ రుణంలో వార్షిక ఏక మొత్తాన్ని చేర్చడానికి మీ ఆర్థిక ప్రణాళికలు వేసుకోవడం వల్ల మీ బకాయి ఉన్న అసలు మొత్తాన్ని త్వరగా తగ్గించవచ్చు, తిరిగి చెల్లింపును వేగవంతం చేయవచ్చు. ఈఎంఐలను తగ్గించవచ్చు.

## సిల్వర్‌లో పెట్టుబడికి మార్గాలివే..


**ముంబై, ఏప్రిల్ 28:** బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పటికే లక్ష రూపాయల సమీపానికి చేరుకుంది. ఈ నెల ప్రారంభం నుంచి చూస్తే బంగారం భారీగా పెరిగింది. అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం కారణంగా బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెట్టుబడిదారులు బంగారాన్ని ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా భావించి ఇందులో పెద్దెత్తున ఇన్వెస్ట్ చేస్తున్నారు. దీంతో బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అయితే బంగారంతో పాటు మరో లోహం కూడా విపరీతంగా పెరుగుతోంది. భవిష్యత్తులో బంగారం కన్నా కూడా ఎక్కువ స్పీడుతో పెరిగే లోహం వెండి అని నిపుణులు చెబుతున్నారు. బంగారంతో పోలిస్తే వెండి ధర తక్కువగా ఉన్నప్పటికీ దీని పరిశ్రమలో కూడా ఎక్కువగా వినియోగిస్తుంటారు. ఈనేపథ్యంలో వెండిని ఇండస్ట్రీయల్ ప్లస్ ఇన్వెస్ట్‌మెంట్ రెండు లాభాలు కలిగి ఉన్న లోహంగా పేరు కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ పెద్దఎత్తున పెరిగింది. ఈ నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ తయారిలో వెండిని విరివిగా ఉపయోగిస్తుంటారు. పెరుగుతున్న ఈ డిమాండ్ కారణంగా వెండికి మంచి ధర లభిస్తుంది. వాల్యూయేషన్ పరంగా చూస్తే వెండి బంగారం కన్నా తక్కువ ధర ఉన్నా సుదీర్ఘకాలం పెట్టుబడి పెట్టే వారికి వెండి మంచి లాభాలను అందించే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. ఫిజికల్ రూపంలో వెండి కొనుగోలు చేయాలంటే వెండికాయిన్స్, బార్లుకొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే వీటిని తిరిగి మళ్లీ విక్రయించి నగదుగా చేసుకోవడం చాలా కష్టమైన పని. లేదంటే వెండి సామాన్యుల రూపంలో కొనుగోలు చేసుకోవాలి. వెండి సామాన్లు ముఖ్యంగా వెండి పళ్లాలు, వెండి చెంబులు ఆభరణాల రూపంలో వెండిని కొనుగోలు చేయాలి. అయితే వీటికి మేకింగ్‌ఛార్జీలు అదనంగా ఉంటాయి. వీటితో పాటు వీటిని విక్రయించి మళ్లీ డబ్బుగా మార్చుకోవడం అనేది చాలా కష్టతర మైన పని. ఎందుంటే మార్కెట్ ధరకు తగ్గట్టుగా మీకు ధర లభించక పోవచ్చు. స్టాక్‌మార్కెట్లో కూడా మీరు వెండిపై పెట్టుబడి పెట్టేఛాన్స్ ఉంది. ఇందుకోసం ఎక్చేంజ్‌ట్రేడేడ్ ఫండ్స్ అందుబాటులో ఉంటాయి. వీటిని సిల్వర్ ఇటిఎఫ్ ఫండ్స్ అంటారు.




## వాణిజ్యం

### సీనియర్ సిటిజన్లకు టాక్స్ రిటర్న్ దాఖలులో రకాలెన్నో!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** సీనియర్ సిటిజన్లకు ఐటీఆర్ ఫారమ్ ఎంపిక వారి ఆదాయ వనరు మొత్తం ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. ఆదాయపు పన్ను శాఖ వివిధ రకాల ఆదాయాల కోసం వేర్వేరు ఫారమ్‌లను ఉన్నాయి. వీటిని తమ పరిస్థితిని బట్టి ఎంచుకోవచ్చు. 60ఏళ్లు, 80ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను శాఖ అనేక రకాల రాయితీలు, వివిధ నిబంధనలు ఉన్నాయి. కానీ మీరు మీ ఆదాయాన్ని సరిగ్గా ప్రకటించడానికి, పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని పొందడానికి సరైన ఐటీఆర్ ఫారమ్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. సీనియర్ సిటిజన్లకు రూ.3,00,000 వరకు మినహాయింపు లభిస్తుంది. అయితే ఎక్కువ




మంది సీనియర్ సిటిజన్లకు (80 ఏళ్లు పైబడిన వారికి) రూ.5,00,000 వరకు మినహాయింపు లభిస్తుంది. సీనియర్ సిటీజన్లు కాని వారికి మినహాయింపు పరిమితి రూ. 2,50,000కు పరిమితం. 75 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు, వారి ఏకైక ఆదాయ వనరు పెన్షన్. ఒకే బ్యాంకులో వడ్డీ, ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేయడం నుండి మినహాయింపు పొందుతారు. కానీ మీరు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ముందుగా మీరు ఫారమ్ 12బిబిఎ ద్వారా డిక్లరేషన్‌ను పూర్తి చేసి, దానిని ఒక నిర్దిష్ట బ్యాంకుకు సమర్పించాలి. వారు దీన్ని పూర్తి చేసిన తర్వాత మాత్రమే వారు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయకుండా ఉంటారు. జీతం, అద్దె ఆదాయం, పెన్షన్, ఇతర వనరుల నుండి మొత్తం ఆదాయం రూ.50 లక్షల కంటే తక్కువ ఉన్న నివాసితుల కోసం ఐటిఆర్-1ను చాలామంది ఉపయోగించుకోగలుగుతారు. గత సంవత్సరంలో ఎప్పుడైనా ఒక కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్న లేదా ఈక్విటీషేర్లను కలిగిఉన్న ఏ సీనియర్ సిటిజన్ కూడా దీనిని ఉపయోగించలేరు. దీనితోపాటు భారత దేశం వెలుపల ఆస్తి ఉన్నవారు లేదా దేశం వెలుపలి వనరుల నుండి ఆదాయం సంపాదిం చే వ్యక్తులు ఈ ఫారమ్‌ను ఉపయోగించలేరు. ఐటిఆర్-2 సీనియర్ సిటిజన్ ఆదాయంలో షేర్లు, మ్యూచువల్ ఫండ్ల నుండి వచ్చే ఆదాయాలు లేదా ఒకటి కంటే ఎక్కువ ఇళ్ల యాజమాన్యంలోని ఆస్తిఉంటే, అప్పుడు అతను ఐటిఆర్-2 ఫారమ్‌ను ఎంచుకోవాలి.

## ‘స్కామ్’ యాప్‌లు డౌన్‌లోడ్ చేస్తే డబ్బులు మాయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** సైబర్ నేరస్తు లు రోజురోజుకూ కొత్త పద్ధతులతో వినియోగదారుల డేటాను దొంగిలిస్తున్నారు. ఫేక్ ఎపికె ఫైల్స్ ద్వారా జరిగే స్కామ్‌లు ఇందులో అత్యంత ప్రమాదకరమైనవి. ఈ ఎపికె ఫైల్స్, ఆండ్రాయిడ్ డివైస్‌లలో యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఉపయోగించే ఫార్మాట్, సాధారణంగా వాట్సాప్, టెలిగ్రామ్ లేదా ఇతర మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పంపుతుంటారు. ఈ ఫైల్స్ బ్యాంకింగ్ యాప్‌లు, కొరియర్ సర్వీస్‌లు లేదా యుటిలిటీ సర్వీస్‌ల వంటి చట్టబద్ధమైన యాప్‌లుగా కనిపిస్తాయి, కానీ వాస్తవానికి అవి మీ వ్యక్తిగత, ఆర్థిక డేటాను దొంగిలించే మాల్వేర్‌తో నిండి ఉంటాయి. ఈ జాగ్రత్తలు పాటిస్తే మీరు మీ డేటాను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఎపికె (ఆండ్రాయిడ్ ప్యాకేజ్ కిట్) ఫైల్స్ ఆండ్రాయిడ్ డివైస్‌లలో యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఉపయోగించే ఫైల్ ఫార్మాట్. సైబర్ నేరస్తులు చట్టబద్ధమైన యాప్‌లను అనుకరిస్తూ మాల్వేర్‌తో నిండిన ఫేక్ ఎపికె ఫైల్స్‌ను సృష్టిస్తారు. ఈ ఫైల్స్ తరచూ వాట్సాప్, టెలిగ్రామ్, లేదా ఎస్ఎంఎస్ ద్వారా కొరియర్ ట్రాకింగ్, బ్యాంక్ అప్‌డేట్, లేదా ప్రభుత్వ యోజన వంటి మోసపూరిత సందేశాలతో పంపబడతాయి. ఒకసారి ఈ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేస్తే, అది మీ డివైస్‌లోని వ్యక్తిగత డేటా, బ్యాంక్ వివరాలు, ఓటీపీలను దొంగిలించవచ్చు. ఉదాహరణకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) ఇటీవల ఈ స్కామ్‌ల గురించి హెచ్చరించింది, వినియోగ దారులు అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని సూచించింది. సైబర్ నేరస్తులు సోషల్ ఇంజినీరింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి వినియోగదారులను మోసం చేస్తారు. వారు బ్యాంక్ అధికారులు, కొరియర్ సర్వీస్ ప్రతినిధులు, లేదా ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ, మీ ప్యాకేజీని ట్రాక్ చేయండి లేదా మీ బ్యాంక్ అకౌంట్ అప్‌డేట్ చేయండి వంటి సందేశాలతో ఎపికె ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయమని కోరతారు. ఈ ఫైల్స్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత, అవి మీ డివైస్‌లో మాల్వేర్‌ను విడుదల చేస్తాయి, ఇది ఎస్ఎంఎస్‌లు, ఒటిపిలు, బ్యాంక్ వివరాలు, లేదా కీస్ట్రోక్‌లను రికార్డ్‌చేస్తుంది. కొన్ని సందర్భాల్లో, మాల్వేర్ డివైస్‌ను పూర్తిగా నియంత్రిస్తుంది, ఫలితంగా ఆర్థిక నష్టాలు లేదా గుర్తింపు దొంగతనం జరుగు తుంది. టెలిగ్రామ్ గ్రూప్‌లలో ఈ మాల్వేర్‌ను సర్వీస్‌గా విక్రయిస్తున్నట్లు కూడా కనుగొనబడింది. ఫేక్ ఎపికె ఫైల్స్ ద్వారా సైబర్ నేరస్తులు వివిధ రకాల సున్ని తమైన డేటాను లక్ష్యంగా చేస్తారు. వీటిలో బ్యాంక్ అకౌంట్ వివరాలు, క్రెడిట్/ డెబిట్ కార్డ్ నంబర్లు, సివివి, ఆధార్ లేదా పాన్ వివరాలు, ఎస్ఎంఎస్‌లు ఉంటాయి. కొన్ని మాల్వేర్‌లు, ఉదాహరణకు, ఎన్‌గెట్, ఎన్ఎఫ్‌సి (నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్) డేటాను దొంగిలించి, ఎన్ఎఫ్‌సి ఎనేబుల్డ్ ఎటిఎంల నుండి నగదును ఉపసంహరించడానికి ఉపయోగిస్తాయి. అదనంగా, ఈ మాల్వేర్‌లు డివైస్‌లో కీలాగర్‌లను ఇన్‌స్టాల్ చేస్తాయి, ఇవి మీరు టైప్ చేసే ప్రతి కీని రికార్డ్ చేస్తాయి, దీనివల్ల ఐడెంటిటీని చోరీ చేయడం, ఆర్థిక నష్టాలు సంభవిస్తాయి. మీ డేటాను సురక్షితంగా ఉంచడానికి, కొన్ని సాధారణజాగ్రత్తలను అనుసరించడం చాలాముఖ్యం. సెక్యూర్ యాప్‌ల నుండి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేయండి, గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆఫీషియల్ వెబ్‌సైట్‌ల వంటివి. అనుమానాస్పద వాట్సాప్, ఎస్ఎంఎస్ లింక్‌లలోని ఎపికె ఫైల్‌లను క్లిక్ చేయవద్దు. మీ డివైస్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను రెగ్యులర్‌గా అప్‌డేట్ చేయండి, ఎందుకంటే అప్‌డేట్స్ సెక్యూరిటీ లోపాలను పరిష్కరిస్తాయి.



## కల్తీ పెట్రోడీజల్‌ను చెక్ చేయండిలా..

**ముంబై, ఏప్రిల్ 28:** ఈ రోజుల్లో చాలా బంకుల్లో పెట్రోల్, డీజిల్ కల్తీ జరుగుతుంది. కల్తీపై వాహనదారులు ఆందోళనకు దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏదైనా వాహనం ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి అనేక విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వీటిలో ఒకటి పెట్రోల్‌డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో పెట్రోల్‌డీజిల్ నింపినప్పుడల్లా మీరు కొన్ని విషయాలను తనిఖీ చేయడం ముఖ్యం. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్‌డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్‌డీజిల్ నింపేటప్పుడు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు టెక్‌నిపుణులు. అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచు తాయి. సాధారణంగా నాఫ్తాను పెట్రోల్‌లో కలుపుతారు. నాఫ్తా ఒక పెట్రోకెమికల్, పెట్రోల్ లాగా కనిపిస్తుంది. అయితే, దాని ధర తక్కువగా ఉంటుంది. అందుకే దానిని పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ఇది కాకుండా కిరోసిన్ నూనెను కూడా పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ద్రావకాలు, పారిశ్రామిక ఆల్కహాల్ కూడా పెట్రోల్‌లో కలుపుతారు. ఇవన్నీ పెట్రోల్‌లో కలుపుతారు. వాహనం మైలేజ్ తగ్గుతుంది. ఇంజిన్ కుదుపులకు గురవుతుంది. వాహనం స్టార్ట్ అవ్వదు. ఇంజిన్‌లో కార్బన్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇంజిన్ జీవితకాలం తగ్గడం ప్రారంభమవుతుంది. వాహనం అకస్మాత్తుగా ఆగిపోతుంది. సైలెన్సర్, స్పార్క్ ప్లగ్ దెబ్బతింటాయి. వాహనం పికప్ తగ్గుతుంది. ఇంధనం నింపేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి: ఎల్లప్పుడూ గుర్తింపు పొందిన ఇంధన స్టేషన్ నుండి మాత్రమే పెట్రోల్ లేదా డీజిల్ వేసుకోండి. ఇంధనం నింపే ముందు మీటర్‌ను తనిఖీ చేయండి. ప్రిస్క్రిప్షన్ తీసు కోకుండా వెళ్లవద్దు. శుభ్రమైన కంటైనర్‌లో ఇంధనాన్ని పోయాలి. పెట్రోల్‌డీజిల్ నమూనాలో హైడ్రోమీటర్‌ను చొప్పించండి. పెట్రోల్ సాంద్రత 730 నుండి 800 మధ్య ఉంటుంది. అటువంటి ఇంధనాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. డిస్నీటి సాంద్రత 730 కంటే తక్కువ, 800 కంటే ఎక్కువ ఉంటే, అటువంటి ఇంధనం కల్తీ కావచ్చు. డీజిల్ సాంద్రత 830 నుండి 900 మధ్య ఉంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.